ఆంధ్రజ్యోతి
ప్రకాశం 5
జిల్లా వార్తలు
శుక్రవారం 10, మే 2024

జిల్లాలోని తూర్పుప్రాంతంలో తెలుగుదేశం కూటమికి అనుకూల పవనాలు వీస్తున్నాయి. గత ఎన్నికల్లో కూడా ఈ ప్రాంతంలో జగన్ ప్రభంజనాన్ని తట్టుకొని టీడీపీ నాలుగు అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంది. ఈ పర్యాయం జనసేన, బీజేపీలు కలవడం కలిసొచ్చింది. ఒంగోలు, కొండపి, ఎస్ఎన్‌పాడుల్లో టీడీపీ, వైసీపీ అభ్యర్థుల మధ్య ప్రతిష్ఠాత్మక పోటీ జరుగుతోంది. మూడు స్థానాల్లోనూ కూటమికి సానుకూలత కనిపిస్తోంది. ఒంగోలులో టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్‌కు గతంలో ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి పనులు శ్రీరామరక్షగా నిలుస్తున్నాయి. గత ఐదేళ్లలో జరిగిన అరాచకం, భూదందాలు వైసీపీ అభ్యర్థి బాలినేనికి ప్రతికూలంగా మారాయి. కొండపిలో స్థానికేతరుడైన వైసీపీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ ఆరంభంలోనే ప్రారంభించిన కుల రాజకీయం బెడిసికొట్టింది. అక్కడ టీడీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే స్వామికి ఉన్న ప్రజాసంబంధాలు, దామచర్ల కుటుంబానికి ఉన్న ఆదరణ లాభిస్తున్నాయి. ఎస్ఎన్‌పాడులో టీడీపీ అభ్యర్థి విజయ్‌కుమార్.. కూటమి శ్రేణులను సమన్వయం చేసుకొని ముందుకు సాగుతున్నారు. వైసీపీ అభ్యర్థి, స్థానికేతరుడైన మేరుగ నాగార్జున పోకడను ఆపార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. నాయకుల్లో ఉన్న విభేదాలు కూడా శాపంగా మారాయి. టీడీపీ ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డి రంగంలోకి రావడం ఒంగోలు, కొండపి అసెంబ్లీ నియోజకవర్గాల్లో అనేక రకాలుగా కలిసివచ్చింది.

కూటమి దూకుడు

- మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతిష్ఠాత్మక పోటీ
- ఒంగోలులో దామచర్లకు కలిసొస్తున్న గత అభివృద్ధి
- జనసేన కలయిక అదనపు బలం
- మాజీ మంత్రి బాలినేనికి 'సన్'స్ట్రోక్
- కొండపిలో బెడిసికొట్టిన సురేష్ కుల రాజకీయం
- స్థానికేతరుడు కావడం మరో సమస్య
- సంతనూతలపాడు టీడీపీలో ఐక్యత.. వైసీపీలో విభేదాలు
- మాగుంట రాకతో ఒంగోలు, కొండపిల్లో జోష్


బొద్దులూరివారిపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న టీడీపీ ఒంగోలు అభ్యర్థి దామచర్ల

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

జిల్లా తూర్పుప్రాంతంలోని ఒంగోలు, కొండపి, ఎస్ఎన్‌పాడు నియోజకవర్గాల్లో గత ఐదేళ్లగా అభివృద్ధి పనుల విషయంలో అధికార వైసీపీ నిర్లక్ష్యంగా వ్యవహరించింది. టీడీపీ హయాంలో చేపట్టిన పనులను కూడా పూర్తిచేయలేదు. ఒంగోలులో వైసీపీ ఏక నాయకత్వంలో ముందుకు సాగినప్పటికీ అభివృద్ధి పనుల విషయంలో వెనుకబడ్డారు. చివర్లో హడావుడిగా పంపిణీ చేసిన నివేశన స్థల పట్టాలు చెల్లుబాటు కావని ప్రచారం జరగటంతో అంతా తుస్సుమంది. కొండపిలో నాలుగేళ్లపాటు వైసీపీ నాయకులు విభేదాలతో కాలం వెల్లబుచ్చారు. ఒకరికి ముగ్గురు ఇన్‌చార్జిలు మారి పార్టీలోని అంతర్గత కలహాలతో అభివృద్ధిని గాలికొదిలేశారు. ఎస్ఎన్‌పాడులో ఎమ్మెల్యే సుధాకర్‌బాబు హయాంలో మూడు ముక్కలాటగా ముందుకు సాగింది. అవినీతి తారస్థాయికి చేరడం ప్రతికూలంగా మారింది. మూడు నియోజకవర్గాల్లో టీడీపీ స్థానికంగా ప్రజలతో మమేకమై పనిచేస్తున్న అభ్యర్థులనే బరిలోకి దింపగా వైసీపీ ఒంగోలు మినహా మిగిలిన రెండు స్థానాల్లో స్థానికేతరులను రంగంలోకి తేవడంతో వారికి పార్టీలోని ప్రతికూలతలను చక్కబెట్టుకోవడమే సవాల్‌గా మారింది.

బాలినేనికి అనేక ప్రతికూలతలు

ఒంగోలులో గత ఐదేళ్లగా ఎమ్మెల్యే బాలినేని కుమారుడు, అతని అనుచరగణం చేసిన దాడులు, భూదందాలు తలనొప్పిగా మారాయి. కారకులు ఎవరైనా భారీగా భూదందాలు చేయడంతో ప్రభుత్వమే సిట్ ఏర్పాటు చేయాల్సి వచ్చింది. పోలీసుల వ్యవహారశైలి, అల్లరిమూకల ఆగడాలు, కార్పొరేటర్ల పనితీరు కూడా బాలినేని ప్రతిష్ఠను దిగజార్చాయి. కుమారుడు ప్రణీత్‌రెడ్డి వ్యవహారశైలి, భూకబ్జాలు, ఆర్థికపరమైన అంశాల్లో వచ్చిన ఆరోపణలు బాలినేనికి ఇబ్బందికరంగా మారాయి. ఆర్యవైశ్య సామాజికవర్గానికి చెందిన సుబ్బారావుగుప్తాను బహిరంగంగా హింసించిన తీరు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మంచినీటి పథకం, పోతురాజు కాలువ పనులు చేయకపోవడం ప్రతికూలతగా మారింది. ఒంగోలు రూరల్ మండలంలో టీడీపీకి ఆధిక్యత పెరుగుతుండగా, కొత్తపట్నం మండలంలో వైసీపీ మెజారిటీకి భారీగా గండిపడే అవకాశం కనిపిస్తోంది.

ఒంగోలులో మారిన సమీకరణలు

ఒంగోలులో టీడీపీ కూటమికి అనుకూలంగా పలు సమీకరణలు మారాయి. ప్రభుత్వంపై ఉద్యోగుల్లో వచ్చిన వ్యతిరేకత లాభించనుంది. జనసేన జతకట్టడం కూడా మేలైంది. బలమైన కాపు ఓటర్లు టీడీపీ వైపు మారారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసిన జనసేనకు 10వేల వరకు ఓట్లు రాగా. గెలుపొందిన వైసీపీ అభ్యర్థికి వచ్చిన ఆధిక్యత 23వేలే. గత ఎన్నికల్లో వైసీపీకి బాగా అండగా ఉన్న ఉద్యోగ, కాపు, ఇతర సామాజికవర్గాలు జారిపోయాయి. వ్యాపార, మధ్యతరగతి ప్రజల్లో ప్రభుత్వంపై పెరిగిన వ్యతిరేకత టీడీపీకి బలమైంది. 20వేలకుపైగా ఉన్న ఆర్యవైశ్యులు, ఇతర వ్యాపారుల్లోనూ టీడీపీకి అనుకూల పరిస్థితులు నెలకొన్నాయి. బలమైన ఓటింగ్ ఉన్న కమ్మ సామాజికవర్గంలో గత ఎన్నికల్లో కనిపించిన చీలికను ఈ పర్యాయం నివారించుకోగలిగారు. గతంలో ఎప్పుడూ కనిపించని ఆదరణ బ్రాహ్మణ సామాజికవర్గం నుంచి ఈ పర్యాయం టీడీపీ వైపు కనిపిస్తోంది. దళితులు, మైనారిటీల్లో వైసీపీకి ఆధిక్యత ఉన్నప్పటికీ ఆ వర్గాల్లోని ఉద్యోగ, వ్యాపారరంగాల్లో ఉన్నవారిలో మార్పు వచ్చింది. అది టీడీపీ అనుకూల ఓట్లను పెంచేందుకు దోహదపడింది. యాదవ సామాజికవర్గంలో గతం కన్నా టీడీపీకి ఓట్లు పెరిగినప్పటికీ ఇప్పటికీ కొంత వైసీపీకి ఆధిక్యత ఉంది. ఇతర బీసీ వర్గాల్లో గతం కన్నా టీడీపీ పట్ల ఆదరణ రెట్టింపైంది. అలాగే 2014 నుంచి 2019 వరకూ టీడీపీ ప్రభుత్వంలో దామచర్ల నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో చేయకపోవడాన్ని ప్రజలు బేరీజు వేసుకుంటున్నారు.

కొత్తపట్నంలో టీడీపీకి పెరిగిన బలం

కొత్తపట్నం మండలంలోని మత్స్యకారుల్లో టీడీపీకి పూర్వపు ఆదరణ ఈసారీ కనిపి స్తోంది, గత ఐదేళ్లలో ఆ మండలంలో వైసీపీ నాయకుల వ్యవహారశైలి కూడా ఆ పార్టీకి నష్టంగా పరిణమించింది. కీలకమైన ఒంగోలు పట్టణంలో ఉద్యోగులు, తటస్థ ఓటర్లలో పెరిగిన అభిమానం, కమ్మ సామాజికవర్గంతోపాటు కాపు, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కొన్ని బీసీ వర్గాల్లో పెరిగిన సానుకూలత టీడీపీకి కలిసొస్తోంది. నగరంలోని మురికివాడల్లో వైసీపీకి గతం నుంచి ఉన్న ఆదరణను కాపాడుకునేందుకు భారీ ఎత్తున ప్రలోభాలకు వైసీపీ తెరలేపింది. నియోజకవర్గంలో మొత్తం 2,40,242 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో ఎస్సీలు సుమారు 38వేలు, బీసీల్లో యాదవులు సుమారు 28వేల మంది ఉన్నారు. ముస్లింలు 18వేలు, రెడ్లు 14వేల ఓట్లు ఉన్నాయి. ఈ నాలుగు వర్గాల ఓటర్ల ఆధిక్యతపై వైసీపీ నమ్మకంగా ఉంది. ఇక కమ్మ సామాజికవర్గం సుమారు 37వేల మంది, కాపులు 25వేలమంది, ఆర్యవైశ్యులు 21,600 మంది ఉన్నారు. మత్స్యకారులు 8వేల మంది ఉండగా, బ్రాహ్మణులు 8,300మంది, రజకులు 7వేల మంది, ఎస్టీలు 8వేల మంది, ఇతరత్రా వర్గాల వారు సుమారు 50వేల మంది ఉన్నారు. సామాజికవర్గాల వారీగా చూసినా టీడీపీ కూటమికి మద్దతు కనిపిస్తోంది.

మాగుంట రాకతో ఊపు

ఒంగోలు సిటింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి టీడీపీలో చేరడంతో కూటమి బలం పెరిగింది. మాగుంట కుటుంబానికి ఒంగోలు, కొండపి నియోజకవర్గాల్లో మంచి సంబంధాలు ఉన్నాయి. ఒంగోలులో ఉద్యోగవర్గాలతోపాటు కాపు, ఆర్యవైశ్య సామాజికవర్గాల్లో అనుచరగణం ఉంది. రెడ్డి, తటస్థవాదుల్లో ప్రముఖులంతా మాగుంట కుటుంబాన్ని అనుసరిస్తున్నారు. గతంలో ఒంగోలులో బైపాస్ నిర్మాణంలో ఆయన చేసిన కృషికి రైతుల్లో ఆదరణ ఉంది. కొండపి నియోజకవర్గంలోని ఆయన ఫ్యాక్టరీలో ఉపాధి పొందే వారు వేలసంఖ్యలో ఉన్నారు. జరుగుమల్లి మండలంలో బలమైన గ్రూపు నాయకులు ఆయనతోపాటు టీడీపీలోకి వచ్చారు. టంగుటూరు మండలంలోని వైసీపీలో ఉన్న పలువురు ప్రముఖులు టీడీపీకి మద్దతు ఇస్తున్నారు.


తాళ్లూరులో రోడ్‌షోలో మాట్లాడుతున్న మాగుంట, పక్కన టీడీపీ దర్శి అభ్యర్థి లక్ష్మి


టీడీపీ అభ్యర్థి స్వామికి ఉప్పలపాడులో హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

కొండపిలో స్వామికి కలిసొస్తున్న పరిణామాలు

కొండపి నియోజకవర్గం నుంచి సిటింగ్ ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తిరిగి కూటమి అభ్యర్థిగా రంగంలో ఉండగా వైసీపీ స్థానికేతరుడైన మంత్రి సురేష్‌ను బరిలోకి దింపింది. ఇప్పటికీ వైసీపీలో అంతర్గత విభేదాలు సమసిపోలేదు. మంత్రి సురేష్ వచ్చీరాగానే మాదిగ ఓటర్లను ఐక్యం చేసే రాజకీయాలకు తెరతీశారు. ఆ సామాజికవర్గం ఓటర్లు అధికంగా ఉన్న మర్రిపూడిలో ఆయన ప్రయత్నం విఫలమైంది. ఆరంభం నుంచి టీడీపీతో ఉన్న ఆ సామాజికవర్గం ఓటర్లలో మార్పు రాకపోగా ఆ దళితవాడలో మిగిలిన మరో 20 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. ఇదేసమయంలో రెండో సామాజికవర్గంలో మార్పు ఆరంభమైంది. స్థానికుడైన ఆ సామాజికవర్గానికి చెందిన స్వామివైపు వారు మారుతున్నారు. సింగరాయకొండ మండలం పాకల దళితవాడలో పూర్తిగా వైసీపీలో ఉన్న మాలలు తాజా పరిణామాల మధ్య టీడీపీకి మద్దతుగా బయటకు వచ్చి స్వామిని కలిశారు. అలాగే రెడ్లు కొందరు టీడీపీలో చేరారు. మంత్రి ఎత్తుగడలను గుర్తించి మాదిగ దండోరా నాయకులు ప్రతి పల్లెలో తిరిగి ఎన్‌డీఏ కూటమి వస్తే మాదిగలకు ఆదరణ లభిస్తుందనే అంశాన్ని బలంగా వినిపించడంలో సఫలీకృతులయ్యారు. వైసీపీకి బలమైన మండలంగా భావిస్తున్న సింగరాయకొండలో ముస్లింలు, యాదవులు పోలోమని టీడీపీలో చేరారు. ఆ ప్రాంత ప్రజలకు తమ ఫ్యాక్టరీ ద్వారా ఉపాధి అవకాశాలు పెంచిన మాగుంట టీడీపీలోకి రావడం అదనపుబలంగా మారింది. రెడ్డి ఓటర్లలో వైసీపీ పట్ల ఆదరణ తగ్గగా, బలమైన కమ్మ ఓటర్లలో టీడీపీపై అభిమానం పెరిగింది. అనేకమంది వైసీపీకి నాయకత్వం వహిస్తున్న వారు సైలెంట్ అయిపోయారు.

అభివృద్ధి పనులపై వైసీపీ అలసత్వం

నియోజకవర్గంలో గత ఐదేళ్లలో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పనీ జరగలేదు. సంగమేశ్వరం ప్రాజెక్టును మూలన పడేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో తీసుకొచ్చిన మంచినీటి పథకాలు ముందుకు సాగలేదు. ఇక ఇసుక అక్రమ విక్రయాలు, అవినీతి దందాలు, బలహీనవర్గాలపై దాడులు నిత్యకృత్యంగా సాగాయి. దీంతో ప్రజలు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న పరిస్థితులను, ఈ ఐదేళ్లల్లో నెలకొన్న పరిస్థితులను బేరీజు వేసుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు తన మద్దతు టీడీపీకే అని ప్రకటించారు. మంత్రి సురేష్ ఇప్పటికి రెండు నియోజకవర్గాలు మారి కొండపి వచ్చారు. ముస్ముందు అయినా ఆయన ఇక్కడే ఉంటారనే గ్యారెంటీ లేదనే ప్రశ్నలు ఆ పార్టీశ్రేణుల్లో ఉత్పన్నమవుతున్నాయి.

టీడీపీకి పెరిగిన ఆదరణ

కొండపి నియోజకవర్గంలో 2,39,609 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో అత్యధికంగా కమ్మ సామాజికవర్గం వారు 52,490మంది ఉన్నారు. రెడ్డి ఓటర్లు 26,243 మంది ఉన్నారు. దళితుల్లో మాలలు 37,812 మంది, మాదిగలు 22,104 మంది ఉన్నారు. బీసీల్లో యాదవుల ఓట్లు 18వేలు, రజకులవి 9,500, ముస్లింలవి 3,500, దూదేకులవి 6వేలు మంది, వడ్డెర్లవి 9వేలు ఉన్నాయి. మొత్తంగా ఓసీలు 95,369మంది ఉండగా, ఎస్సీలు 65,900 మంది, బీసీలు 64వేల మంది, ఎస్టీలు 8650 మంది ఉన్నారు. వీరిలో కాపులు 5,500 మంది ఉండగా, వైశ్యులు 5వేలమంది, మత్స్యకారులు 6వేలమంది ఉన్నారు. నియోజకవర్గంలో టీడీపీ కూటమికి ఆదరణ గణనీయంగా కనిపిస్తోంది. కొండపి, జరుగుమల్లి, టంగుటూరు మండలాల్లో టీడీపీకి మంచి ఆధిక్యం కనిపిస్తుండగా మర్రిపూడి, పొన్నలూరుల్లో స్వల్ప మెజారిటీ లభించవచ్చు. సింగరాయకొండ మండలంలో వైసీపీ ఆధిక్యతకు గండిపడటం ఖాయమని తేలిపోవడంతో టీడీపీకే విజయావకాశాలు మెరుగుపడ్డాయి.


పల్లామల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్నఎస్ఎన్‌పాడు టీడీపీ అభ్యర్థి విజయ్‌కుమార్

ఎస్ఎన్‌పాడు కూటమిదే

సంతనూతలపాడు నియోజకవర్గంలో టీడీపీ కూటమి సమష్టిగా దూకుడుతో పని చేస్తోంది. వైసీపీలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. సిటింగ్ ఎమ్మెల్యే సుధాకర్ బాబును మార్చి వేమూరి ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి నాగార్జునను వైసీపీ రంగంలోకి దించింది. నియోజకవర్గంలోని ఎమ్మెల్యే అనుచరగణం కొందరు పార్టీకి దూరంగా ఉన్నారు. సుధాకర్‌బాబును వ్యతిరేకిస్తున్న వారిని కలుపుకోవడంలో నాగార్జున విఫలమయ్యారు. వారంతా టీడీపీలో చేరిపోయారు. వైసీపీకి మంచి ఆధిక్యం లభించే చీమకుర్తి మండలంలో ఆ పార్టీకి గండిపడింది. వైసీపీలో అంతాతానై చక్రం తిప్పే బూచేపల్లి దర్శిలో పోటీలో ఉండటంతో ఆయన వర్గం అక్కడికి వెళ్లింది. మరోవైపు బూచేపల్లి వ్యతిరేకవర్గం సైలెంట్ అయ్యింది. వైసీపీకి బలమైన గ్రామాలలో టీడీపీలో చేరికలు పెరుగుతున్నాయి. చీమకుర్తిలో జనసేన మద్దతు ద్వారా కాపు ఓట్లకు గండిపడింది. బీసీలు టీడీపీకి జైకొడుతున్నారు. మొత్తంగా చీమకుర్తి మండలంలో వైసీపీకి భారీగా గండిపడే పరిస్థితి నెలకొంది. జనసేన కలయిక ద్వారా ఎస్ఎన్‌పాడు మండలం, ఎన్‌జీపాడు మండలం చదలవాడ, మద్దిపాడు మండలం ఇనమనమెళ్లూరు వంటి గ్రామాల్లో జనసేన వర్గీయులందరూ పూర్తిగా టీడీపీ కూటమికి మద్దతు ఇస్తున్నారు. ఒక్క పేర్నమిట్టలోనే గతంలో 1,600 ఓట్లు జనసేనకు రాగా, ప్రస్తుతం వారంతా టీడీపీతో కలిసి పనిచేస్తున్నారు. నియోజకవర్గంలో పదివేలకుపైగా కాపు సామాజికవర్గ ఓట్లు ఉండగా, అవన్నీ టీడీపీ కూటమికి వచ్చే అవకాశం ఉంది. ఎన్‌జీపాడు మండలంలో వైసీపీలోని పలువురు ముఖ్యనేతలు టీడీపీలోకి వచ్చారు. పాత, కొత్త నేతలను బీఎన్ సమన్వయం చేయడంలో సఫలీకృతులయ్యారు. ఎన్‌జీపాడు, ఎస్ఎన్‌పాడు మండలంలో టీడీపీ కూటమికి మంచి ఆధిక్యత లభించనుంది. మద్దిపాడు మండలంలో హోరాహోరీగా పరిస్థితి ఉన్నప్పటికీ టీడీపీకే కొంత ఆధిక్యత లభించే అవకాశాలున్నాయి. విజయ్‌కుమార్ అందరికీ తలలో నాలుకలా మెలుగుతూ ప్రధానంగా ఎస్సీలలో ఓటింగ్ శాతాన్ని పెంచుకోగలిగారు. టీడీపీ కూటమికి లోక్‌సభ అభ్యర్థి మాదిగ సామాజికవర్గం కావడంతో వారిలో గతం కన్నా బలం పెరిగే అవకాశాలు ఉన్నాయి.


వైసీపీకి గుండ్లకమ్మ ఎఫెక్ట్

నియోజకవర్గంలో ఒకసారి ఎమ్మెల్యేగా, మరోసారి టీడీపీ ఇన్‌చార్జిగా బీఎన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కలిసొస్తున్నాయి. అప్పట్లో సీఎం రిలీఫ్ ఫండ్‌ను అత్యధిక మందికి ఇప్పించడం, రేషన్ కార్డులు మంజూరు చేయించడంలో ముందునిలిచారు. వైసీపీ ప్రభుత్వంలో అసలు అభివృద్ధి లేదు. ప్రధానమైన గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌ను మూలనపడేసిన పాపం వైసీపీకి శాపంగా మారింది. పోల్ మేనేజ్‌మెంట్ లోనూ టీడీపీ ముందంజలో ఉంది. నియోజకవర్గంలో ఉన్న మొత్తం 2,14,638 ఓట్లలో ఎస్సీలు 60 వేలకుపైగా ఉన్నారు. అందులో 28వేల మంది మాదిగలు ఉన్నారు. వారిలో టీడీపీకి అనుకూల మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. కమ్మ సామాజికవర్గం ఓట్లు 40వేలు ఉన్నాయి. రెడ్డి ఓట్లు 15వేలు, కాపులు పది వేలు, ముస్లింలు పది వేలు ఉన్నాయి. యాదవులు 13 వేలు, వడ్డెర, రజక తదితర వర్గాల వారు భారీగానే ఉన్నారు. ఆర్యవైశ్య ఓట్లు 5,500 ఉండగా టీడీపీ వైపు మొగ్గుచూపుతున్నారు.

నేడు ఒంగోలుకు చంద్రబాబు

- నగరంలో రోడ్‌షో.. రాత్రికి ఇక్కడే బస
- భారీ ఏర్పాట్లలో జనార్దన్
- రేపటితో ప్రచారం సమాప్తం

ఒంగోలు, మే 9 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు శుక్రవారం ఒంగోలు వస్తున్నారు. సాయంత్రం నగరానికి చేరుకొనే ఆయన రాత్రి ఏడు గంటల నుంచి ప్రధాన వీధుల్లో రోడ్‌షో నిర్వహిస్తారు. అనంతరం జరిగే సభలో ప్రసంగిస్తారు. రాత్రికి ఇక్కడే బస చేస్తారు. కార్యక్రమం విజయవంతంపై టీడీపీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి దామచర్ల జనార్దన్ ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గంలోని ముఖ్యనేతలతో గురువారం రాత్రి సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి కూడా గురువారం మధ్యాహ్నం వరకూ ఒంగోలులోనే ఉండి చంద్రబాబు పర్యటనకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. రాత్రికి తాళ్లూరు మండలంలో పర్యటించారు.



రేపటితో ముగియనున్న ప్రచారం

సార్వత్రిక ఎన్నికల సమరంలో మరో కీలక ఘట్టమైన ప్రచార పర్వం శనివారంతో ముగియనుంది. దీంతో రంగంలో ఉన్న టీడీపీ అభ్యర్థులు జోరు పెంచారు. గత నెల 18నుంచి 25 వరకూ నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. అంతకుముందు నుంచే టీడీపీ అభ్యర్థులు ప్రచారాన్ని చేపట్టారు. నామినేషన్ల సమయంలో భారీ ర్యాలీలు, సభలను నిర్వహించిన వారు అనంతరం మరింత ఉధృతంగా ఊరూరా పర్యటిస్తున్నారు. నాలుగైదు రోజులుగా రోడ్‌షోలకు అభ్యర్థులు ప్రాధాన్యం ఇవ్వగా, వారి తరఫున కుటుంబ సభ్యులు, ఇతర ముఖ్యనేతలు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. అలా గురువారం కూడా జిల్లావ్యాప్తంగా వారి క్యాంపెయిన్ ముమ్మరంగా కొనసాగింది. శనివారం సాయంత్రం ఐదు గంటలకు బహిరంగ ప్రచారం ముగియనుంది. దీంతో చివరి రెండు రోజులైన శుక్ర, శనివారాల్లో మరింత ఎక్కువ ప్రాంతాలను చుట్టేసేలా అభ్యర్థులు కార్యక్రమాలను ఏర్పాటు చేసుకున్నారు.

ఊరూరా ఉధృతంగా ప్రచారం

జిల్లావ్యాప్తంగా టీడీపీ అభ్యర్థుల ప్రచారం గురువారం కూడా ఉధృతంగా సాగింది. కొండపి ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి జరుగుమల్లి, కొండపి, టంగుటూరు మండలాల్లోని పలు గ్రామాల్లో రోడ్‌షోలను నిర్వహించారు. ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్దన్ రూరల్ మండలంలోని పలుగ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. సంతనూతలపాడు అభ్యర్థి విజయ్‌కుమార్ మద్దిపాడు, చీమకుర్తి మండలాల్లో ప్రచారం నిర్వహించారు. కనిగిరి అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి పామూరు మండలంలో, దర్శి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తాళ్లూరు మండలంలోని పలుగ్రామాల్లో ప్రచారం చేపట్టారు. మార్కాపురం అభ్యర్థి కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఎర్రగొండపాలెం అభ్యర్థి ఎరిక్షన్‌బాబు దోర్నాల మండలంలో, గిద్దలూరు అభ్యర్థి అశోక్‌రెడ్డి గిద్దలూరులో ప్రచారం చేశారు.మరోవైపు జిల్లావ్యాప్తంగా వైసీపీకి చెందిన అనేక మంది ఆపార్టీని వీడి పెద్దఎత్తున టీడీపీలో చేరుతున్నారు.

దర్శి వైసీపీలో కలకలం

దుమారం రేపిన బూచేపల్లి సతీమణి వ్యాఖ్యలు

- సోషల్ మీడియాలో వైరల్
- నేతల వెనకడుగు
- ఓటమి భయంతో ఓటు రేటు పెంచిన అధికార పార్టీ
- ఒక్కొక్కరికి రూ.3వేలు పంపిణీ

వివరాలు లోపలి పేజీల్లో..

ఎన్నికలకు పటిష్ఠ భద్రత

- జిల్లాకు 12 కంపెనీల కేంద్ర బలగాలు
- ఒంగోలు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి
- 1,340 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

ఒంగోలు (క్రైం), మే 9 : సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ పటిష్ఠ భద్రత ఏర్పాటు చేస్తోంది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. అందులో భాగంగా జిల్లాకు 12 కంపెనీల కేంద్ర బలగాలను రప్పించారు. ప్రతి కేంద్రంలో ఒక కంపెనీ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 2,183 పోలింగ్ కేంద్రాలుండగా వీటిలో 486 సెంటర్‌లను సమస్యాత్మకంగా గుర్తించారు. అక్కడ కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. అనేక గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. సమస్యాత్మకమైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు బలగాలను మోహరించనున్నారు. ఒంగోలులోని సమతానగర్, రిమ్స్‌లో కొద్దిరోజుల క్రితం చోటుచేసుకున్న ఘటనలను దృష్టిలో పెట్టుకొని నియోజక వర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఒంగోలులో రెండు కంపెనీల కేంద్ర బలగాలు

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఒంగోలులో పలు ఘటనలు చోటుచేసుకున్నాయి. నగరంలోని సమతానగర్‌లో వైసీపీ మూకలు టీడీపీ వర్గీయులపై దాడి చేశాయి. అనంతరం రిమ్స్ వద్ద ఘర్షణ చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు. కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతున్నారు. రెండు కంపెనీల కేంద్ర బలగాలను ఇక్కడ ఉంచాలని నిర్ణయించారు.

జిల్లాకు చేరుకున్న అదనపు బలగాలు

జిల్లాకు ఇప్పటికే 12 కంపెనీల అదనపు బలగాలు చేరుకున్నాయి.



అందులో బీఎస్ఎఫ్ తొమ్మిది, తమిళనాడు ఆర్మ్‌డ్ రిజర్వు రెండు, సీఆర్‌పీఎఫ్ ఒక కంపెనీ ఉన్నాయి. కంపెనీకి సుమారు 80 మంది ఉంటారు. ఆప్రకారం 1000 మంది సేవలను అదనంగా వినియోగించుకోనున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక కంపెనీ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఒంగోలులో స్ట్రాంగ్ రూంల వద్ద భద్రత కోసం రెండు కంపెనీలు, అదనంగా రెండు కంపెనీలను ఉంచనున్నారు.

సగానికిపైగా కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్

జిల్లాలో మొత్తం 2,183 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 1,340 సెంటర్‌లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అందులో ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో 162, దర్శిలో 187, సంతనూతలపాడులో 163, ఒంగోలులో 193, కొండపిలో 168, మార్కాపురంలో 147, గిద్దలూరులో 168, కనిగిరిలో 152 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అంటే సగానికి పైగా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘాలో పోలింగ్ జరగనుంది.

ముగిసిన పోస్టల్
బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ

● చివరి రోజున మిగిలిన ఉద్యోగులు ఓటు వినియోగం

ఒంగోలు(కలెక్టరేట్), మే 9 : జిల్లాలో ఈనెల 4వ తేదీ నుంచి కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ గురువారం సాయంత్రంతో ముగిసింది. వాస్తవంగా బుధవారం సాయంత్రంతో ఈ ప్రక్రియ ముగియగా ఇంకా కొంత మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండటంతో ఎన్నికల కమిషన్ ఒక రోజు అవకాశం కల్పించింది. వివిధ కారణాలతో ఓటును వినియోగించుకొని ఉద్యోగులు, సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలివచ్చారు. ఒంగోలులోని డీఆర్ఆర్ఎం స్కూలులో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు తక్కువగా ఉండటంతో ఒక ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఎన్నికల విధుల్లో ఉండే అంగన్‌వాడీలు, ఆశాలతో పాటు ఉద్యోగులు కూడా తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ముగియడంతో బ్యాలెట్ బాక్సులను నియోజకవర్గ ఆర్వో కార్యాలయానికి తరలించారు. అక్కడ ఐదు రోజుల నుంచి పోస్టల్ బ్యాలెట్ల బాక్సులను భద్రపర్చారు. శుక్రవారం ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోని బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూములలో భద్రపర్చేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్నారు.


ఓటు వేసేందుకు వచ్చిన ఉద్యోగులు

జిల్లావ్యాప్తంగా భారీగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

20,456 మంది వినియోగం ● సరాసరిన 95శాత పైగా నమోదు

ఒంగోలు(కలెక్టరేట్), మే 9: జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ భారీగా జరిగింది. ఈనెల 4వ తేదీన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం కాగా గురువారం సాయంత్రంతో ముగిసింది. జిల్లా వ్యాప్తంగా హోమ్ ఓటింగ్, ఉద్యోగులు, సిబ్బంది, అత్యవసర సర్వీసుల్లోని పోస్టల్ బ్యాలెట్ కోసం 21,584 మంది దరఖాస్తు చేసుకోగా 20,456 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. 1,128 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోలేదు. సుమారు 95శాతానికి పైగా ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నియోజకవర్గం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	శాతం
వైపాలెం	1708	1549	90.69
దర్శి	1860	1837	98.76
ఎస్ఎన్‌పాడు	1967	1905	97.52
ఒంగోలు	4638	4577	97.28
కొండపి	1864	1794	96.24
మార్కాపురం	3041	2764	90.89
గిద్దలూరు	3751	3550	94.64
కనిగిరి	2755	2480	93.80
మొత్తం	21,584	20,456	95శాతంపైనా..

టీడీపీ కూటమి గెలుపే
ఎమ్మార్పీఎస్ లక్ష్యం


మాట్లాడుతున్న రవిచంద్ర

ఒంగోలు(కార్పొరేషన్), మే 9 : తెలుగుదేశం పార్టీ కూటమి గెలుపే ఎమ్మార్పీఎస్ లక్ష్యమని ఒంగోలు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి తిరుపీధి బాబుమాదిగ వెల్లడించారు. గురువారం స్థానిక అంబేడ్కర్ భవనంలో నిర్వహించి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఎన్డీయే కూటమితోనే సాధ్యమన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం వర్గీకరణకు హామీ ఇచ్చిందని ఆయన చెప్పారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ సూచనతో టీడీపీ కూటమి అభ్యర్థుల గెలుపునకు కోసం కృషి చేస్తామన్నారు. కొమ్మూరి రవిచంద్ర మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఎస్సీ వర్గీకరణ చేయగా, నాలుగు సంవత్సరాలు పాటు 22వేల ఉద్యోగాలు మాదిగలకు వచ్చాయని పేర్కొన్నారు. మరోసారి టీడీపీ అధికారంలోకి వస్తేనే మాదిగలకు మేలు జరుగుతుందని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. ఒంగోలు ఎంపీగా మాగుంట, ఎమ్మెల్యేగా దామచర్ల జనార్ధన్‌ను గెలిపించుకునేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో చాట్ల బ్రహ్మయ్య, గంగవరపు అంకయ్య, కోడూరు బెంజిమన్, కె.అభిషేక్, రాయపాటి కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ జెండాల రెపరెపల మధ్య...
జాతీయజెండా గోడు పట్టలేదా..!


రైల్వేస్టేషన్ వద్ద పాడైపోయిన జాతీయజెండా

ఒంగోలులోని రైల్వేస్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. నగరంలోనే అతి పెద్ద జాతీయ జెండా నగర ప్రజలను, ప్రయాణికులను గతంలో ఎంతో ఆకట్టుకుని దేశ భక్తిని గుర్తు చేయగా, ప్రస్తుతం వీస్తున్న గాలులు, ఎండలకు పాడైపోయి చినిగిపోయింది. అయితే దీనిని చూసిన పలువురు ప్రస్తుత ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల జెండాలను భుజాన వేసుకుని జేజేలు కొడుతున్నారే తప్ప.. జాతీయ జెండా బాగోగులు పట్టించుకోకవడం బాధాకరమని పలువురు వెల్లడిస్తున్నారు. రైల్వే అధికారులు స్పందించి జాతీయజెండాను నూతనంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

- ఒంగోలు (కార్పొరేషన్)

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

నాగులుప్పలపాడు, మే 9 : ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్, సీపీఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. గురువారం అమ్మనబ్రోలులో కాంగ్రెస్ పార్టీ సంతనూతలపాడు అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజు కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జె.జయంతిబాబు, టి. శ్రీకాంత్, జి.బసవపున్నయ్య, యు.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


దామచర్ల జనార్దన్‌కు స్వాగతం పలుకుతున్న మహిళ


దేవరంపాడులో మాట్లాడుతున్న దామచర్ల

తెలుగుదేశంతోనే గ్రామ స్వరాజ్యం

సైకిల్ గుర్తుకు ఓటు వేసి సైకోని సాగనంపాలి ● టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల పిలుపు ● ఒంగోలు రూరల్‌లో రోడ్‌షోకు భారీ స్పందన

ఒంగోలు(కార్పొరేషన్), మే 9: తెలుగుదేశం ప్రభుత్వంతోనే గ్రామ స్వరాజ్యం సాధ్యపడుతుందని టీడీపీ కూటమి ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఒంగోలు మండల పరిధిలోని గుండాయపాలెం, దేవరంపాడు దళితవాడ, దేవరంపాడు, బొద్దులూరివారిపాలెం, పాతపాడు, ఉలిచి, కరవది, వలేటివారిపాలెంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం సాధ్యపడుతుందన్నారు. పార్టీకి పట్టు కొమ్ములు, బలం గ్రామాలే అని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కూడా లేవని విమర్శించారు. కనీసం సబ్సిడీ రుణాలు కూడా తీసుకులోని పరిస్థితి ఉందన్నారు. కరెంట్ బిల్లులు, ఆర్టీసీ చార్జీలు, నిత్యవసర ధరలు పెరిగాయని, అలాగే కనీస రోడ్లు, డ్రైన్‌లు కూడా లేవన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో తాను ఎమ్మెల్యేగా మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. అలాగే విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం, ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో దామచర్లకు పెద్ద సంఖ్యలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా హారతులు ఇచ్చి దామచర్లను మహిళలు స్వాగతించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బీజేపీ నాయకులు యోగయ్య యాదవ్, కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.


బొద్దులూరివారిపాలెంలో గజమాలతో జనార్దన్, రియాజ్‌లను సత్కరిస్తున్న అభిమానులు

20 ఏళ్లుగా మీ వెంటే ఉన్నా..ఆదరించండి..!

టీడీపీతోనే అన్ని వర్గాల అభ్యున్నతి ● పల్లామల్లి ప్రగతికి పరిపూర్ణ సహకారం ● కూటమి ఎస్ఎన్‌పాడు అభ్యర్థి బీఎన్


పల్లామల్లిలో ఓటర్లకు నమస్కరిస్తున్న విజయ్‌కుమార్


ఇనమెనమెళ్లూరులో మహిళలతో బీఎన్

చీమకుర్తి, మే9 : "గత ఇరవే ఏళ్లగా మీ వెంటే ఉన్నా. ఓడినా..గెలిచినా మీ సమస్యల పరిష్కారానికి కృషిచేశా. ఈసారి నాకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించండి. అందరి ప్రగతికి నా పరిపూర్ణ సహకారం అందచేస్తా." అని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ కోరారు. చీమకుర్తి మండలం పల్లామల్లి గ్రామంలో గురువారం విజయ్‌కుమార్ ఎన్నిల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన బీఎన్‌కు మహిళలు, యువకులు, కార్యకర్తలు, నాయకులు, జనసైనికులు అఖండస్వాగతం పలికారు. పాండురంగాపురం, బీసీకాలనీ, ఎస్సీకాలనీ, క్రిస్టియన్‌పాలెంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి గ్రామస్థులు బ్రహ్మరథం పట్టారు. పల్లామల్లి తాగునీటి పథకాన్ని తన హయాంలో ఏర్పాటు చేసి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. కాలనీల్లో సబ్‌ప్లాన్ నిధుల ద్వారా సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, మౌలికవసతుల కల్పించిన విషయం, భారీగా పింఛన్లు పంపిణీ, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేపట్టిన విషయాన్ని ప్రజలకు తన ప్రసంగంలో గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వస్తే యువతకు భారీగా ఉద్యోగాలు వస్తాయని, మహిళలకు ఆర్థికంగా భరోసా కల్పుతుందని, రైతులకు పెద్దఎత్తున సహయం లభిస్తుందని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలకు యాభై ఏళ్లకే రూ.4వేల పింఛన్ అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు అడకా స్వాములు, గొట్టిపాటి రాఘవరావు, వజ్జా సుబ్బారావు, పారా కృష్ణ, అన్నమనేని రాఘవయ్య, కరిచేటి వెంకటేశ్వర్లు, వేల్పుల శ్రీను, కరిచేటి హరికిషోర్, పసుపులేటి రామయ్య, ఉన్నం సుబ్బారావు, కొండలు, బొమ్మల అంకయ్య, గండి వెంకటేశ్వర్లు, అనిల్, యేహోస్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే మహిళల అభ్యున్నతి

మద్దిపాడు: చంద్రబాబుతోనే మహిళల అభ్యున్నతి సాధ్యమని టీడీపీ కూటమి అభ్యర్థి బీఎన్. విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఇనమనమెళ్లూరు, తెల్లబాడు, అంబేడ్కర్ నగర్‌లలో ఆయన ఎన్నికల ప్రచారం పార్టీ మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో దోపిడీలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, రాష్ట్రానికి రాజధాని లేకుండా జగన్ చేశారన్నారు. చంద్రబాబు నాయుడు సూపర్‌సిక్స్ పథకాలపై మొదటి సంతకం పెడతారని చెప్పారు. మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, బస్సులో ఉచిత ప్రయాణం వంటివి అందులో ఉన్నాయన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5లకే పేదలకు భోజనం అందజేస్తామని తెలిపారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భావన్నారాయణ, మందపల్లి శ్రీనివాసరావు, కొండూరి ప్రభాకర్‌రెడ్డి, డొప్ప శేషయ్య, ఏలియా, గంగవరపు జోసెఫ్, ఎండ్లూరి సురేష్, ఆదినారాయణ, ప్రసన్న ప్రభాకర్, డొప్ప సుబ్బారావు, ముల్లూరి మురళి, దేవబత్తిన ప్రసాద్, మండవ గోపీనాథ్ పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం చేస్తున్న విజయ్‌కుమార్

ఎన్నికల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), మే 9: సార్వత్రిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో వచ్చే మూడు రోజులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారైన కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ సమావేశంలో గురువారం సాయంత్రం అన్ని నియోజకవర్గాల ఆర్వోలతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో కీలక దశకు చేరుకున్నామని, వచ్చే మూడు రోజులు విధి నిర్వహణలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ సామగ్రి, సిబ్బంది తరలించేందుకు రవాణా సౌకర్యం, కమ్యూనికేషన్ ప్రణాళిక, భద్రత వెబ్ కాస్టింగ్ తదితర ఏర్పాట్లపై నియోజకవర్గ స్థాయిలో సమావేశం నిర్వహించి ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సిద్ధం చేసిన పోలింగ్ మెటీరియల్ కిట్లను ర్యాండమ్‌గా ఎంపిక చేసి నిబంధనల ప్రకారం అన్ని సక్రమంగా ఉన్నాయా లేదో సరిచూసుకోవాలన్నారు. ఎఫ్ఎస్‌టీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. పోలింగ్‌కు 48 గంటల ముందు సమయంలో ఉపాధి హామీ వేతన బకాయిలు చెల్లించకూడదని స్పష్టం చేశారు. పోలింగ్ రోజు సాయంత్రం ఆరు గంటలకు ఓటింగ్ ముగుస్తుందని, అందువల్ల 30 నిమిషాల ముందునుంచే మైకుల ద్వారా ఈ విషయాన్ని ప్రకటించి ఆరు గంటలకు కచ్చితంగా గేటు మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ గరుడ్ సునీల్ భద్రతాపరంగా చేపట్టిన చర్యలను వివరించారు. కేస్ స్టడీ ఆధారంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. కేంద్ర బలగాలతో ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి ఓటు వేసేలా స్థానికుల్లో ధైర్యం కల్పించినట్లు తెలిపారు. జనరల్ అబ్జర్వర్ చౌరాసియా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది, పోలీసులు ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉండకూడదని స్పష్టం చేశారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించకూడదని చెప్పారు. కార్యక్రమంలో అబ్జర్వర్లు మయూర్ కె.మెహత, పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్, జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ, వ్యయ పరిశీలకులు దూక్ బిస్వాస్, సాతే సందీప్ ప్రదీప్‌కుమార్, రోహిత్ సింధోరా, డీఆర్వో శ్రీలత, ఏఎస్పీ నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్‌పటేల్, ట్రైనీ ఐపీఎస్‌లు, వివిధ విభాగాల నోడల్ ఆఫీసర్లు, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల ఇంటింటి ప్రచారం

చీమకుర్తి, మే9 : తెలుగుదేశం కూటమి గెలుపు అభివృద్ధికి మలుపు అంటూ టీడీపీకి చెందిన చెందిన మహిళలు, యువకులు, నాయకులు గురువారం చీమకుర్తి పట్టణంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కూటమి అభ్యర్థులైన బీఎన్ విజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా, తెనేటి కృష్ణప్రసాద్‌ను ఎంపీగా గెలిపించాలని వారు పట్టణవాసులను కోరుతూ నమూనా బ్యాలెట్‌ను చూపుతూ కరపత్రాలను అందజేశారు. సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ కూటమిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మన్నం ప్రసాద్, గొల్లపూడి సుబ్బారావు, కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, రావిపాటి రాంబాబు, గొల్లపూడి కోటేశ్వరరావు, గంగుల శివపార్వతి, సురేష్, సురేంద్ర, కొండలు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న మహిళలు, నాయకులు

అవీ..ఇవీ..

కూటమి అభ్యర్థులను గెలిపించాలి : పోతుల


మాట్లాడుతున్న పోతుల రామారావు

మద్దిపాడు, మే 9: టీడీపీ కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యేగా బీ.ఎన్.విజయ్ కుమార్, ఎంపీగా తానేటి కృష్ణప్రసాద్‌లను అఖండ మెజార్టీతో గెలిపించాలని కందుకూరు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు కోరారు. గురువారం మద్దిపాడులోని టీడీపీ కార్యాలయంలో ఆయన పార్టీ నాయకులతో సమావేశం మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల విజయానికి అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో మండవ రంగారావు, మండవ గోపీనాథ్, ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, అన్నమనేని సుబ్బారావు, మురళీ, చింతల శ్రీనివాసరావు, దేవబత్తిన ప్రసాద్, కాకర్ల విజయ్‌కుమార్, చెరుకూరి వాసు, కడియాల రఘుబాబు, శుద్దపల్లి అనిల్, నాయుడు బాలచందర్ పాల్గొన్నారు.

పొరుగు జిల్లాల పోస్టల్ బ్యాలెట్లు తరలింపు


పోస్టల్ బ్యాలెట్లను తరలించేందుకు సిద్ధం చేస్తున్న అధికారులు

ఒంగోలు(కలెక్టరేట్), మే 9: పొరుగు జిల్లాల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ బ్యాలెట్లను విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయానికి కట్టుదిట్టమైన భద్రత మధ్య తరలించారు. ఒంగోలులోని ఈనెల 6నుంచి 8వతేదీ వరకు ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలో పొరుగు జిల్లాల ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జరిగింది. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆ పోస్టల్ బ్యాలెట్లను జిల్లాల వారీగా విభజించారు. పోస్టల్ ఎన్నికల అధికారి యు.విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ ఎస్కార్ట్‌తో విజయవాడకు ప్రత్యేక వాహనంలో తరలించారు. కార్యక్రమంలో ప్లానింగ్ ఆఫీసర్ హిమబిందు, రాజకీయ పార్టీల ప్రతినిధులు డీఎస్.క్రాంతికుమార్, బి.రాజశేఖర్, రసూల్, స్వరూప్ పాల్గొన్నారు.

నేడు ఎంపీ మాగుంట కార్యక్రమాలు

ఒంగోలు(కలెక్టరేట్), మే 9 : టీడీపీ కూటమి ఒంగోలు లోక్‌సభ సభ్యుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. ఉదయం 8గంటలకు స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో టీడీపీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటారు. 9గంటలకు టంగుటూరులో మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు నివాసంలో జరిగే సమావేశానికి హాజరవుతారు. 10 గంటలకు సింగరాయకొండలో కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ స్వామితో కలిసి రోడ్డుషోలోను, సాయంత్రం ఆరున్నర గంటలకు ఒంగోలులో టీడీపీ అధినేత చంద్రబాబు నిర్వహించే ఎన్నికల ప్రచారం మాగుంట పాల్గొంటారు.

ఇంటి నిర్మాణం కోసం ఆర్థికసాయం

ఒంగోలు(కల్చరల్), మే 9 : నిరుపేద మహిళ ఇంటి నిర్మాణానికి రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్ బాషా గురువారం అందజేశారు. స్థానిక కర్నూల్‌రోడ్డులోని ట్రస్ట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం ప్రభుదేవా కాలనీకి చెందిన కట్ట తిరుపతమ్మ భర్త గతనెలలో గుండెపోటుతో మరణించాడని, ఆమె ఇంటింటికీ తిరిగి వెంట్రుకలకు స్టీలు సామాను ఇస్తూ వచ్చిన ఆదాయంతో జీవనం సాగిస్తుందన్నారు. అయితే ఆమె నివాసం ఉంటున్న పూరి పాక ఇటీవల అగ్నికి ఆహుతై ఆమె, తన ముగ్గురు పిల్లలు నివాసం కోల్పోయారని చెప్పారు. వారి పరిస్థితి తెలుసుకుని నూతన ఇల్లు నిర్మించుకోవటానికి ప్రవాస భారతీయులు పి.అనిల్‌కుమార్, హృషికేష్, శిల్ప రాఘవేంద్ర సహకారంతో నగదు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఓటర్లను అడ్డుకుంటే కేసులు పెట్టాలి

ఒంగోలు(కలెక్టరేట్), మే 9 : ఎస్సీ, ఎస్టీలను ఎన్నికల్లో ఓటు వేయకుండా అడ్డుకోవడంతో పాటు అవాంతరాలు కల్పించే వారిపై కేసులు నమోదు చేయాలని విముక్తి చిరుతల పక్షి(వీసీకే) జాతీయ అధ్యక్షుడు, చిదంబరం ఎంపీ తిరుమవలవన్ డిమాండ్ చేశారు. దళిత నేత నీలం నాగేంద్రరావు ప్రచురించిన ఎస్సీ, ఎస్టీ ఓటర్ల చైతన్య ప్రచార కరపత్రాలను ఒంగోలులోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతీయ నాయకులు బాలసింగం, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌జే.విద్యాసాగర్, చైతన్య ప్రసాద్, అంబటి కొండలరావు, దారా అంజయ్య వేలూరి శ్రీనివాసులు, కాకుమాను రవి, నాగభూషణం పాల్గొన్నారు.

టీడీపీతోనే దళిత, గిరిజనుల అభివృద్ధి


సదస్సులో అభివాదం చేస్తున్న నాయకులు

నాగులుప్పలపాడు, మే 9: తెలుగుదేశం పార్టీలోనే దళిత, గిరిజనుల అభివృద్ధి జరిగిందని రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యుడు కొండారెడ్డి నరహరవరప్రసాదరావు పేర్కొన్నారు. ఉప్పుగుండూరులో గురువారం నిర్వహించిన గిరిజన ఆత్మీయ సదస్సులో ఆయన మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో దళిత గిరిజనుల అభివృద్ధికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో పథకాలను అందించారని చెప్పారు. భూమి కొనుగోలు పథకం, సంక్షేమ పథకాలు, సబ్‌ప్లాన్ నిధులను అందించి దళిత గిరిజనుల అభివృద్ధిని కాంక్షించారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఎం జగన్ దళిత గిరినుల విస్మరించారని ఆరోపించారు. దళిత గిరిజనుల అభివృద్ధి శూన్యమన్నారు. అణగారిన వర్గాలపై వైసీపీ నాయకులు దాడులకు తెగబడ్డారని విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికలలో అందరు ఐక్యంగా ఉండి జగన్ రాక్షస పాలనను తరిమికొట్టి దళిత గిరిజనుల అభివృద్ధిని కాంక్షించే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ మహిళా నాయకురాలు మిరియాల రమణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు పోట్లూరి నాగమల్లేశ్వరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తెలగతోటి జాన్సన్, కనగాల శ్రీనివాసరావు, కుంభా పార్వతి, కొండా శ్రీను పాల్గొన్నారు.

హైరిస్క్ గర్భిణులను గుర్తించాలి : డీఎంహెచ్‌వో


మాట్లాడుతున్న సురేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), మే 9 : జిల్లాలో మాతృమరణాలను నివారించేందుకు పీహెచ్‌సీల పరిధిలో హైరిస్క్ గర్భిణులను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ డి. సురేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని వైద్యశాఖ కార్యాలయంలో గురువారం దొనకొండ, కురిచేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జనవరి నుంచి మే వరకు సంబంధించిన మాతృమరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులకు సకాలంలో సేవలను అందించాలని చెప్పారు. సమతుల ఆహారం, ఐరన్ అధికంగా ఉన్న ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ప్రతిరోజు తీసుకునే వారికి ఏఎన్ఎంలు అవగాహన కల్పించడంతో పాటు పర్యవేక్షించేలా విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం జరిగేలా చూడాలని, అన్ని వసతులు ఉన్న ఎంసీహెచ్ ఆస్పత్రి ఒంగోలుకు రెఫర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జీజీహెచ్ ప్రసూతి విభాగం డాక్టర్ సంధ్యారాణి, వైద్యాధికారులు పెంచల ప్రసన్న, నీరజ, శారద, కళ్యాణి, ఉషాబాల, పద్మజ, సుజన, సునీత, సుగుణమ్మ, మాస్ మీడియా అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


కందువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే స్వామి

టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ వార్డు సభ్యుడు

● ఎమ్మెల్యే స్వామి సమక్షంలో చేరిక

సింగరాయకొండ, మే 9 : మండలంలోని ఊళ్లపాలెం పంచాయతీ పరిధిలోని బేసిన్‌పల్లెపాలెం వైసీపీ వార్డు సభ్యుడు నాయుడు నాగరాజు, మరో 10 కుటుంబాల వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి సమక్షంలో వారు తెలుగుదేశంలో చేరారు. పార్టీలో చేరిన వారిలో తంబు రాజశేఖర్, వెంకటేశ్వర్లు పలు కుటుంబాల వారు ఉన్నారు. వారికి కండువాలు కప్పి సాదరంగా స్వామి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కానాల బాలాజీ, నాయుడు జనార్దన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

నేడు అక్షయ తృతీయ సందర్భంగా దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో పి. కృష్ణవేణి తెలిపారు. మూలవిరాట్ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందన అలంకరణలో దర్శనమిస్తారని, లక్షతులసి దళ పూజను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

నేడు పోతుల గృహం వద్ద టీడీపీ సమావేశం

టంగుటూరు, మే 9 : టంగుటూరులోని మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు గృహం వద్ద ఈనెల 10న కొండపి నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు పోతుల నరసింహారావు గురువారం తెలిపారు. ఉదయం 9గంటలకు పోతుల రామారావు అధ్యక్షతన సమావేశం ప్రారంభమతుందన్నారు. సమావేశంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొంటారన్నారు. కొండపి నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని నరసింహారావు కోరారు.

అవినీతి పాలనకు చరమగీతం పాడాలి

- టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

తాళ్లూరు, మే 9: రాష్ట్రంలో అవినీతి పాలనకు చరమగీతం పాడాలని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గురువారం ఆమె తాళ్లూరు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలన అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలతో సాగిందని ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో మండలంలో బొద్దికూరపాడు నుంచి తాళ్లూరు వరకు దాదాపు తొమ్మిది గ్రామాల్లో పర్యటించారు. నియోజకవర్గంలో మొదటిసారిగా మహిళా అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి పోటీలో ఉండటంతో మహిళలు ఆకర్షితులయ్యారు. వెలుగువారిపాలెంలో జరిగిన ప్రచారం సైకో పోవాలి- సైకిల్ రావాలి అన్న డీజే సాంగ్‌కు మహిళలు టీడీపీ కం డువాలు ఊపుతూ ఉర్రూతలూగించారు.

ముసి, పాలేరుకు కృష్ణాజలాలు తీసుకొస్తాం

తాగు-సాగునీటి వసతులు కల్పిస్తాం

ప్రచారంలో ఎమ్మెల్యే స్వామి

కుంటుపడిన అభివృద్ధి కొనసాగింపునకు హామీ


చినవెంకన్నపాలెంలో స్వామికి గ్రామ సమస్యలు వివరిస్తున్న గ్రామ మాజీ సర్పంచ్ పోటు శ్రీనివాసరావు

కొండపి, మే 9: నియోజకవర్గంలో ప్రధాన సాగునీటి, తాగునీటి వనరులైన ముసి, పాలేరులకు కృష్ణా జలాలు తీసువచ్చే బాధ్యత తనదని కొండపి ఎమ్మెల్యే, కూటమి బలపరుస్తున్న టీడీపీ కొండపి నియోజకవర్గ అభ్యర్థి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి హామీనిచ్చారు. గురువారం మండలంలోని కె.ఉప్పలపాడు, చినవెంకన్నపాలెం, వెన్నూరు, కట్టుబడివారిపాలెం, చోడవరం, ముప్పవరం, గోగినేనివారిపాలెం, మిట్టపాలెం, పెరిదేపి, కట్టావారిపాలెం, కొండపిలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి మాట్లాడుతూ కె.ఉప్పలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీల్లో మిగిలిపోయిన సీసీ రోడ్లు, సైడు కాల్వలు నిర్మాస్తామని ఆయన హామీనిచ్చారు. చినవెంకన్నపాలెంలోని ఎస్సీ, బీసీ, పేద ఓసీలకు ఇళ్లస్థలాలు, ఇళ్లు అధికారంలోకి రాగానే మంజూరు చేస్తానని తెలిపారు. వెన్నూరులోని రెండు చెరువులకు ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని నింపేందుకు కృషి చేస్తామని అన్నారు. ముప్పవరం గ్రామంలో ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం ముసికి కృష్ణానీరు తీసుకువచ్చి సాగునీటి వసతి కల్పిస్తామన్నారు. అదేవిధంగా అవసరమైన చోట్ల ముసిపై చెక్‌డ్యాంలు నిర్మిస్తామని స్వామి హామీనిచ్చారు. ఈసందర్భంగా పలు గ్రామాల్లో ప్రజలు రామతీర్థం నీరు గ్రామాల్లోకి రావడం లేదని, టీడీపీ ప్రభుత్వం అధికారం కోల్పోయాక తాగునీటికి ఇబ్బందులు అన్ని గ్రామాల్లో ఏర్పడ్డాయని స్వామి దృష్టికి తీసుకువచ్చారు. వైసీపీ కక్షపూరితంగా వ్యవహరించి టీడీపీ హయంలో నిర్మించిన తాగునీటిని అందించిన రామతీర్థం పథకం నుంచి సక్రమంగా తాగునీరు అందించలేకపోయిందని విమర్శించారు. మరో రెండు నెలల్లో టీడీపీ అధికారంలోకి రాగానే తాగునీటి వసతిని పునరుద్ధరిస్తామన్నారు. ముసి తీరంలోని గ్రామాలలో ప్రజలు మెరకలు తోలుకోవడానికి ఇసుక లేకుండా వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందని, ఆ పార్టీ నాయకులు ఇసుకను అమ్ముకుని కోట్లు స్వాహా చేశారని విమర్శించారు. మహిళలకు టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయల సాయం అందిస్తామని అన్నారు. కొండపి నియోజకవర్గంలో పెద్దాయన దివంగత మంత్రి దామచర్ల ఆంజనేయులు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ఆయన తర్వాత తానే టీడీపీ పార్టీ అండదండలతో, సీఎం చంద్రబాబు సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేశానని స్వామి చెప్పారు. తిరిగి టీడీపీ అధికారంలోకి వస్తేనే నల్లచట్టం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి రైతుల ప్రయోజనాలు కాపాడుకోవచ్చని సూచించారు. కొండపి ఎస్సీ కాలనీలో అసంపూర్తిగా ఆగిపోయిన మినీ కల్యాణ మండపం, క్రీడా మైదానం పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా నియోజవకవర్గ కేంద్రమైన కొండపికి పట్టణ వసతులు కల్పిస్తామని స్వామి హామీనిచ్చారు.


వెన్నూరులో స్వాగతం పలుకుతున్న మహిళలు

స్వామికి అఖండ స్వాగతం

స్వామికి ప్రచారం సందర్భంగా అన్ని గ్రామాల్లో భారీ స్వాగతం పలికారు. చినవెంకన్నపాలెం గ్రామంలో మాజీ సర్పంచ్ పోటు శ్రీనివాసరావు, ప్రస్తుత సర్పంచ్ మధురవాణి, ఉపసర్పంచ్ కట్టా ప్రసన్న, పోటు రమణయ్య, పోటు రవీంద్రల ఆధ్వర్యంలో స్వామికి భారీ స్వాగతం పలికారు. వెన్నూరు గ్రామంలో మహిళలు హారతులిచ్చి, పూలు చల్లి స్వాగతం పలికారు.

కె.ఉప్పలపాడులో వైసీపీ నుంచి చేరిక

కె.ఉప్పలపాడు గ్రామానికి చెందిన వైసీపీ సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ దావులూరి జోషి గౌతమ్‌తోపాటు పెరికా నవీన్, పెరిక విజయ్ మరో పది కుటుంబాలు స్వామి సమక్షంలో పార్టీలో చేరాయి. ప్రచార కార్యక్రమంలో కొండపి మాజీ ఎమ్మెల్యే గుండపనేని అచ్యుత్‌కుమార్, పార్టీ ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రామయ్య చౌదరి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాలకోటయ్య జనసేన కొండపి మండల అధ్యక్షుడు వై. విశ్వం, పోకూరి శ్రీనివాసరావు,కొర్రపాటి వసంతరాయుడు, కొమ్మాలపాటి రాఘవ, రావిపాటి బాలకృష్ణ, జీఆర్‌కేహెచ్ ప్రసాద్, దామా మురళి, దామా శ్రీహరి, బత్తుల నారాయణస్వామి, చింతల వెంకటరావు, కొమ్మాలపాటి లక్ష్మీనర్సు, బొద్దులూరి మోహన్, రావిపాటి వెంకటరావు, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, బూదవాటి సోమయ్య, నన్నూరి సుబ్బరామయ్య, మానికొండ వెంకటేశ్వర్లు, రావెళ్ల రఘునాథ్‌బాబు, తెలుగు మహిళా విభాగం మండల అధ్యక్ష, కార్యదర్శులు బొద్దులూరి లక్ష్మీప్రసన్న, ఈదర ప్రశాంతి, మాజీ ఎంపీపీ దేపూరి రత్తమ్మ పాల్గొన్నారు.


గడియార స్తంభం సెంటర్‌లో ఎదురెదురు పడిన రెండు పార్టీల వాహనాలు

ఎన్నికల వేళ ఆందోళన

● ఎదురుపడుతున్న పార్టీల వాహనాలు
● ఏం జరుగుతుందోనన్న భయం
● మరింత నిఘా అవసరమంటున్న ప్రజలు

చీరాలటౌన్, మే 9 : అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ పట్టణంలో రోజురోజుకూ రాజకీయ వేడి కాక రేపుతోంది. గురువారం ఉదయం వేటపాలెం మండల పరిధిలోని కఠారిపాలెంలో ఓ వ్యక్తి వద్ద నుంచి రూ.23 లక్షలు నగదు పోలీసులకు పట్టుబడగా దానిపై ఆరోపణలు ఎదుర్కొన్న అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ జిల్లా ఎన్నికల పరిశీలకులు పరిమళసింగ్, పోలీస్ పరిశీలకులు అయ్యప్పన్‌ను కలిసి రాతపూర్వకంగా చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ అధికార పార్టీ తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పెద్ద ఎత్తున చర్చ నడిచింది. ఇదివుంటే రాత్రి సుమారు ఏడు గంటల సమయంలో టీడీపీ నాయకులు గరటయ్య, పాలేటి రామారావు గడియార స్తంభం కూడలిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. దీంతో సాయంత్రం నుంచే పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు కార్యకర్తలు కూడిలికి చేరుకున్నారు. అయితే అదే సమయంలో గతకొంత కాలంగా నడుస్తున్న వైసీపీ చైతన్య యాత్ర గడియార స్తంభానికి చేరుకుంది. ఈక్రమంలో కొద్దిసేపు రెండు పార్టీలకు చెందిన వాహనాలు, మైక్‌లతో ఎదురెదురు పడ్డాయి. దీంతో కాస్తంత కవ్వింపు వాతావరణం కనిపించింది. అయితే అప్పటికే అలర్ట్ అయిన పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అయితే చిన్నగా అక్కడి నుంచి వైసీపీ వాహనం వెళ్లిపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పోలింగ్ సమయం సమీపిస్తుండడంతో ఇలాంటి ఆందోళనకర ఘటనలు జరుగకుండా యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.


దేశాయిపేటలో నాయకులు, కార్యకర్తలతో కొండయ్య

ఆదరించండి.. అండగా ఉండి.. అభివృద్ధి చేస్తా

టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య

వేటపాలెం(చీరాల), మే 9 : ఆదరించండి.. అండగా ఉండి అభివృద్ధి చేస్తానని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. నాయకులు, కార్యకర్తలు ఎండను సైతం లెక్కచేయకుండా ప్రచారపర్వంలో పాల్గొన్నారు. వెళ్లిన ప్రతిచోటా ఆ ప్రాంత ప్రజానీకం కొండయ్యకు బ్రహ్మరథం పట్టారు. దేశాయిపేటలో ఓ చోట పార్టీ శ్రేణులు, అభిమానులు మద్దులూరి మాలకొండయ్య, ఎమ్మెల్యే అని రాసిన ప్లకార్డును అందించారు. మీరే మాకు కాబోయే ఎమ్మెల్యే అంటూ నినాదాలు చేశారు. అనంతరం పందిళ్లపల్లిలో రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోలో కూటమి శ్రే ణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆయా సందర్భాల్లో కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. ప్రతి ఒక్కరూ జగన్‌రెడ్డిని గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కొండయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు గొడుగుల గంగరాజు, డాక్టర్ సజ్జా హేమలత, సిద్ధి బుచ్చేశ్వరరావు, సూరగాని లక్ష్మి, మువ్వల వెంకటరమణారావు, దుర్గాప్రసాద్, గొల్లపోలు కృష్ణ, పల్లపోను శీను, బాలచంద్ర, ఎంఆర్‌ఎఫ్ రమేష్ టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు, బూత్ కన్వీనర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వేములకోట గ్రామ చెరువు తూముకు గండి

● స్పందించని అధికారులు ● మరమ్మతు చేసుకున్న రైతులు

మార్కాపురం రూరల్, మే 9: ఇటీవల కురిసిన భారీ వర్షానికి మండలంలోని వేములకోట గ్రామచెరువుకు వరద నీరు వచ్చి చేరింది. చెరువుకు నీరు చేరడంతో తూముకు గండిపడి చెరువులోని వరద నీరు వృథాగా పోతుంది. గమనించిన రైతులు సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు సమస్యను తెలియజేశారు. అయినా వారు సరిగా స్పందించలేదు. దీంతో స్వయంగా రైతులే గండిపడిన చెరువు తూముకు మరమ్మతులు చేసుకున్నారు. వేసవికాలం కావడంతో పశువులకు తాగడానికైనా ఈ భారీ వర్షం వలన కొంతమేర నీరు చెరువుకు చేరిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన


బాపూజీ కాలనీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

ఎమ్మెల్యే స్వామి ఆరోపణ

టంగుటూరు, మే 9 : ముఖ్యమంత్రి జగన్ సారథ్యంలో రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరంజనేయస్వామి ఆరోపించారు. గురువారం మండలంలోని టంగుటూరు పంచాయతీ పరిధిలోగల బాపూజీకాలనీ, రావివారిపాలెంలో టీడీపీ ఆధ్వర్యాన ఎన్నికల ప్రచారం జరిగింది. ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమ పథకాల అమలు పేరుతో వైసీపీ నాయకులు దోపిడీకి పాల్పడ్డారని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధ్యమన్నారు. పేదల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు ఓట్లు వేసిన పాపానికి వారిని నానా అవస్థల పాలుచేశారని విమర్శించారు. అభివృద్ధి పేరుతో పేదలపై అధిక భారాలు మోపారని, నాడు నేడు పేరుతో పాఠశాలల అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి తన 5ఏళ్ల పదవీకాలంలో ఒక గ్రామాన్ని కూడా సంపూర్ణంగా అభివృద్ధి చేయలేదన్నారు. ప్రజలకు సరైన తాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థ లేక జనం నానా రకరకాల అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా మంత్రిగా పని చేసిన డాక్టర్ ఆదిమూలపు సురేష్ తన సొంత నియోజకవర్గం ఎర్రగొండపాలెంకు చేసింది ఏమీ లేదని, ఒక్క అవకాశం ఇస్తే కొండపిని అభివృద్ధి చేస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ పరిపాలనా కాలంలో రైతులకు రైతు భరోసా సకాలంలో అందలేదని, రైతుల భూములు తన సొంతం అన్నట్లుగా ముఖ్యమంత్రి రైతుల పాస్‌బుక్‌లపై ముఖ్యమంత్రి ఫొటో ఎందుకని స్వామి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఆవిధంగా చేయడం వలన రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి టీడీపీకే సాధ్యమని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీడీపీ అధికారం చేపట్టగానే కొండపి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. వలస పక్షులను ఎన్నికల ద్వారా తరిమి కొట్టాలని, టీడీపీ అభ్యర్థులైన నన్ను, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే స్వామి కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కామని విజయకుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎండ మండుతున్నా మందు కోసం క్యూ


తిమ్మనపాలెంలో మద్యం షాపు వద్ద మధ్యాహ్న సమయంలో బారులు తీరిన మందుబాబులు

మేదరమెట్ల, మే 9 : ఎండల తీవ్రత అధికంగా ఉంది.. పని ఉంటే తప్ప బయటకు రావద్దు... బయటకు వచ్చేటప్పుడు తలకు వస్త్రం కట్టుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ నిత్యం మొత్తుకుంటోంది. ఆ వేమీ మందుబాబులకు పట్టడం లేదు. మిట్టమధ్యాహ్నం 42 డిగ్రీల ఎండలో మద్యం కోసం బారులు తీరారు. గురువారం తిమ్మనపాలెంలోని ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద మద్యం ప్రియులు ఎంతో క్రమశిక్షణతో క్యూలో నిల్చున్నారు. ఎన్నికల కమిషన్ కొత్తగా పెట్టిన నిబంధనతో మధాహ్నానికే షాపులు మూత పడుతుండడంతో మందుదొరకదనే ఆత్రుతతో ఎండ మండుతున్నా మందు కోసం నిల్చున్నారు. గత సంవత్సరం ఈ తేదీన ఎంత మద్యం అమ్మారో అంతే మందు అమ్మాలని ఎన్నికల కమిషన్ చెప్పడంతో మందు బాబులకు కష్టాలు మొదలయ్యాయి. ఎన్నికల సీజన్ అయినా రాజకీయ పార్టీలు తగినంత మద్యంను సరఫరా చేయకపోవడంతో మందు బాబుల ఆశలు గల్లంతయ్యాయి. షాపులలో ఒకరికి ఒక్కో బాటిల్‌నే ఇస్తున్నారు. దీంతో పనులు మానుకొని క్యూలో ఉంటున్నామని మద్యం ప్రియులు వాపోతున్నారు. రాజకీయ పార్టీల నాయకులు కూడా మద్యం అడిగిన వారికి డబ్బులు ఇచ్చి వెళ్లి తెచ్చుకోండి అని చెబుతున్నారే కాని చాలా చోట్ల సరఫర చేయలేకపోతున్నారు. పెద్ద నాయకులు సభలకు మాత్రం సరఫరా చేస్తున్నారు.

టీడీపీకే మాలల మద్దతు

జగన్ పాలనలో తీరని నష్టం


మాట్లాడుతున్న మాలమహానాడు నేతలు

అద్దంకి, మే 9 : మాలల సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతికి తోడ్పడే తెలుగుదేశం పార్టీకే మాలల మద్దతు ఉంటుందని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మతోటి పౌల్ అన్నారు. గురువారం పోతురాజు గండిలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నేతలు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో మాలలకు ఎన్నడూ జరగని నష్టం జగన్ పాలనలో జరిగిందన్నారు. ప్రజా సమస్యలపై, అవినీతి, అక్రమాలపై ప్రశ్నించిన మాలలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు పాల్పడ్డారన్నారు. వైసీపీ అంతమే మాలల పంతంగా ఈ ఎన్నికలో పనిచేసి జగన్‌కు బుద్ధి చెప్తామన్నారు. మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మతోటి పౌల్‌తో పాటు నేతలు జంగా కృష్ణ, కాంపూడి మైనర్‌బాబు, బొందలపాటి రాజేష్, పిడతల అంకారావు పాల్గొన్నారు.

దళితులు స్వేచ్ఛగా జీవించే హక్కును కోల్పోయారు

చినగంజాం, మే 9 : వైసీపీ ప్రభుత్వ పాలనలో దళితులుస్వేచ్ఛగా జీవించే హక్కును కోల్పోయారని దళిత మహాసభ జిల్లా అధ్యక్షుడు పలతోటి ఆంజనేయప్రసాద్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ కాలనీలలో రాష్ట్ర దళిత మహాసభ నాయకులు గురువారం పర్యటించారు. టీడీపీ కూటమి అసెంబ్లీ అభ్యర్థి ఏలూరి సాంబశివరావు, పార్లమెంట్ అభ్యర్థి టి.కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. దళితుల సంక్షేమ పథకాలతో అభివృద్ధి చెందాలంటే మరలా టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోనికి తెచ్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో దళిత మహాసభ చిన గంజాం, కారంచేడు మండలాల అధ్యక్షుడు మెలతోటి జయప్రకాష్, జొన్నలగడ్డ బుజ్జి పాల్గొన్నారు.

దళిత ద్రోహి జగన్‌రెడ్డి

పర్చూరు, మే 9 : దళిత ద్రోహి జగన్‌రెడ్డి అని, దళితుల ఓట్లతో గద్దెనెక్కి వారిపైనే దాడులు చేస్తూ, కపట ప్రేమ చూపిస్తున్నారని అంటరానితనం నిర్మూలన పోరాట సమితి (ఏఎన్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చార్వాక అన్నారు. గురువారం అంబేడ్కర్ భవన్‌లో మాలమహాసభ, దళిత అంబేడ్కర్ యువజన సంఘాల అధ్వర్యంలో టీడీపీకి మద్దతుగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చార్వాక మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగాయన్నారు. దళిత సంఘాలన్నీ ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయ ప్రసాద్, దళిత పాస్టర్ల ఫెలోషిప్ అధ్యక్షుడు జోగి ప్రసంగి, అంబేడ్కర్ సేవాసంఘం నాయకులు నలిగిల కిషోర్ బాబు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి

» టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర
» పలువురు పార్టీలో చేరిక

పామూరు, మే 9: వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ప్రజానీకానికి భవిషత్తును నిర్ధే శించుకొనే తరుణం ఆసన్నమైందని చెప్పారు. రాష్ట్ర ప్ర యోజనాలకోసం టీడీపీ కూటమి అభ్యర్థులను ఎన్నుకోవా ల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మండలంలోని రా విగుంటపల్లి గ్రామంలో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో 22 కుటుంబాలు అధికార వైసీపీని వీడి డా క్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా జ నసేన అధినేత పవన్‌కల్యాణ్ ముందుకు వచ్చి ఎలాంటి రాజకీయ షరతులు లేకుండా చంద్రబా బు నాయకత్వంలో ఎన్డీయే కూటమిలో చేరడం అభినందనీయమన్నారు. టీడీపీ లో చేరిన వారిలో ఎండ్లూరి చిన్ని, ఏసుర త్నం, పెద కాశయ్య, ప్రకాష్, ఎబినేజర్, రాంబాబు, భాస్కర్, ప్రసాదరావు, వినుకొండ అలుగ్జాండర్, తదితరులు ఉన్నా రు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్య క్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎం పీపీ పువ్వాడి తిరుపతమ్మ, తెలుగురైతు ఒంగోలు పార్ల మెంట్ అధ్యక్షుడు ఏలూరి వెంకటేశ్వర్లు, కంచర్ల శ్రీనివాసులు, సర్పంచ్ పువ్వాడి జయమ్మ పాల్గొన్నారు. కాగా పామూరు పట్టణానికి చెందిన కాపు సం ఘం నాయకులు పసుపులేటి సుబ్బయ్యనాయుడు, ప్రభా వతి దంపతులు, బుక్కాపురం గ్రామానికి చెందిన గోసు వెంకట శ్రీనివాసులు గురువారం కనిగిరిలో ఉగ్ర సమక్షం లో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో మా జీ సింగిల్‌విండో అధ్యక్షుడు భైరెడ్డి జయరామిరెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

దర్శి వైసీపీలో కలకలం



బూచేపల్లి సతీమణి వ్యాఖ్యలతో నేతల వెనుకడుగు

ఓటమి భయంతో ఓటు రేటు పెంచిన అధికారపార్టీ

ఆంధ్రజ్యోతి, ఒంగోలు :

దర్శి వైసీపీలో కలకలం ఆరంభమైంది. ఆలస్యంగా రంగంలోకి వచ్చినా టీడీపీ కూటమి అభ్యర్థి దూసుకుపోవటం టీడీపీ, జనసేన, బీజేపీలో సమష్టిగా పనిచేయటం అందుకు ఒక కారణమైతే.. మరోవైపు వైసీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సతీమణి ఒక కార్యకర్తతో అన్న మాటలు వైరలై ఆ పార్టీ నేతల్లో కలకలం రేపాయి. దీంతో ఓటమి భయం పెరిగి కాబోలు ఓటు రేటు అమాంతం వైసీపీ నేతలు పెంచేశారు.

నాయకులపై నందిని వ్యాఖ్యలు

వైసీపీ అభ్యర్థి సతీమణి నందిని దర్శి మండలంలోని తూర్పువీరాయపాలేనికి చెందిన రవి అనే కార్యకర్తతో ఫోన్‌లో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. అందులో నందిని మాట్లాడుతూ 'రవి.. నేను చెబుతున్నాను. మహేషో, దుర్గారెడ్డో, కుమ్మిత అంజిరెడ్డినో నమ్మి అయితే మేము ఎలక్షన్ చేయటం లేదు. నేను నీకు చెబుతున్నా గుర్తుపెట్టుకో నేనుగానీ, సార్‌గానీ(బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి), పెద్దామగానీ(బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తల్లి జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ) దర్శి నాయకులను వెంటబెట్టుకొని ఎలక్షన్ చేయటం లేదు. మేము 2014లో దెబ్బతిన్నది ఎక్కడో కూడా మాకు తెలుసు. అందుకని వాళ్లని నమ్మి మేము ఎలక్షన్ చేయటం లేదు. 20 ఏళ్లుగా ఉన్నారు.. కాబట్టి పెద్ద తలకాయలు పెద్ద తరహాగా ఉన్నారు. కాబట్టి వాళ్లను అలా అడ్డుపెట్టాం. అది గుర్తు పెట్టుకోండి. అని నందినీ రవితో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యల ఆడియో వైరల్ అవుతుంది.

పోలింగ్ తేదీ దగ్గర పడిన సమయంలో ఆమె అన్న మాటల ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావటం వైసీపీలో కలకలానికి కారణమైంది. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటరెడ్డి అలియాస్ మహేష్, వైస్ ఎంపీపీ దుర్గారెడ్డి, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్ అంజిరెడ్డిలను ఉద్దేశించి ఆమె ఈ మాటలు అన్నట్లు అర్థమవుతోంది. అంతేకాక ఎన్నికల తర్వాత ఎవరిని ఎక్కడ పెట్టాలో అక్కడే పెడతామనే తరహాలో ఆమె చేసిన మాటలు నియోజకవర్గంలో కలకలం రేపాయి. ప్రత్యేకించి గ్రూపులుగా విడిపోయినా ప్రస్తుతం పార్టీ పరమైన మద్దతు ఇచ్చేందుకు శివప్రసాద్‌రెడ్డి పక్కన తిరుగుతున్న నాయకులు ఈ వ్యాఖ్యలతో మరింత కలవర పడుతున్నారు. నియోజకవర్గ వైసీపీ శ్రేణులు, ముఖ్య నాయకుల్లో ఇదే అంశం చర్చనీయాంశమైంది. పరిస్థితి చక్కదిద్దుకునేందుకు గురువారం ఉదయం అభ్యర్థి శివప్రసాద్‌రెడ్డి కొందరు నాయకులతో మంతనాలు జరిపినట్లు ప్రచారం జరుగుతుంది. మరోవైపు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి నుంచి సరైన ఆర్థిక సహాయం అందలేదన్న అంశం నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఇటు చూస్తే టీడీపీ, జనసేన, బీజేపీల వారు ఐక్యంగా ముందుకు సాగుతున్నారు. టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ కావటం అందునా మహిళ కావటం అన్నింటికీ మించి చొరవగా ప్రజల్లోకి చొచ్చుకొని పోవటంతో ఆమె పట్ల ఆదరణ పెరిగింది. మహిళలు అయితే మరింత చొరవగా గ్రామాల్లో బయలకు వచ్చి మరీ మద్దతు తెలుపుతున్నారు. ఇక మండలాలు, గ్రామాల వారీ పార్టీ నాయకులను కలుపుకుపోవటంతో ఎన్నికల నిర్వహణ వ్యవహారంలో టీడీపీ, జనసేన నాయకత్వం ఎక్కడా రాజీ పడటంలేదు. అవసరమైన అన్నీ సౌకర్యాలు కల్పించటంలో ధీటుగా ముందుకు పోతున్నారు. గురువారం సాయంత్రం ఒక్కసారిగా వైసీపీ నాయకులు ఓటుకు రూ.3వేలు ప్రకారం డబ్బు పంపిణీకి శ్రీకారం పలికారు. నియోజకవర్గం మొత్తం రమారమీ 2లక్షల ఓట్లకు డబ్బులు పంపిణీ చేస్తే రూ.60 కోట్లు వరకు అందుకే వెచ్చించాల్సిన పరిస్థితి ఉంటుంది. తాజా పరిస్థితులు, గాలి మారిన సంకేతాలతో కాబోలు వైసీపీ నాయకలు ప్రలోభాలకు తెగబడుతున్నారనే ప్రచారం ప్రారంభ మైంది. టీడీపీ కూటమి శ్రేణులు కూడా ఏ విషయంలోనూ తగ్గకుండా ముందడుగు వేస్తుండటంతో దర్శి రాజకీయం మరింత రసవత్తరంలో పడింది. ఇటీవల రెండు సందర్భాల్లో వైసీపీ కిందిస్థాయి నాయకులు ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో కొట్లాటకు దిగటం ఆ పార్టీకి కిందిస్థాయి నేతల్లో ఉన్న అనైక్యతను తెలియజేస్తున్నాయి.

నిస్వార్థంతో సేవ చేస్తా..


మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

కాపుల ఆత్మీయసభలో ఎరిక్షన్‌బాబు

పెద్ద దోర్నాల, మే 9 : నిస్వార్థంతో సేవ చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని ఎర్రగొండపాలెం టీడీపీ కూటమి అభ్యర్థి ఎరిక్షన్‌బాబు చెప్పారు. స్థానిక లహరి ఫంక్షన్‌హాలులో గురువారం కాపుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ తన మూడేళ్ల పోరాటానికి నియోజకవర్గ ప్రజలు మంచి ఫలితాన్ని ఇవ్వనున్నట్లు చెప్పారు. అందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధికి తన వంతు శక్తి వంచన లేకుండా శ్రమిస్తానన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందుల నుంచి బయటపడే మంచిరోజులు రానున్నాయని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టాక వెలిగొండ పూర్తికి చర్యలు చేపడతామన్నారు. మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటిస్తారని తద్వారా నిరుద్యోగం, వలసలు తగ్గుతాయని చెప్పారు. మేనిఫెస్టో ప్రకారం సంక్షేమం, మరోవైపు అభివృద్ధి నిరంతరంగా కొనసాగుతాయన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఐటీడీఏను బలోపేతం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పెద్ద బొమ్మలాపురం గ్రామానికి చెందిన పది కుటుంబాలు ఎరిక్షన్‌బాబు సమక్షంలో జనసేనలో చేరాయి. తొలుత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఏర్వ మల్లికార్జున రెడ్డి, నాయకులు షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, దేసు నాగేంద్రబాబు, చంటి, షేక్ సమ్మద్ బాష, ఎలకపాటి చెంచయ్య, చల్లా వెంకటేశ్వర్లు, షేక్ ఇస్మాయిల్, బాష, కే శ్రీనివాసులు, నాగెళ్ల సత్యనారాయణ, కే సుబ్బారెడ్డి, షేక్ మంజూర్‌బాష, బీజేపీ మండల అధ్యక్షుడు గండి వీరారెడ్డి, జనసేన అధ్యక్షులు మురళీ, నాయకులు గుర్రాల ప్రసాద్, పండు, వేమా దాసయ్య పాల్గొన్నారు.

విదేశాల్లో లక్ష ఉద్యోగాలు కల్పిస్తాం

టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం సభ్యుడు రఫీ

ఆ పార్టీ సీనియర్ నేత హుస్సేన్‌పీరాకు సన్మానం

కంభం, మే 9 : టీడీపీ అధికారంలోకి రాగానే ఇక్కడి యువతకు వచ్చే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం సభ్యుడు రఫీ హామీ ఇచ్చారు. అర్బన్ కాలనీలో నివసిస్తున్న టీడీపీ సీనియర్ నేత హుస్సేన్‌పీరాను గురువారం ఘనంగా రఫీ సన్మానించారు. హుస్సేన్‌పీరా పార్టీ ఆవిర్భావం నుంచి విశేష సేవలందించారు. 30 ఏళ్లుగా టీడీపీ లోగోలు, ఎన్‌టీఆర్, చంద్రబాబు బొమ్మలను తయారు చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు బహూకరించే వాడు. చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నాడని కొనియాడారు. తాను గల్ఫ్ దేశాల నుంచి 15 రోజుల క్రితం సొంతూరైన కంభానికి వచ్చి టీడీపీ గిద్దలూరు, మార్కాపురం అభ్యర్థులు అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు.


హుస్సేన్‌పీరాను సన్మానిస్తున్న ఎన్ఆర్ఐ రఫీ


గిద్దలూరులోని రాచర్ల గేటు సమీపంలోని ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద బారులుదీరిన మందుబాబులు

ప్రకాశం
జిల్లా వార్తలు
శుక్రవారం 10 మే 2024

జన కేతనం

మాగుంట, గొట్టిపాటి కలిసి పనిచేస్తున్నారంటే

అభివృద్ధి పరుగులే

టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీనివాసులరెడ్డి

చంద్రబాబును సీఎంనే చేసే బాధ్యత మీది..

దర్శిని అభివృద్ధి చేసే బాధ్యత నాది..

టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ లక్ష్మి

తాళ్లూరు, మే 9 : ప్రస్తుత ఎన్నికల్లో మాగుంట, గొట్టిపాటి కుటుంబాలు కలిసి పనిచేస్తున్నాయంటే అభివృద్ధి పరుగులు తీస్తుందని ఒంగోలు ఎంపీ టీడీపీ కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాగుంటతోపాటు దర్శి నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిలు బొద్దికూరపాడు, వెలుగువారిపాలెం, రెడ్డి నగర్, అయ్యలపాలెం, నాగంబొట్లపాలెం, తూర్పుగంగవరం, మాధవరం, కొత్తపాలెం, తాళ్లూరు గ్రామాల్లో గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే తాళ్లూరు ప్రాంత ప్రజలు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మొగిలిగుండాల రిజర్వాయర్ నిర్మాణపనులు గొట్టిపాటి లక్ష్మి పూర్తి చేయిస్తారని, అందుకు తమ సహకారం ఉంటుందని చెప్పారు. అలాగే నడికుడి-శ్రీకాహస్తి రైల్వేమార్గాన్ని త్వరితగతిన పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో పయనించాలంటే కూటమిని గెలిపించాలని కోరారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబును సీఎంనే చేసే బాధ్యత మీది-దర్శినియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని చెప్పారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్యాయాలు, అక్రమాలు జరిగి, ప్రజాస్వామ్యం దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా ఇదేమని ప్రశ్నిస్తే దాడులు చేయడం పరిపాటైందన్నారు. నియోజకవర్గానికి తాను వచ్చిన నాటి నుంచి ఎండను లెక్క చేయక తన వెంట నడుస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. మీరు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లేసి మాగుంట, తనను గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గోరంట్ల రవికుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి, టీడీపీ నేత ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మాగుంట చందనారెడ్డి, బొద్దికూరపాడు నేతలు పొలంరెడ్డి రమణారెడ్డి, బూచిరాజు బాలశంకరరావు, శ్రీను, ఆర్.వెంకట్రావు, వెలుగువారిపాలెం నేతలు శాగం కొండారెడ్డి, గోవిందరెడ్డి, వీ రనాగిరెడ్డి, చెన్నారపు నాగేశ్వరరావు, నాగంబొట్లపాలెం నేతలు పాశం సూరిబాబు, పి.రమేష్‌బాబు, వేడికోల లక్ష్మిరెడ్డి, యాతం శ్రీనివాసరెడ్డి, తూర్పుగంగవరం నేతలు రామలక్ష్మయ్య, చందన, ఇమ్మానియేల్, జాన్‌సామ్యేల్, మాధవరం నేతలు నుసుం వెంకటేశ్వరెడ్డి, సోము శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, పాలెపోగు దాసు, నన్నయ్య, తాళ్లూరు నేతలు ఐ.వి.రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, అనపర్తి సుబ్బారావు, నాదెండ్ల శ్రీను, మెలికా అంజమ్మ పాల్గొన్నారు.


తూర్పుగంగవరంలో ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థులు మాగుంట, గొట్టిపాటి


గొట్టిపాటి లక్ష్మి ప్రచారంలోఅధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు

ఎన్నికల సిబ్బందికి రెమ్యూనరేషన్ ఖరారు

ఒంగోలు(విద్య), మే 9 : ఎన్నికల విధులకు నియమితులైన అధికారులు, సిబ్బంది రెమ్యూనరేషన్ ఖరారు చేస్తూ జిల్లా ఎన్నికల అధికారైన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు రోజుకు రూ.350 చొప్పున ఆరు రోజులకు రూ.2100 చెల్లిస్తారు. పోలింగ్ ఆఫీసర్లు 1, 2, 3, 4కు రోజుకు రూ.250 చొప్పున మూడు రోజులకు ఒక్కొక్కరికి రూ.750 చెల్లిస్తారు. మైక్రో అబ్జర్వర్‌కు ఏకమొత్తంగా వెయ్యిరూపాయలు చెల్లిస్తారు. సిబ్బంది, అధికారులకు భోజనం, అల్పాహారం సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ఏర్పాటు చేస్తారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బంది పారితోషికం లంచ్ ప్యాక్‌కు సంబంధించి విధులను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ విధులకు హాజరైన వారికి కూడా పైన పేర్కొన్న రేట్ల ప్రకారం పారితోషికం చెల్లిస్తారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించిన వారికి సంబంధిత సెక్టోరల్ అధికారుల ద్వారా చెల్లిస్తామని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎన్నికల సిబ్బందికి మెనూ ఇదీ



ఒంగోలు(విద్య), మే 9 : ఈనెల 13న జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ విధులకు నియమించిన సిబ్బందికి ఈనెల 12, 13 తేదీల్లో ఇవ్వాల్సిన మెనూను ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు. 12వ తేదీ సాయంత్రానికి ఎన్నికల సామగ్రితో సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారు. పోలింగ్ కేంద్రాలకు రాగానే వారికి బొండాలు, గారెలు అల్పాహారం, మజ్జిగ లేదా టీ ఇవ్వాలి. రాత్రి 7.30 గంటలకు చపాతి/రోటి, అన్నం, ఆకుకూరపప్పు, రోటి పచ్చడి, టమటా ఆలుకూర, రసం, పెరుగు, వడియాలు, అరటి పండు ఇవ్వాలి. పోలింగ్ రోజైన 13వ తేదీ ఉదయం 4.30 గంటలకు టీ, ఐదు గంటలకు వేడిఇడ్లి, గారె, రెండు చట్నీలు ఇవ్వాలి. 9గంటలకు ఫ్రూట్స్, మజ్జిగ లేదా కొబ్బరినీళ్లు, 11 గంటలకు ప్లమ్ కేక్, టీ, 12.30 గంటలకు విజిటబుల్ బిర్యానీ, పెరుగన్నం, నిమ్మబద్ద, మూడు గంటలకు ఉస్మానియా బిస్కెట్లు, టీ లేదా ఫ్రూట్ సలాడ్, ఆరు గంటలకు బోండా, గారు, చట్నీ, టీ, మజ్జిగ ఇస్తారు. ఇవన్నీ స్థానికంగా తయారు చేయించి ఫ్రెష్‌గా సరిపడేలా తయారు చేసి వడ్డించాలి. ఒక్కొక్క పోలింగ్ స్టేషన్ పరిధిలో 15 మంది సిబ్బందికి మెనూ ప్రకారం భోజనం, అల్పాహారం అందించాలి.

అర్ధవీడు మండలంలో చేగిరెడ్డి ప్రచారం

కంభం, మే 9 : అర్ధవీడు మండలంలోని పలు గ్రామాలలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చేగిరెడ్డి రామకృష్ణారెడ్డి టీడీపీ తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వెగలపాయ, మాగుటూరు, యాచవరం, రంగాపురం, కాకర్ల, నాగులవరం తదితర గ్రామాల్లో ఆయన గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే ఎన్‌డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించాలన్నారు. సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా తాగు, సాగు నీరు, ప్రతి ఇంటికీ సంక్షేమం, అభివృద్ధి, మహిళలకు భద్రత, ఆర్థిక భరోసా, సైనికులు, మాజీ సైనికుల పిల్లలకు గిద్దలూరులో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఇస్మాయిల్, వెంకటరామిరెడ్డి, పాల్గొన్నారు. అలాగే కంభం ఆర్యవైశ్య సంఘం నాయకులు బిజ్జాల కిశోర్ ఆధ్వర్యంలో పాపినేనిపల్లిలో విస్తృత ప్రచారం చేశారు. గిద్దలూరు టీడీపీ అభ్యర్థి అశోక్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.


కరపత్రాలను పంపిణీ చేస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ రామక్రిష్ణారెడ్డి

బాబు పర్యటనను

విజయవంతం చేయాలి

నేడు అద్దంకి బస్టాండ్‌లో టీడీపీ అధినేత సభ.. రాత్రికి బస : దేవినేని, దామచర్ల

ఒంగోలు (కార్పొరేషన్), మే 9 : అభివృద్ధికి, అరాచకానికి మధ్య జరుగుతున్న పోరులో అభివృద్ధి విజయం సాధించాలన్నారు.. అందులో భాగంగా శుక్రవారం టీడీపీ అధినేత చంద్రబాబు ఒంగోలు విచ్చేస్తున్నారని.. ఆయన పర్యటనను విజయవంతం చేయాలని మాజీమంత్రి దేవినేని ఉమ, టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఒంగోలు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికలలో టీడీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని కోరారు. ఇప్పటి వరకు పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి వైసీపీ వైఫల్యాలను వివరించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో టీడీపీకి ప్రజలు ఓటు వేసే విధంగా చైతన్యం కల్పించాలని కోరారు. బూత్, క్లస్టర్, డివిజన్ స్థాయిలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాగే బాబూ రోడ్‌షోకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా డివిజన్‌ల వారీగా, నియోజకవర్గాల వారీగా శ్రేణులు తరలిరావాలని కోరారు. సమావేశంలో నగర పార్టీ అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, రాచగర్ల వెంట్రావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జనార్దన్, పక్కన దేవినేని ఉమ


ఒంగోలులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మాగుంట కుటుంబ సభ్యులు

ఒంగోలు(కలెక్టరేట్), మే 9 : ఒంగోలు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల టీడీపీ అభ్యర్థులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, దామచర్ల జనార్దన్‌ను గెలిపించాలని కోరుతూ మాగుంట, దామచర్ల కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాగుంట మరదలు సురేఖరెడ్డి, చెల్లెలు సంధ్య, హితారెడ్డి, మేనకోడళ్లు ప్రణిత, కీర్తి, మనమరాలు జాహ్నవి, దామచర్ల జనార్దన్ అక్క మాధవి, కుమార్తె అనీషాలక్ష్మి, మరదలు డాక్టర్ హిమబిందులు గురువారం 24వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 13వ తేదీన జరగనున్న పోలింగ్‌లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి మాగుంట, దామచర్లను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీమేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి బ్రహ్మయ్య, కూటమని నాయకులు పాల్గొన్నారు.

మాగుంటను కలిసిన బాపట్ల ఎంపీ అభ్యర్థి

ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డిని బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి టీ కృష్ణప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో గురువారం మాగుంటతో కలిసి మాట్లాడారు.

టీడీపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలి

స్వతంత్ర అభ్యర్థికి గ్లాసు గుర్తు కేటాయింపుపై జాగ్రత్తలు తీసుకోవాలి

ఒంగోలు(కలెక్టరేట్), మే 9 : ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జనసేన పోటీ చేయకున్నా ఆ పార్టీ గుర్తు గాజుగ్లాసు గుర్తును స్వతంత్ర అభ్యర్థికి కేటాయించారని, ఆ గుర్తు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి సంబంధం లేదని ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి ఎలక్షన్ ఏజెంట్ యత్తపు కొండారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ అభ్యర్థి మాగుంటకు సైకిల్ గుర్తు అని, ఈవీఎంలో నాల్గోస్థానంలో ఉన్న సైకిల్ గుర్తుకు ఓటువేయాలని సూచించారు. ఆ గాజు గ్లాసు గుర్తుకు జనసేన పార్టీకి సంబంధం లేదని తెలిపారు. మొదటి ఓటు ఒంగోలు పార్లమెంట్ సభ్యునికి, రెండో ఓటు శాసన సభ్యునికి అని గుర్తుంచుకొని సైకిల్ గుర్తుపై ఓటు ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు.


ఎంపీ మాగుంటను కలిసిన బాపట్ల టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్

నాన్నకు అవకాశం ఇవ్వండి, అభివృద్ధి చేస్తాం : చెల్సియా

పుల్లలచెరువు, మే 9 : మే నెల 13 జరుగనున్న ఎన్నికల్లో తమ తండ్రి ఎరిక్షన్‌బాబును గెలిపిస్తే ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తామని ఎరిక్షన్‌బాబు కుమార్తె చెల్సియా, కుమారుడు అజిత్‌లు అన్నారు. గురువారం పుల్లలచెరువు మండలం శతకోడులో వారు ఇంటింటి ప్రచారం చేశారు. బాబు సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, టీడీపీ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in W.P (Civil) No : 536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of the Candidate : **NARAYANA REDDY KANDULA**
H No 10-90-A JN Colony, Markkapuram,
Prakasam Dist. Andhra Pradesh

Name of Political Party : **Telugu Desam Party (TDP)**

Name of the Election : **Member Legislative Assembly**

Name of Constituency : **111- Markapur**

I, **Narayana Reddy Kandula,** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending criminal cases

S.No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Additional Judicial First Class Magistrate Court, Markapur	FIR No 52/2024 Markapur Rural PS	Pending	171 (F) IPC Unlawful Conducting of Meeting and Dinner with Villagers Defying Orders of Election Code on 23.3.2024 at 21:30 hrs at Vemulakota Village of Markapur Mandal.
2	Additional Judicial First Class Magistrate Court, Markapur	FIR No 109/2022 Markapur Town	Pending	151 Cr.P.C Unlawful assembly by doing cycle rally called by JAC markapur demanding separate district for markapur
3	Judicial First Class Magistrate Court, Podili	FIR No 91/2022 Tadivaripalle PS, Tarlapadu	Pending	341,143 r/w 149 IPC Formed Unlawful group causing public inconvenience on 15.09.2022 at about 12.30 hrs Navodaya School, Buddapalli village, Tarlupadu Mandal
4	Judicial First Class Magistrate Court, Podili	FIR No 59/2022 Konakanmitla PS	Pending	341,143 r/w 149 IPC Formed Unlawful group causing public inconvenience On 28.04.2022 at about 12.30 hrs the incident taken place at K.K. Mitla Bus Stand
5	Additional Judicial First Class Magistrate Court, Markapur	FIR No 24/2022 Markapur Rural PS	Pending	143,341,188 R/w 149 IPC Unlawful Assembly, Violation of covid rules, Dharna for Velugonda Expatriates at Rayavaram, Markapur Mandal on 9.2.2022 at 11:00hrs.
6	Additional Judicial First Class Magistrate Court, Markapur	FIR No 20/2022 Markapur Town PS	Pending	151 Cr.P.C- Unlawful assembly to go to Velagapudi and obstruct assembly proceedings on 20-1-2020 at 7:00 hrs at Markapur APSRTC bus stand
7	Additional Judicial First Class Magistrate Court, Markapur	FIR No 424/2021 Markapur Town PS	Pending	151 Cr.P.C Unlawful assembly, by Conducting state bandh on 20-10-2021 at APSTRC Bus stand Markapur
8	Additional Judicial First Class Magistrate Court, Markapur	FIR No 361/2021 Markapur Town PS	Pending	151 Cr.P.C Unlawful assembly for not settling pension issues on 28-8-2021 at MPDO office Markapur Town
9	Judicial First Class Magistrate Court, Podili	FIR No 274/2021 Podili PS	Pending	188, 271-IPC, 30-PA-1861 Case of disobedience, Violated quarantine rules on 9-9-2021 at at Ramulavari Temple, salakanuthala Village of Podili Mandal
10	Additional Judicial First Class Magistrate Court, Markapur	FIR No 38/2020 Markapur Town PS	Pending	151 Cr.P.C Unlawful assembly doing dharna for removal of eligible names from pension list on 12-2-2020 at 11:00 hrs near RDO office
11	IInd Additional Muncif, Magistrate Court, Ongole	FIR No 413/2009 Ongole 1 Town PS.	Pending	Under section 151 Cr.P.C Hunger strike at the statue of NTR at Addanki bus stand in Ongole for Samaikyandhra on 16-12-2009
12	Judicial First Class Magistrate Court, Podili	FIR No 45/2009 Podili PS	Pending	143,188,341,353 R/w 149 IPC Unlawful group, and inaugurated NTR statue without proper permission on 13-3-2009 at Pedda Bus stand center

ప్రచారంలో దూసుకుపోతున్న సైకిల్

ముత్తుముల అశోక్‌రెడ్డి విస్తృత ప్రచారం

గిద్దలూరు టౌన్, మే 9 : ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో వివిధ రాజకీయ పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ప్రతి గ్రామంలో ప్రచారాలు చేస్తూ ఓటర్ల మద్దతును అభ్యర్థిస్తున్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో ప్రచారంలో టీడీపీ దూసుకుపోతోంది. ఆ పార్టీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి కే.ఎస్.పల్లె, కొత్తపల్లె గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిద్దలూరు అభివృద్ధే తన లక్ష్యమన్నారు. తాను స్థానికుడినని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎలాంటి అవినీతి ఆరోపణలు ఎదుర్కోలేదని, నీతినిజాయితీగా ప్రజలకు పాలన అందిస్తానన్నారు. మే 13న జరిగే ఎన్నిక ల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, పార్లమెంటు అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసుల రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు పాలుగుళ్ల ప్రతాపరెడ్డి, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.



దివ్యేష్‌రెడ్డికి సంఘీభావం తెలుపుతున్న గ్రామస్థులు

కొమరోలు : గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికుడైన ముత్తుముల అశోక్‌రెడ్డిని ఆదరించా లని ఆయన తనయుడు ముత్తుముల దివ్యేష్‌రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని బాదినేనిపల్లి పంచాయతీలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యేష్‌రెడ్డి మాట్లాడుతూ మన ప్రాంతవాసి, స్థానికుడైన ముత్తుముల అశోక్‌రెడ్డిని ఈనెల 13వ తేదిన జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అశోక్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మన గ్రామానికి చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలన్నారు. గ్రామంలో సిమెంట్ రోడ్లను, కొమరోలు నుంచి బాదినేనిపల్లికు తారురోడ్డును తమ హయాంలోనే వేసినట్లు గుర్తు చేశారు. తాగునీటికి అవసరమైన బోర్లను వేసి సమస్యను పరిష్కరించామన్నారు. బాదినేనిపల్లి గ్రామాన్ని స్వంత గ్రామంగా భావిస్తున్నామన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు, వెనుకపడ్డ బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీలకు మేలు జరిగేలా పథకాలను చంద్రబాబు ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో ముత్తుముల యల్లారెడ్డి, లక్ష్మీరంగారెడ్డి, రాజారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



కెఎస్.పల్లిలో గ్రామస్థులతో మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి

టీడీపీతోనే పేద ప్రజల సంక్షేమం : కందుల

పట్టణంలో రోడ్డు షో నిర్వహించిన కూటమి శ్రేణులు

మార్కాపురం, మే 9 : పేద ప్రజల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 17వ వార్డు నుంచి 32వ వార్డు వరకు గురువారం టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే మార్కాపురం జిల్లాను సాధించి పెడతానన్నారు. వచ్చే రెండేళ్లలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేయించి రైతుల కళ్లలో ఆనందం నింపుతామన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ వస్తుందన్నారు. బాబు సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం ఉరకలెత్తనుందన్నారు. తాను 22 సంవత్సరాలుగా మార్కాపురం నియోజకవర్గంలో సేవ చేస్తున్నానన్నారు. కానీ నేడు అధికార పార్టీ డబ్బుల మూటలతో రంగంలోకి దిగి అడ్డదారుల్లో గెలిచేందుకు పోరాడుతోందన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా మాగుంట శ్రీనివాసుల రెడ్డిలను ఓటుతో ఆశీర్వదించా లన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు, టీడీపీ పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి, మూడు పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీగా వలసలు

మార్కాపురం : ఎన్నికల తేదీ సమీపిస్తోన్న కొద్ది వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా వలసలు కొన సాగుతున్నాయి. పట్టణంలో ఎన్‌డీఏ కూటమి పక్షాలు గురువారం జోరుగా ప్రచారం నిర్వహించాయి. ఈ క్రమంలో స్థానిక 18వ వార్డుకు చెందిన 50 కుటుంబాలు కందుల నారాయణరెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వార్డు ఇన్‌చార్జి కొప్పుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వారంతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



విజయకేతనం చూపుతున్న నారాయణరెడ్డి, కార్యకర్తలు



మాట్లాడుతున్న నారాయణరెడ్డి

- ఐదు కుటుంబాలు టీడీపీలో చేరిక

తర్లుపాడు మండలంలోని కారుమానుపల్లి గ్రామానికి చెందిన ఐదు కుటుంబాలు గురువారం వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. పట్టణంలోని కందుల ఇంటి వద్ద ఆశీసన సమక్షంలో టీడీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు దొండపాటి వెంగళరెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, కొండా మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

వై.పాలెంలో వైసీపీకి భారీ షాక్

ఎర్రగొండపాలెం, మే 9 : ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసీపీకి వరస షాకులు తగులుతున్నాయి. ఆ పార్టీ నుంచి గురువారం టీడీపీలోకి 50 కుటుంబాలు చేరాయి. వీరికి టీడీపీ కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు కండువాలు కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎర్రగొండపాలెం మండలం వీరభద్రాపురం గ్రామం ఎస్సీ పాలెంలో వైసీపీ నుంచి టీడీపీలోకి 30 ఎస్సీ కుటుంబాలు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు బెజవాడ సాల్మన్‌తో సహ టీడీపీలో చేరారు. మొగుళ్లపల్లి గ్రామపంచాయతిలోని రేగులపల్లి గ్రామంలో వైసీపీ నుంచి టీడీపీలో 10 కుటుంబాలు టీడీపీలో చేరాయి. త్రిపురాంతకం మండలం కొత్త అన్నసముద్రం గ్రామంలో వైసీపీ నుంచి టీడీపీలో 10 కుటుంబాలు చేరాయి. దీంతో నియోజకవర్గంలో ఎన్నికల వేళ వైసీపీకి భారీషాక్ ఇచ్చారు. ఐదు సంవత్సరాల క్రితం జగన్ మాటలు నమ్మి మోసపోయామని, కనీసం తాగడానికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. టీడీపీ కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ టీడీపీలో ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని వారి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. టీడీపీలో చేరిన ప్రతిఒక్కరూ మీ స్నేహితులతో కూడా ఓట్లు వేయించి తన గెలుపుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : మండలంలోని కొత్తఅన్నసముద్రం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరాయి. తెలుగు యువత మండల అధ్యక్షుడు వంకాయలపాటి అంకారావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వి.నాగేశ్వరరావు, వి.చిన్నయ్య, వి.చిన్నవెంకటేశ్వర్లు, వి.యోగేశ్వరరావు, వి.శ్రీను, పి.పేరయ్య తదితరులు పార్టీలో చేరారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



కొత్తఅన్నసముద్రం నుంచి టీడీపీలో చేరిన నాయకులు



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎరిక్షన్‌బాబు

పుల్లలచెరువు : టీడీపీ కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు ప్రచారానికి ప్రజల నుంచి భారీ స్పందన వస్తోంది. గురువారం పుల్లలచెరువు మండలం కవలకుంట్ల, నాయుడుపాలెం, పిడికిటివారిపల్లె, చాపలమడుగు పంచాయతీల్లో వైపాలెం ఎరిక్షన్‌బాబు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చిన్న తీగలేరుకు బూటకపు జీవో ఇచ్చి రూ.83 కోట్లు మంజూరు చేసినట్లు చూపి ఈ ప్రాంత రైతులను మోసం చేసిందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తీగలేరు అభివృద్ధి పనులు మొదలు పెడతామన్నారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా అమలు కావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య, శనగా నారాయణరెడ్డి,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి



ప్రచారం చేస్తున్న నందినీరెడ్డి

పొదిలి, మే 9 : మండలంలోని కంభాలపాడు, పొదిలి పట్టణంలో 5, 6 వార్డులలో కందుల నారాయణరెడ్డి కుమార్తె నందినీరెడ్డి, సోదరి ఏరువ లక్ష్మీలు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపీ గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. టీడీపీ కూటమి అభ్యర్థులైన కందుల నారాయణరెడ్డిని, మాగుంట శ్రీనివాసరెడ్డిని రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపైఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల, పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలో వార్డు సభ్యుల చేరిక

కొమరోలు, మే 9 : కొమరోలు పంచాయతీలోని వార్డు సభ్యులు జమాల్‌వలి, నాసర్‌వలిలు టీడీపీలో చేరారు. ఎంపీటీసీ మాజీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్‌లు వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు మరో పది కుటుంబాలు టీడీపీలో చేరాయి.



ర్యాలీగా వెళ్తున్న కేశవ రాయుడు

అల్లీనగరం మాజీ ఎంపీటీసీ పార్టీలో చేరిక

కొమరోలు మండలంలోని అల్లీనగరం ఎంపీటీసీ మాజీ సభ్యులు పుల్లా కేశవ రాయుడు, మాజీ సర్పంచ్ పుల్లా విజయలక్ష్మిలు టీడీపీలో చేరారు. గిద్దలూరులో గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీ మాజీ సభ్యులు పుల్లా కేశవరాయుడు, మాజీ సర్పంచ్ పుల్లా విజయలక్ష్మిలతోపాటు 30 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరివెంట సొసైటీ మాజీ అధ్యక్షులు పులకుర్తి వెంకటేశ్వర్లు, జనసేనపార్టీ మండల అధ్యక్షులు గజ్జలకొండ నారాయణ, టీడీపీ నాయకులు లక్ష్మీనరసయ్య, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

B. Details about cases of Conviction for Criminal Offences

	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Additional Judicial First-Class Magistrate Court, Markapur 11.09.2021	Breach of section 144, Protesting re open Anna Canteens and compensate poor families on 15-4-2020 at Jawahar Nagar Colony, Markapur	Convicted fine with Rs.100/- per each accused u/s 252 CrPC by AJFCM Court Markapuram on 11-9-2021
2	Additional Judicial First-Class Magistrate Court, Markapur 23.6.2023	Unlawful Assembly by doing dharna, on 20-11-2021 at 11:30 hrs at Bus stand centerMarkapur	Convicted fine with Rs.500/- per each by AJFCM Court Markapuram on 23-6-2023

Sd/- NARAYANA REDDY KANDULA

111 - MARKAPUR ASSEMBLY CONSTITUENCY, ANDHRA PRADESH

వైసీపీ హయాంలో కుంటుపడిన అభివృద్ధి

పామూరు, మే 9: వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని మాజీ సర్పంచ్ పోతురాజు వెంకట్రావు అన్నారు. రాష్ట్రం తిరిగి గాడిలో పడాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. గురువారం మండలంలోని దూబగుంటలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సూపర్‌సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీచేస్తూ ఈవీఎం నమూనా మిషన్‌తో ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు డి.శివశంకర్, ఉడుముల ప్రభాకర్‌రెడ్డి, డి.తిరుపతయ్య జాజం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పువ్వాడి సమక్షంలో పలువురు టీడీపీలో చేరిక

పామూరు, మే 9: పామూరు మండలం వీరభద్రాపురంకు చెందిన పంచాయతి 1వ వార్డు మెంబర్ చీమలదిన్నె చిన్నమ్మతోపాటు 30మంది అధికార వైసీపీని వీడి టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి సమక్షంలో పార్టీలో చేరారు. వీరభద్రాపురం గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో 30 మంది గ్రామస్థులు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో తెలుగురైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు ఏలూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ తిరుపతమ్మ, సర్పంచ్ పువ్వాడి జయమ్మ, వెంకటలక్ష్మమ్మ, పూనాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

20 నిమిషాల్లో ముగిసిన మండల సమావేశం

పీసీపల్లి, మే 9: ప్రజల సమస్యలు చర్చించేందుకు ఏర్పాటుచేసిన మండల సర్వసభ్య సమావేశం ప్రారంభమైన 20 నిమిషాల్లోనే ముగిసింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అత్యాల జనన్య అధ్యక్షతన గురువారం ఉదయం 11గంటలకు ప్రారంభమైన సమావేశం కేవలం 20నిముషాలలోపే ముగిసింది. నీటి సమస్యపై చర్చే ప్రధాన అజెండాగా జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులే గైర్హాజరయ్యారు. ఎన్ఆర్జీఎస్, పంచాయతీరాజ్, వెలుగు శాఖలకు సంబంధించిన అధికారులు తమ శాఖలకు సంబంధించిన అంశాలను రెండుమాటల్లో చెప్పి ముగించారు. సమావేశంలో ఎంపీడీవో వెంకటసుబ్బారావు, జడ్పీటీసీ లక్ష్మీకాంతం, విద్యుత్ ఏఈ లక్ష్మీరాజేష్, పీఆర్ఏఈ తిరుపాలయ్య, పశువైద్యాధికారి పేరయ్య, ఏపీవో సుబ్బారావు, ఏపీఎం సత్యానందం, తదితరులు పాల్గొన్నారు.

దొనకొండలో టీడీపీ ఇంటింటి ప్రచారం

దొనకొండ, మే 9: ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో మండల కేంద్రమైన దొనకొండలో టీడీపీ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు, మేనిఫెస్టోకు చెందిన కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ ముసామియా(సర్దార్), మోడి వెంకటేశ్వర్లు, షేక్ తోహీద్, కోటపాటి రామారావు, పులిమి శ్రీరాములు. కుందుర్తి లక్షణ్‌సీతాపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

దర్శి, మే 9: దర్శి నియోజకవర్గంలోని పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఆరురోజుల పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 1772 ఓట్లు ఉండగా, 1752 ఓట్లు పోలయ్యాయి. అత్యధికంగా 98.87 శాతం పోలింగ్ నమోదైంది. ఈఎన్నికలను ఉద్యోగులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఓటు హక్కు వినియోగించుకోవటం విశేషం.

స్వేచ్ఛాయుత ఓటింగ్ అందరి బాధ్యత

పామూరు, మే 9: ఓటర్లు స్వేచ్ఛగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ ఎం.రామానాయక్, ఎస్ఐ ఎం.సైదుబాబు తెలిపారు. మండలంలోని చిలంకూరు గ్రామంలో కేంద్ర సాయిధ బలగాలతో గురువారం కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్థులతో ఓటు హక్కు వినియోగం గురించి వివరించారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టిపోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

కనిగిరిలో ముమ్మర ప్రచారం

కనిగిరి, మే 9: కూటమి అభ్యర్థులను గెలపించాలని కోరుతూ టీడీపీ నేతలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. గురువారం కనిగిరి పట్టణంలో 19వ వార్డులో ముస్లింలు, వ్యాపార కూడళ్లలో వైశ్యులు ప్రచారం చేశారు. అన్నివర్గాల ప్రజలకు అండగా ఉండే ఉగ్రను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్ వాజిదాబేగం, అహ్మద్, కరిమున్నీసా, ఆర్యవైశ్యులు వీవీఆర్ మనోహరరావు(చిరంజీవి), సద్గురు, ఐవీ నారాయణ, ఐటీసీ శ్రీను, చిన్నా, మారుతీకుమార్‌గుప్తా, బొగ్గరపు సుందరరాజా, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి

- టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర
- పలువురు పార్టీలో చేరిక


పామూరు: ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన రావిగుంటపల్లి వాసులు

పామూరు, మే 9: వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ప్రజానీకానికి భవిష్యత్తును నిర్దేశించుకొనే తరుణం ఆసన్నమైందని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలకోసం టీడీపీ కూటమి అభ్యర్థులను ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మండలంలోని రావిగుంటపల్లి గ్రామంలో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో 22 కుటుంబాలు అధికార వైసీపీని వీడి డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ముందుకు వచ్చి ఎలాంటి రాజకీయ షరతులు లేకుండా చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే కూటమిలో చేరడం అభినందనీయమన్నారు. టీడీపీలో చేరిన వారిలో ఎండ్లూరి చిన్ని, ఏసురత్నం, పెద కాశయ్య, ప్రకాష్, ఎబినేజర్, రాంబాబు, భాస్కర్, ప్రసాదరావు, వినుకొండ అలుగ్గాండర్, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ, తెలుగురైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు ఏలూరి వెంకటేశ్వర్లు, కంచర్ల శ్రీనివాసులు, సర్పంచ్ పువ్వాడి జయమ్మ, తదితరులు పాల్గొన్నారు. కాగా పామూరు పట్టణానికి చెందిన కాపు సంఘం నాయకులు పసుపులేటి సుబ్బయ్యనాయుడు, ప్రభావతి దంపతులు, బుక్కాపురం గ్రామానికి చెందిన గోసు వెంకట శ్రీనివాసులు గురువారం కనిగిరిలో ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


వైసీపీని వీడి టీడీపీలో చేరిన కనిగిరి పట్టణంలోని పాతూరు వాసులు


డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన వెలిగండ్ల మండలం పందువ గ్రామస్థులు

అభివృద్ధిపై వైసీపీని నిలదీయాలి

కనిగిరి, మే 9: జనం సొమ్మును దిగమింగి మళ్లీ జనం సొమ్ముతోనే ఎన్నికలకు సిద్ధమవుతూ ఇంటింటి ప్రచారానికి వచ్చే వైసీపీ నేతలను చేసిన అభివృద్ధిపై నిలదీయాలని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి మండలం చల్లగిరగల గ్రామానికి చెందిన 9 కుటుంబాలు, కనిగిరి పట్టణంలోని పాతూరుకు చెందిన 13 కుటుంబాలు, వెలిగండ్ల మండలం పందువ గ్రామానికి చెందిన ఐదు కుటుంబాలు, సీఎస్‌పురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 కుటుంబాలకు చెందిన వైసీపీ నేతలు గురువారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాసంపదను వివిధ రకాలుగా దోపిడీ చేసి తిరిగి అధికారాన్ని చేపట్టేందుకు వైసీపీ మళ్లీ మోసానికి సిద్ధమవుతుందన్నారు. ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని గురించి వైసీపీ నేతలను నిలదీయాలన్నారు. రాష్ట్రంతో పాటు కనిగిరిలో జరిగిన అభివృద్ధి నిండు సున్నా అని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు మంచినీటిని ఇంటింటికి సరఫరా చేస్తామన్న హామీని పట్టించుకోలేదని చెప్పారు. కేవలం రాజకీయ స్వార్థ పయోజనాల కోసం కనిగిరి ప్రాంత ప్రజల ఆకాంక్షను పరాయి ప్రాంతాలకు చెందిన వైసీపీ నేతల కాళ్ళ వద్ద తాకట్టు పెట్టారని ఉగ్ర మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలకు చెందిన భూములకు సాగునీరు అందిస్తామని జగన్ పాదయాత్రలో హామీ ఇచ్చి విస్మరించారన్నారు. నడికుడి రైల్వేలైన్ వేగవంతంగా పనులు జరగాల్సి ఉండగా, దానికి ఇవ్వాల్సిన రాష్ట్ర నిధులకు జగన్ మోకాలడ్డటంతో జాప్యం జరిగిందన్నారు. కనిగిరి ప్రాంతానికి చెందిన 60వేల మంది పరాయి ప్రాంతాల్లో వివిధ పనులు చేసుకుంటూ వలస జీవనం గడుపుతున్నారంటే ఎంతో బాధగా ఉందన్నారు.

తనను గెలిపిస్తే నిమ్జ్ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయటంతో పాటు, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుడతానని డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి చెప్పారు. ఐదేళ్లలో వలసలే లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి పాలనకు చరమగీతం పాడాలి

- టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

తాళ్లూరు, మే 9: రాష్ట్రంలో అవినీతి పాలనకు చరమగీతం పాడాలని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గురువారం ఆమె తాళ్లూరు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలన అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలతో సాగిందని ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో మండలంలో బొద్దికూరపాడు నుంచి తాళ్లూరు వరకు దాదాపు తొమ్మిది గ్రామాల్లో పర్యటించారు. నియోజకవర్గంలో మొదటిసారిగా మహిళా అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి పోటీలో ఉండటంతో మహిళలు ఆకర్షితులయ్యారు. గొట్టిపాటి లక్ష్మి గ్రామాలకు ఎన్నికల ప్రచారానికి రాగానే పసుపు వస్త్రాలు, టోపీలు ధరించిన మహిళలు ఘన స్వాగతం పలుకుతూ ఆదరిస్తున్నారు. వెలుగువారిపాలెంలో జరిగిన ప్రచారం సైకో పోవాలి-సైకిల్ రావాలి అన్న డీజే సాంగ్‌కు మహిళలు టీడీపీ కండువాలు ఊపుతూ ఉర్రూతలూగించారు. ఆయాగ్రామాల్లో ఎన్నడూ లేనివిధంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనటం సూపర్‌సిక్స్‌లో మహిళలకు చంద్రబాబు భరోసా ఇవ్వటమే కారణంగా కన్పిస్తుంది. ప్రచారం సాగించిన ప్రతి గ్రామంలో మహిళలు పాల్గొని ఉర్రూత లూగించారు.


రాజంపల్లిలో ప్రచారం చేస్తున్న కడియాల హిమజ

వదిన గెలుపు కోసం ఆడపడుచు ప్రచారం

దర్శి, మే 9: టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విజయం కోసం ఆమె ఆడపడుచు కడియాల హిమజ గురువారం మండలంలోని రాజంపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేసే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ దర్శి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు మరువలేనివన్నారు. ప్రజలకు నిస్వార్థ సేవలందించి మా కుటుంబం వారి రుణం తీర్చుకుంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఫణిదపు వెంకటరామయ్య దామా కృష్ణ, దామా శ్రీనివాసరావు, కళా వెంకటరావు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

కాగా, దర్శి పట్టణంలోని సందువారిపాలెంకు చెందిన వైసీపీ నాయకుడు సందు కోటి టీడీపీలో చేరారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్‌సాగర్ ఆయనకు టీడీపీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


వెలుగువారిపాలెంలో మాట్లాడుతున్న గొట్టిపాటి లక్ష్మి

టీడీపీలో చేరిన పులిపాడు తండా సర్పంచ్

ముండ్లమూరు, మే 9: మండలంలోని పులిపాడు తండా సర్పంచ్ జానావత్ లక్ష్మీబాయి గురువారం వైసీపీని వీడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్‌సాగర్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఆమెతో పాటు జానావత్ సేవానాయక్, సబావత్ జములానాయక్, జానావత్ జాండీబాయి, జె.చిన్ననాయక్ తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ నాగరాజు, మాజీ ఎంపీటీసీ తులసీనాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, తమ్మలూరులో వైసీపీ నాయకులు పూలూరి అంజిరెడ్డి, చిట్టిబోయిన నాగేశ్వరరావు టీడీపీలో చేరారు. వీరికి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సోమేపల్లి శ్రీనివాసరావు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


లలిత సాగర్ సమక్షంలో టీడీపీలో చేరిన సర్పంచ్ లక్ష్మీబాయి, తదితరులు

వేములకోట చెరువు తూముకు గండి

- స్పందించని అధికారులు
- మరమ్మతు చేసుకున్న రైతులు

మార్కాపురం రూరల్, మే 9: ఇటీవల కురిసిన భారీ వర్షానికి మండలంలోని వేములకోట గ్రామచెరువుకు వరద నీరు వచ్చి చేరింది. చెరువుకు నీరు చేరడంతో తూముకు గండిపడి చెరువులోని వరద నీరు వృథాగా పోతుంది. గమనించిన రైతులు సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు సమస్యను తెలియజేశారు. అయినా వారు సరిగా స్పందించలేదు. దీంతో రైతులే గండిపడిన చెరువు తూముకు మరమ్మతులు చేసుకున్నారు. వేసవిలో పశువులకు తాగడానికైనా ఈ వర్షంతో కొంతమేర నీరు చెరువుకు చేరిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

గుండ్లమోటు ప్రాజెక్టు పరిశీలన


గిద్దలూరు, మే 9 : నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి గుండ్లమోటు ప్రాజెక్టుకు నీరు చేరుతోంది. ఈ వేసవిలో ప్రాజెక్టులోని నీరంతా ఎండిపోవడంతో భూగర్భజలాలు ఆ ప్రాంతంలో దారుణంగా పడిపోయాయి. తాగు, సాగునీటి బోర్లకు నీరు అందని దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో నల్లమల అటవీ ప్రాంతంలో భారీవర్షం కురవడంతో ప్రాజెక్టుకు క్రమక్రమంగా నీరు చేరుకొంటోంది. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అధికారులు గురువారం గుండ్లమోటు ప్రాజెక్టు వద్దకు వెళ్లి ప్రాజెక్టుకు చేరుకున్న నీటిని పరిశీలించారు. ప్రాజెక్టు పక్కనే గిద్దలూరు ప్రజలకు నీటిని అందించేందుకు వీలుగా వేసిన డీప్‌బోర్లను పరిశీలించారు. ఇటీవల ప్రాజెక్టులో నీరులేక డీప్‌బోర్లకు నీరు అందక పట్టణంలోని పలు ప్రాంతాలలో నీటి సమస్య ఏర్పడిన విషయం విదితమే. ఇప్పుడు ప్రాజెక్టులోకి నీరు రావడంతో ఒకటి, రెండు రోజుల్లో తిరిగి ఆగిపోయిన బోర్లను ఆడించి గిద్దలూరు పట్టణానికి నీటిని సరఫరా చేయాలని అధికారులు నిర్ణయించారు.

అభివృద్ధి చేసే నాయకులను ఆదరించండి


గుంటుపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న జయసింహారెడ్డి

పీసీపల్లి, మే 9: అభివృద్ధి చేసే నాయకులను ఆదరించాలని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తనయుడు జయసింహారెడ్డి అన్నారు. గురువారం గుంటుపల్లి పంచాయతీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తన తండ్రిని గెలిపిస్తే పీసీపల్లి మండలాన్ని వెలుగొండ ఆయకట్టు పరిధిలో చేర్చడం, పాలేటిపల్లి రిజర్వాయరు కాలువలు తీయించడం చేస్తారన్నారు. అలాగే, మాలకొండ సమీపంలో నిమ్జ్ ఏర్పాటుతో పాటు ఇంటింటికీ కుళాయిల ద్వారా త్రాగునీరు అందించడంతో పాటు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్టు చెప్పారు. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఎమ్మెల్యేగా ఉగ్ర నరసింహారెడ్డిని, ఎంపీగా మాగుంట శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హజరత్, బుజ్జిరెడ్డి, పిచ్చిరెడ్డి, మధు, వెంకటస్వామి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే లక్ష్యంగా..


ప్రచారం చేస్తున్న ఉషశ్రీ

వెలిగండ్ల, మే 9: గత పదేళ్లుగా కనిగిరి నియోజకవర్గంలో పదవి ఉన్నా, లేకపోయినా ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్న టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని ఆయన కుమార్తె ఉషశ్రీ కోరారు. గురువారం మండలంలోని వెదళ్ళచెరువు, తమ్మినేని పల్లి, హుస్సేన్‌పురం పంచాయతీలలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మా నాన్న చేసిన సేవలు మీ అందరికి తెలుసని, నిండు మనస్సుతో ఉగ్రను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, కర్నాటి భాస్కర్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఆవుల మాలకొండారెడ్డి, కొటిరెడ్డి, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



సైకిల్ జోరు

- జిల్లాలో పసుపుగాలి
- కూటమికి జై కొడుతున్న ఓటర్లు
- మార్పు కోరుకుంటున్న జిల్లా వాసులు
- టీడీపీ మేనిఫెస్టోపై చర్చ.. అభివృద్ధిపై నమ్మకం



బాపట్ల, మే 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నెలకొన్న పరిణామాల నేపథ్యంలో జిల్లా ఓటర్లు మార్పు కోరుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లాలోని లోక్‌సభతో పాటు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పసుపుగాలి వీస్తోందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తోన్నాయి. అన్ని వర్గాల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని టీడీపీ రూపొందించిన మేనిఫెస్టోపై ప్రజల్లో చర్చ జరుగుతోంది. కూటమి ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి జరుగుతుందనే నమ్మకం ఓటర్లలో వచ్చేసింది. ఈ పరిణామాలు టీడీపీ అభ్యర్థులకు ఓటర్లు పట్టం కట్టనున్నారని తెలియజేస్తున్నాయి. ప్రజల నాడి కూటమి అభ్యర్థుల వైపే ఉందని గమనించిన వైసీపీ అభ్యర్థులు చాలా చోట్ల కాడి వదిలేశారని సమాచారం. బాపట్ల లోక్‌సభ తో పాటు ఆరు నియోజకవర్గాల్లో కూటమి క్లీన్ స్వీప్ ఖాయంగా కనిపించడంతో పసుపు సైన్యం కదం తొక్కుతోంది.

రేపల్లె..అనగాని అడ్డా



రేపల్లె నియోజకవర్గంలో మరోమారు పసుపు జెండా ఎగరడం ఖాయంగా కనిపిస్తోంది. రేపల్లెలో మూడు రోజుల క్రితం జగన్ సిద్ధం సభ జనం లేక వెలవెల పోవడంతో వైసీపీ శ్రేణులు మరింత డీలా పడ్డాయి. మరోవైపు ఎమ్మెల్యే అనగాని సొంత సామాజిక వర్గ ఓటుబ్యాంకుకు గండి కొట్టడానికి వైసీపీ ప్రయోగించిన ఈవూరు గణేష్ అస్త్రం బెడిసి కొట్టింది. తీర ప్రాంతంలో సహజ వనరుల దోపిడీతో పాటు పేకాటకు కేరాఫ్‌గా నియోజకవర్గాన్ని మార్చేశారనే విమర్శలను వైసీపీ నేతలు ఎదుర్కొంటున్నారు. ఐదేళ్లుగా అధికారపార్టీ నేతల దోపిడీ పర్వంతో పాటు అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే అనగాని విజయవంతమయ్యారు. దీంతో రేపల్లె గడ్డ అనగాని అడ్డా అని నిరూపించడానికి ఓటర్లు సిద్ధమైనట్లు స్పష్టంగా కనబడుతోంది.

పర్చూరులో హ్యాట్రిక్ దిశగా..



పర్చూరు నియోజకవర్గంలో 2014-19 మధ్య చేసిన అభివృద్ధే ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును హ్యాట్రిక్ విజయం దిశగా నడిపిస్తోంది. ఈ ఐదేళ్లలో పాలకపార్టీ నియోజకవర్గంలో చేసిన విధ్వంసం, దందాలు అన్ని వర్గాల ప్రజలను అతలాకుతలం చేశాయి. ఓట్ల అక్రమాల విషయంలో వైసీపీ నేతలు చేసిన కుట్రలను ఛేదించే క్రమంలో వైసీపీ కక్ష సాధింపులకు కూడా ఎదురొడ్డి పోరాడడంలో ఎమ్మెల్యే ఏలూరి విజయం సాధించారు. ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని చినగంజాం మండలం రొంపేరు వారధిని పూర్తి చేసిన ఘనత ఏలూరిదే. సాగర్ కాల్వలను ఆధునికీకరించి చివరి ఆయకట్టు వరకు నీరందేలా చేసి రైతుల కష్టాలు తీర్చారు. వైసీపీ ప్రయోగించిన కాపు సామాజిక వర్గ అభ్యర్థి అస్త్రం వికటించడంతో పాటు వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున టీడీపీ బాట పట్టాయి. కూటమి పార్టీల సహకారం కూడా తోడవడంతో ఏలూరి హ్యాట్రిక్ గెలుపు పక్కా అనే అంచనాలు కనిపిస్తున్నాయి.

ఈ సారి టీడీపీ ఖాతాలో బాపట్ల



రెండు దశాబ్దాల తర్వాత అంటే నాలుగు పర్యాయాల అనంతరం బాపట్ల టీడీపీ ఖాతాలో పడనున్నట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు చెబుతున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే కోన రఘుపతిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. దీనికితోడు భారీ సంఖ్యలో ఉన్న అధికారపార్టీ సొంత సామాజిక వర్గం ఈ దఫా టీడీపీ వైపే మొగ్గు చూపనున్నదని తెలుస్తోంది. దశాబ్దకాలంగా నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ చేస్తున్న సేవా కార్యక్రమాలు కూడా ఆయన గెలుపునకు దోహదపడే అంశాలుగా కనబడుతున్నాయి. జనసేన, బీజేపీ ప్రభావంతో వర్మకు అదనపు బలం తోడైంది. దీంతో సుదీర్ఘ కాలం తర్వాత భావపురిలో టీడీపీ జెండా ఎగరడం ఖాయమనే ధీమాను టీడీపీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి.

విజయాల పరంపరలో గొట్టిపాటి



అద్దంకి నియోజకవర్గంలో ఈ దఫా ఎలాగైనా వైసీపీ జెండా ఎగరవేయాలనే సంకల్పంతో వైసీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడడంతో పాటు వలస నేతను తీసుకొచ్చి ఇక్కడ హంగామా చేయాలనే వ్యూహాలు బెడిసికొట్టాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే, కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ప్రజలతో ఏళ్లుగా మెరుగైన సంబంధాలు కొనసాగిస్తున్నారు. దాదాపు ప్రతి గ్రామంలోని అన్ని పార్టీల నాయకులను పేరు పెట్టి పిలిచే చొరవ ఆయన సొంతం. ఇదే కాకుండా పార్టీలకతీతంగా ఎవరికి ఏ కష్టం వచ్చినా స్పందిస్తారనే మంచిపేరు రవికుమార్‌కు ఉంది. జగన్ బంధువు వైవీ సుబ్బారెడ్డి సిఫార్సుతో అభ్యర్థిగా ఖరారైన పాణెం హనిమిరెడ్డికి సొంత పార్టీ శ్రేణుల నుంచే మద్దతు కరువైంది. ఇంకోవైపున వైవీ వ్యవహారశైలితో పొసగని వైసీపీ శ్రేణులతో పాటు బాలినేని వర్గం కూడా హనిమిరెడ్డికి దూరంగా ఉంటోంది. అన్నివర్గాల ప్రజలను కలుపుకోవడంతో పాటు రాజకీయ వ్యూహాలతో తన వరుస విజయాల పరంపరను ఎమ్మెల్యే గొట్టిపాటి కొనసాగించనున్నారు.

వేమూరు.. ఆనందబాబుదే



వేమూరు నియోజకవర్గంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మరోమారు పాగా వేయడం ఖాయమని తెలుస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి నాగార్జున ఈ ఐదేళ్లలో చేసిన దోపిడీనే ప్రధాన అంశంగా ఆనందబాబు ప్రచారం చేస్తున్నారు. సిట్టింగ్‌పై ఉన్న వ్యతిరేకత తప్పించుకోవడానికి వైసీపీ చేసిన అభ్యర్థి మార్పు ప్రయోగం వికటించింది. వైసీపీ శ్రేణుల నుంచే వలస అభ్యర్థికి సహకారం దక్కకపోవడం ఒక ఎత్తయితే ఆయన వ్యవహారశైలితో వైసీపీకి మరింత నష్టం చేకూరుతోంది. గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులకు తోడు ఇక్కడ గెలిచి మంత్రిగా ఉన్న వ్యక్తి చేసిన అరాచకాలపైనే ప్రధానంగా ఆనందబాబు దృష్టి పెట్టి ప్రచారం చేస్తున్నారు. మరోవైపు స్థానికత అంశం కూటమి అభ్యర్థికి అదనపు బలంగా ఉంది. దీంతో వేమూరు పీఠం ఖాయంగా నక్కా ఆనందబాబుదే.

చేరికలతో టీడీపీ జోరు మీద ఉండగా.. ప్రచార దశలోనే కాడి కింద పడేసిన వైసీపీ నైరాశ్యంలో మునిగిపోయింది. పోలింగ్ సమీపిస్తోన్న కొద్దీ తెలుగు తమ్ముళ్లలో ఉత్సాహం ఉరకలెత్తుతోంది. రోజురోజుకూ పాలకపార్టీలో పరిస్థితి దిగజారిపోతోంది. ప్రభుత్వ వ్యతిరేకతకు తోడు ఆయా నియోజక వర్గాల్లో వైసీపీ నేతలు యథేచ్ఛగా చేసిన దోపిడీతో ఓటర్లు కూటమి అభ్యర్థుల వైపే మొగ్గు చూపుతున్నారు.

చీరాలలో.. విజయతీరం చేరేలా



చీరాలలో కూటమి అభ్యర్థి ఎంఎం.కొండయ్య విజయ తీరం చేరేలా కష్ట పడుతున్నారు. ప్రతికూల పరిస్థితుల్లో టీడీపీ పగ్గాలు చేపట్టిన ఆయన ఇటీవల అధినేత చంద్రబాబు ప్రజాగళం సభ వేదికగా తన సత్తా నిరూపించుకున్నారు. టీడీపీకి అండగా నిలబడే బీసీ ఓటుబ్యాంకును ఏకం చేయడంలో ప్రణాళికబద్ధంగా వ్యవహరించి విజయం సాధించగలిగారు. మరోవైపు 2019లో టీడీపీ నుంచి గెలిచి వైసీపీలోకి వెళ్లిన కరణం బలరాం కృష్ణమూర్తి కుమారుడు వెంకటేష్ వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. దీంతో ఇక్కడ త్రిముఖ పోటీ జరుగుతుంది. కూటమి అభ్యర్థి కొండయ్య మాత్రం తనదైన శైలిలో పావులు కదుపుతూ సొంత సామాజికవర్గం(యాదవ) ఓట్లను గంపగుత్తగా తన ఖాతాలో పడేలా వ్యూహాలు రచిస్తున్నారు. గతంలో వైసీపీ గూటికి చేరిన టీడీపీ క్యాడర్‌ను తిరిగి సొంత ఇంటికి తెచ్చుకోవడంలో ఆయన చాలావరకు సక్సెస్ అయ్యారు.

నందిగంపై వ్యతిరేకతే తెన్నేటికి వరం



బాపట్ల లోక్‌సభ వైసీపీ అభ్యర్థి నందిగం సురేష్‌పై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకతే కూటమి అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌కు వరంగా మారనుంది. దీనికి తోడు ఈ ఐదేళ్లలో ఎంపీ సురేష్ అధికారం అండతో చేసిన దౌర్జన్యాలతో పాటు నియోజకవర్గంపై కన్నెత్తి చూడలేదనే విమర్శనూ ఎదుర్కొంటున్నారు. మరోవైపు కూటమి అభ్యర్థి కృష్ణప్రసాద్‌కు ఐపీఎస్ అధికారిగా ఉన్న క్లీన్ ఇమేజ్ బలంగా ఉంది. చంద్రబాబు సారథ్యంలో పలు ప్రాజెక్టుల విషయంలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించడం వంటివన్నీ ఆయనకు కలిసొచ్చే అంశాలు. కూటమి ఎంపీ అభ్యర్థికి ఉన్న ట్రాక్ రికార్డు వల్ల ఆయన గెలిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందనే విశ్వాసాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ కలిసొచ్చి బాపట్ల లోక్‌సభ స్థానంలో కూడా పసుపు జెండా ఎగరడం ఖాయంగా కనిపిస్తోంది.

అసహనం ఆగడాలు



- పాలుపోని స్థితిలో తెగిస్తోన్న వైసీపీ శ్రేణులు
- పోలింగ్ సమీపిస్తోన్న కొద్దీ అధికార నేతల్లో కంగారు
- కూటమి శ్రేణులు ఉత్సాహం.. ఫ్యాన్ పార్టీలో నైరాశ్యం

బాపట్ల, మే 9 (ఆంధ్రజ్యోతి): పోలింగ్ సమయం సమీపిస్తోంది. ప్రచారాలకు కేవలం రెండు రోజులే గడువు. శనివారం సాయంత్రంతో ప్రచారాలు ఆగిపోతాయి. నామినేషన్ల అనంతరం నుంచి రోజురోజుకు కూటమి శ్రేణులు ఉత్సాహంతో కథం తొక్కుతుండగా.. వైసీపీ శ్రేణులు నైరాశ్యంలో మునిగిపోయారు. నామినేషన్ల ఘట్టం ముగిసిన తర్వాత ఆయా నియోజకవర్గాల్లో వైసీపీ పరిస్థితి మరింత దిగజారింది. ఓ వైపు ప్రజల్లో కానరాని స్పందన, మరో వైపు ద్వితీయశ్రేణి నేతలు టీడీపీ బాట పట్టడంతో వైసీపీ అభ్యర్థుల్లో అసహనం పతాక స్థాయికి చేరింది. దీంతో టీడీపీ శ్రేణుల మీద దాడులకు తెగబడుతున్నారు. సామాజిక వర్గాలను కించపరిచే విధంగా దుర్భాషలాడుతున్నారు. పలు చోట్లు దుశ్చర్యలకు దిగుతున్నారు. ప్రజల్లో స్పందన కానరాకపోగా, సొంతపార్టీ శ్రేణులూ టీడీపీ బాట పట్టడంతో అసహనంతో వైసీపీ ఉన్మాద చర్యలకు దిగుతున్నట్లు టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. వైసీపీ అభ్యర్థుల నోటి దూలకు బాధితులుగా సొంత పార్టీ శ్రేణులు కూడా మిగిలిపోతున్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఓ మండల స్థాయి నేతపై సదరు అభ్యర్థి ఇష్టారీతిన మాట్లాడడంతో పాటు ఓ దశలో చేయి కూడా చేసుకోబోయారని సమాచారం. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో దాదాపు ఇదే పరిస్థితిని వైసీపీ ఎదుర్కొంటోంది.

అద్దంకిలో రెచ్చగొట్టే ధోరణిలో..

రెచ్చగొట్టే వ్యాఖ్యలతోనో, దాడులతోనే పబ్బం గడుపుకోవాలనే కుట్ర రాజకీయాలకు వైసీపీ అభ్యర్థి పాణెం హనిమిరెడ్డి తెరలేపారు. వలంటీర్లంతా వైసీపీ కార్యకర్తలేననే వ్యాఖ్యలు చేయడంతో పాటు వారంతా తమకే పనిచేస్తారని ఏం చేసుకుంటారో చేసుకోండనే వివాదాస్పద వ్యాఖ్యలు గతంలో చేసిన సంగతి తెలిసిందే. ప్రచార కార్యక్రమాల్లో హనిమిరెడ్డికి కనీస స్థాయిలో కూడా స్పందన లేకుండా పోయింది. దీంతో అసహనంతో టీడీపీ శ్రేణులపై దాడికి వైసీపీ శ్రేణులను ఉసిగొల్పే వికృత క్రీడకు తెరలేపారు. తాగునీరు, పారిశుధ్యం సమస్యలను గురించి మేదరమెట్లలో ప్రశ్నించిన ఓ మహిళపై వైసీపీ నేతలు దాడికి తెగబడ్డారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరారని సంతమాగులూరు మండలం సజ్జాపురం ఎస్సీ కాలనీకి చెందిన వారి ఇంటిపై దాడి చేసిన ఘటన తాజాగా చోటు చేసుకుంది.

రెచ్చగొట్టే చర్యలకు కుట్రలు..

అన్ని అస్త్రాలను వాడేసిన వైసీపీ అభ్యర్థులు పోలింగ్‌కు మరో మూడు రోజులే గడువు ఉండడంతో గ్రామాల్లో వైషమ్యాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే అవకాశం ఉందని టీడీపీ నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దొడ్డిదారిని ఏదో ఒకటి చేసి ప్రజలను మాయ చేయాలనే వ్యూహాలు రచిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పుకార్లు వ్యాపింప చేసి రాజకీయ లబ్ధి పొందే కుటిల యత్నాలకు వైసీపీ పాల్పడే అవకాశం ఉందంటున్నారు. పోలింగ్ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని టీడీపీ నేతలు కోరుతున్నారు.

టీడీపీ అభ్యర్థి నామినేషన్‌కు హాజరయ్యారని..




దళిత కాలనీకి తాగునీరు సరఫరా నిలిపేయడంతో ట్యాంకర్ ద్వారా నీళ్లు తెచ్చుకున్న కాలనీ వాసులు (ఫైల్‌ఫోటో)

రేపల్లె టీడీపీ అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారనే కోపంతో దళిత కాలనీవాసులకు తాగునీరు సరఫరా నిలిపేయడం వైసీపీ నేతల అసహనానికి పరాకాష్టగా నిలిచింది. రేపల్లె మండలం ఊలుపాలెం గ్రామంలో ఎక్కువగా దళితులే ఉంటారు. వీరిలో అధికశాతం మంది టీడీపీ అభ్యర్థి అనగానికి జై కొట్టడమే కాకుండా నామినేషన్ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. దీం తో తాగునీటి విషయంలో ఇబ్బందులకు తెరలేపారు. ఈ విషయాన్ని సీ-విజిల్ యాప్ ద్వారా ఎమ్మెల్యే అనగాని జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్లగా నీటి సరఫరాను పున రుద్ధరించారు. రోజురోజుకు పరిస్థితి దిగజారుతుండటంతో బాపట్ల నియోజకవర్గంలో వైసీపీ నేతలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బంధువులు ప్రచారంలో ఓ సామాజిక వర్గాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారన్న ప్రచారం జరిగింది. ఆ వ్యాఖ్యలను అక్కడ ఉన్న సొంత పార్టీ శ్రేణులే తీవ్రంగా వ్యతిరేకించాయి. దీంతో వారు అధికారంలోకి వచ్చాక అందరి అంతు చూస్తామంటూ బంధువులు ఊగి పోవడం అక్కడున్న వారిని విస్మయపరిచింది.

మందు పోస్తున్నారు..

- ఏరులైపారుతున్న మద్యం
- ఎక్కడికక్కడ జోరుగా పంపిణీ



- ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా సరఫరా
- గ్రామాలు, పట్టణాల్లో పంపిణీకి ప్రత్యేక ఏర్పాట్లు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఖర్చు రూ.50 కోట్ల పైమాటే

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఎన్నికలు అంటేనే మందుబాబులకు పండుగ. చుక్క పడనిదే ప్రచారాలు జరగవు.. ప్రచారాల్లో సందడి ఉండదు. పోలింగ్ తేదీ సమీపిస్తోన్న కొద్దీ మద్యం పంపిణీ ముఖ్యమవుతోంది. ఎన్నికలంటేనే మద్యం పంపిణీ ఆనవాయితీగా మారింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు మద్యం పంపిణీలో పోటీ పడుతుంటారంటే దానికి ఎంతటి ప్రాధాన్యం ఉందో అర్థమవుతోంది. మద్యం ఇవ్వకపోతే ఎక్కడ తనకు నష్టం జరుగుతుందోనని అభ్యర్థులు భావిస్తుంటారు. మద్యం ఎటువైపు ఎక్కువగా పంపిణీ చేస్తే అటు వైపు కార్యకర్తలు, నేతలు హడావుడి ఉంటుంది. మద్యం పంపిణీ చేయకపోతే ఆ అభ్యర్థి డబ్బు తీయడం లేదన్న ప్రచారం కూడా చేస్తారు. దీంతో ఎన్నికల ప్రక్రియలో ఎక్కడ వెనుకపడతామోనన్న భయంతో ప్రధాన పార్టీలకు మద్యం పంపిణీ తప్పనిసరైంది. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ ఉమ్మడి గుంటూరు జిల్లాలో జోరుగా మద్యం పంపిణీ జరుగుతోంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో మద్యం ఖర్చు రూ.50 కోట్లు పైమాటే అని సమాచారం. ఈ సారి ఎన్నికల నిబంధనల్లో మద్యంపై పటిష్ట నిఘా పెట్టారు. గతంలో ప్రైవేటు దుకాణాల్లో ఎంతమేర అవసరమైతే అంత స్టాకును ముందుగానే తెచ్చుకునే వారు. అయితే ఈ సారి మద్యం కేవలం ప్రభుత్వ దుకాణాల్లో అందుబాటులో ఉండటం.. అక్కడ విక్రయాలపై నిఘా పెట్టారు. దీంతో అభ్యర్థులు ముందుగానే మద్యం ఏర్పాట్లు చేసుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఎక్కడికక్కడ మద్యం పంపిణీకి ఏర్పాట్లు జరిగాయని సమాచారం. ఉమ్మడి గుంటూరు జిల్లాలో రూ4.5 కోట్ల నుంచి 5 కోట్ల వరకు కేవలం మద్యానికే అభ్యర్థులు ఖర్చు చేస్తున్నట్లు పార్టీ వర్గాల లెక్కలు తెలియజేస్తున్నాయి. ఐదు రోజు లుగా మద్యం పంపిణీ ఊపందుకుంది. ప్రతి రోజు పట్టణాల్లో వార్డులు, గ్రామాల వారీగా మద్యం పంపిణీ జరుగుతోంది. గ్రామాలు, వార్డుల్లో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసి అక్కడి నుంచి రాత్రి వేళ మద్యం పంపిణీ చేస్తున్నారు. ఓటర్ల సంఖ్య ఆధారంగా మద్యం సరఫరా జరుగుతోంది. వార్డులకు 4 నుంచి 9 కేసుల వరకు మద్యం కేటాయిస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా మద్యం కేసులు అందుతున్నాయి. క్వార్టర్ రూ.150 నుంచి రూ.250 ధర ఉన్న మద్యంను పంపిణీ చేస్తున్నారు. ఓటర్ల స్థాయిని బట్టి మద్యం బ్రాండ్‌లు మారుతున్నాయి. కొన్ని చోట్ల నేరుగా మద్యం కేసులను పంపిణీ చేస్తున్నారు. మరి కొన్ని చోట్ల స్లిప్‌లను అందజేస్తున్నారు. స్లిప్‌లలో పేర్కొన్న విధంగా నేతలు మద్యం తీసుకొచ్చి పంపిణీ చేస్తున్నారు. ఈ మేరకు ముందస్తుగానే బార్‌లలో అభ్యర్థులు మద్యం నిల్వ చేసుకున్నారు. ఇలా ముందస్తు చర్యలు తీసుకోని నియోజకవర్గాల్లో వార్డుల వారీగా ఒక్కొక్కరికి రూ.200 చొప్పున నగదు అందచేస్తున్నారు. మద్యంతో పాటు మాంసాహార భోజనం కూడా పంపిణీ చేస్తున్నారు. మందుబాబులకు పోలింగ్ వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండానే మద్యం డోర్ డెలివరీ జరుగుతుంది. పోలింగ్ రోజు వరకు మద్యం పంపిణీ జరిగేలా ఎక్కడికక్కడ ఏర్పాట్లు జరిగాయి.

ఓటు.. సామాజిక బాధ్యత

- స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి
- కలెక్టర్ పి. రంజిత్ బాషా



అధికారులకు సూచనలు ఇస్తున్న జిల్లా ఎన్నికల అధికారి రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్

బాపట్ల, మే 9: పౌరులంతా సామాజిక బాధ్యతగా భావించి స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేసుకునే అవకాశం ఉందన్నారు. ఓటరు గుర్తింపుకార్డు లేని పక్షంలో ఎన్నికల కమిషన్ ధ్రువీకరించిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించి ఓటు వేయవచ్చన్నారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఓటర్లు ప్రలోభాలకు గురై ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోవద్దన్నారు. పాలకులను నిర్ణయించే గొప్ప అవకాశం ఓటర్లకే ఉందన్నారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీ వకుల్ జిందాల్‌తో కలిసి గురువారం పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేయాల్సిన బారికేడ్‌లు, సీసీకెమెరాలు, వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాట్లపై అధికారులు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్, డీఆర్వో సత్తిబాబు, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఓటుకు నోటు వెనక్కి

- పోస్టల్ బ్యాలెట్ కొనుగోళ్లలో వైసీపీ
- రూ.2 వేల నుంచి రూ.5 వేలు ఇచ్చేందుకు సిద్ధం
- ఉద్యోగానికి ఎసర వస్తోందని వద్దంటున్న ఉద్యోగులు

అద్దంకి, మే 9: పోస్టల్ బ్యాలెట్ కొనుగోళ్లకు వైసీపీ అభ్యర్థులు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. అయితే ఐదేళ్లుగా ప్రభుత్వ తీరు, తాజాగా ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో ఉద్యోగులు నగదు తీసుకునేందుకు నిరాకరిస్తున్నారు. అద్దంకి నియోజకవర్గంలో అధికార వైసీపీ నేతలు ఒక అడుగు ముందుకేసి అడగని వారికి సైతం ఓటుకు రూ.5 వేలు చొప్పున పంపిణీ చేశారు. ప్రత్యర్థుల కంటే ఎక్కువ రేటుకు ఓట్లు కొనుగోలు చేశామని ప్రచారం చేసుకునేందుకు తాపత్రయపడ్డారు. ఎక్కువ మంది ఉద్యోగులు అధికార పార్టీ వ్యక్తుల నుంచి డబ్బులు తీసుకునేందుకు నిరాకరించారు. టీడీపీ నేతలు కూడా కొంతమంది ఉద్యోగులకు రూ.2వేలు చొప్పున పంపిణీ చేశారు. తమకు నెలకు రూ.లక్షపైనే జీతం వస్తుందని, ఎలాంటి డబ్బులు అవసరం లేదని ఎక్కువ మంది ఉద్యోగులు తేల్చిచెప్పారు. అయితే వైసీపీ నేతలు యూపీఐ పే మెంట్ల ద్వారా ఓట్లు కొనుగోలు చేసినట్లు సమాచారం. అయితే యూపీఐ పేమెంట్ల ద్వారా ఓట్లు కొనుగోలు జరిగినట్లు నిర్ధారణ అయితే డబ్బులు పంపిణీ చేసిన వ్యక్తులతో పాటు తీసుకున్న ఉద్యోగులపై కూడా కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్ర ఎన్నికల అధికారి నుంచి హెచ్చరికలు జారీ అయ్యాయి. దీంతో కొందరు వైసీపీ నేతలు, వారి నుంచి డబ్బులు పొందిన ఉద్యోగుల్లో వణుకు మొదలైంది. రెండు రోజులుగా తమ యూపీఐ నెంబర్‌కు అనధికారికంగా వచ్చిన నగదును వెనక్కి పంపుతున్నట్లు సమాచారం. రూ.5 వేలకు కక్కుర్తి పడితే ఉద్యోగానికే ఎసరు వస్తుందన్న ఉద్దేశంతో డబ్బులు వెనక్కి పంపుతున్నట్లు తెలుస్తుంది.

కొంపముంచిన పోస్టల్ ఓటు రేటు

నియోజకవర్గంలో ఉద్యోగుల పోస్టల్ ఓటును అధికార పార్టీ నేతలు రూ.5 వేలు చొప్పున కొనుగోలు చేయడం తమ కొంపకే ఎసరు వచ్చిందని పలువురు వైసీపీ నేతలు తలలు పట్టుకుంటున్నట్లు తెలుస్తుంది. లక్షల రూపాయలు జీతాలు తీసుకునే ఉద్యోగులకు ఓటుకు రూ.5 వేలు ఇచ్చినందుకు కూలి పనులు చేసుకునే సాధారణ ఓటర్లకు కూడా అదేవిధంగా పంపిణీ చేయాలని పలు గ్రామాల నాయకులు ఒత్తిడి ప్రారంభించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే పోస్టల్ ఓట్ల విషయంలో తప్పు చేశామని రూ.2 వేలకు మించి ఇచ్చే ప్రసక్తే లేదని ఖరాకండిగా చెప్పినట్లు తెలుస్తుంది. డబ్బులు పంపిణీ గంపగుత్తగా కాకుండా కచ్చితంగా తమ పార్టీకి ఓటు వేస్తారు అనుకున్న ఓటర్లకు మాత్రమే పంపిణీ చేయాలని, అదే సందర్భంలో వైసీపీ వీరాభిమానంతో ఉన్న ఓటర్లు, ముందుండి నడిపించే కార్యకర్తలకు అవసరం లేదనే సూచనలు కూడా గ్రామస్థాయి నేతలలో ఆందోళన ప్రారంభమైనట్లు తెలుస్తుంది. ఓట్ల కొనుగోలుకు విచ్చలవిడిగా డబ్బులు ఇస్తారు, నాలుగు రాళ్లు వెనుక వేసుకుందాం అనుకున్న నేతల నోళ్లలో వెలక్కాయ పడ్డట్లు అయింది. నియోజకవర్గంలో టీడీపీకి అనుకూల పవనాలు వీస్తుండగా కనీసం డబ్బుతోనైనా మెజార్టీ తగ్గిస్తామని వైసీపీ నేతలు ప్రయత్నాలు మొదలుపెట్టారు.

ప్రతి కార్యకర్తా సైనికుడిలా పనిచేయాలి

- అభివృద్ధి.. సంక్షేమమే నా లక్ష్యం
- పర్చూరును అగ్రగామిగా నిలుపుతా
- టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి

పర్చూరు, మే 9 : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తా సైనికుడిలా పనిచేయాలని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు పిలుపు నిచ్చారు. బుధవారం రాత్రి ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పెద్ద ఎత్తున ఆయా మండలాలకు చెందిన వైసీపీ శ్రేణులు ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఏలూరి మాట్లాడుతూ కూటమి ప్రభంజనంతో ఫ్యాన్ రెక్కలు ముక్కలు కావడం ఖాయమన్నారు. ఐదేళ్ల పాటు ప్రజలను మోసం చేసిన జగన్ మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు వైసీపీ పాలనలో విసిగి వేసారారన్నారు. భవిష్యత్ తరాల బంగారు బాట వేసేందుకు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి కట్టిందన్నారు. ప్రజా కూటమి కురక్షేత్రంలో అవినీతి అహంకార వైసీపీ ఇంటికి పోవడం ఖాయమన్నారు. దళితులు, మైనార్టీలు, బీసీలను బడుగు బలహీన వర్గాలను హింసించి చంపి డోర్ డెలివరీ చేసిన పార్టీ వైసీపీ అన్నారు. ఆ పాపం ఎన్నికల్లో ఓటు ద్వారా పండుతుందన్నారు. కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి వైసీపీ అరాచక పరిస్థితిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని ఏలూరి సూచించారు.

ఎమ్మెల్యే సమక్షంలో చేరికల జోరు

పర్చూరు మండలం కొల్లావారిపాలెం గ్రామానికి చెందిన అడ్డగడ్డ గంగాధర్, అడ్డగడ్డ రవి, మందాటి శ్రీనివాసరావు, గంట సాయికృష్ణ తదితరులు టీడీపీలో పార్టీలో చేరారు. అదేవిధంగా పెద్దివారిపాలెం గ్రామానికి చెందిన అడ్డగడ్డ రామయ్య, ఇనగంటి రవీంద్ర బాబు తదితరులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో చేరారు. వారికి ఏలూరి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నాగులపాలెంకు చెందిన సాదు డేనియేలు, సాదు రాజు తెలుగుదేశం పార్టీలో చేరారు. మార్టూరు మండలం చిమ్మిరిబండకు చెందిన ప్రవీణ్ కుమార్, షేక్ అల్లాభక్ష్, తాళ్లూరి మస్తాన్, ప్రసన్నబాబు పార్టీలో చేరారు. అదేవిధంగా చిన్నగంజాం మండలం కొత్తపాలెంకు చెందిన బక్క విజయరామకృష్ణ, బక్క జాల రామిరెడ్డి, గాలిరమణా రెడ్డి, గునిమిని నాగేంద్రరెడ్డి తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో చేరారు. జొన్నతాలికి చెందిన మట్టకోయ బాబూరావు, మట్ట కోయ నాగరాజు, కల్యాణ్, కోటేశ్వరావు, పల్లెపోగు వీరయ్య, ఉయ్యాల అంజయ్య, సుబ్బాయమ్మ, గోపి, అంకమ్మరావు, ఉయ్యాల సుజాత, అంజమ్మ చేరారు. ఉప్పుటూరుకు చెందిన కాలవ లక్ష్మీ ప్రసన్న, కాలువ సుబ్రహ్మణ్యం, ఇర్మియ, దాసు విజయమ్మ, అచ్చయ్య పల్లతోటి ప్రసాద్, భాస్కర్, బాలాజీ, షేక్ రహమాన్, షేక్ అలిముద్దీన్ పార్టీలో చేరారు. కారంచేడుకు చెందిన పిట్టు నవీన్, జంగిలి దినేష్, కొత్తగోర్ల వెంకటేష్, తాడిపల్లి గోపి, రావులపల్లి శివాజీ, కొత్త గొర్ల శ్రీనివాసరావు, సాతర్ల కల్యాణ్, ఎలవల్లి రామయ్య ఓసాబాబి, పాలపర్తి వీరయ్య, మెట్ట కోటేశ్వరరావు, మైల బ్రహ్మయ్య పిట్టు ఉమామహేశ్వరరావు, ఏడుకొండలు, కలవకోలు వెంకటేష్, జువ్వా పోలయ్య ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో చేరారు.

సైక్కిల్ ఎక్కిన వైసీపీ నాయకులు

చినగంజాం, మే 9 : చినగంజాం, కొత్తపాలెం గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు సైకిలెక్కారు. మార్టూరు మండలం ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సాంబశివరావు సమక్షంలో మండల పరిధిలోని వైసీపీ నాయకులు గురువారం టీడీపీలో చేరారు. కొత్తపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బక్కా విజయరామకృష్ణ, బక్కా జాలిరెడ్డి, గాలి రమణారెడి, గునిమిని నాగేంద్రరెడ్డి, చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని మసీదుపేటకు చెందిన పలువురు వైసీపీ నేతలు ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో చినగంజాం గ్రామ పంచాయతీలోని ఇస్లాంపేటకు చెందిన వైసీపీ నాయకులు షేక్ మౌలాలి టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెరుకూరి రాఘవయ్య, సందు శ్రీనివాసరావు, మోటుమర్రి రామసుబ్బారావు, షేక్ జిలాని, టి.చిన్నా, షేక్ సలాం, షేక్.బాజీ, బయ్యా సతీష్ పాల్గొన్నారు.



ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరిన జొన్నతాళి ఎస్టీ కాలనీవాసులు

ద్రోణాదులలో ఏలూరికి ఘన స్వాగతం

మార్టూరు, మే 9 : ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి మండలంలోని ద్రోణాదుల గ్రామంలో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రా మంలోని ప్రధాన వీధులతో పాటు ఎస్సీ కాలనీల్లో కూడా ప్రచారం నిర్వ హిం చారు. ప్రచార రథంపై ఏలూరి పాటు మాజీ మంత్రి కేఎస్ జవహర్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏలూరికి నాయకులు, కార్యకర్తలు, మహిళలు విశేషంగా స్వాగతం పలికారు. మహిళలు గుమ్మడి కాయలతో దిష్టి తీసి హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ప్రచార రథంపై ఉన్న ఏలూరి ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే చారిత్రాత్మక ఎన్నికలను మనం చూస్తున్నామన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు సమర్థవంతమైన పాలన, శాంతి భద్రతల జీవన విధానం, బిడ్డల భవిష్యత్, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో విఫలమైందన్నారు. గ్రామాలలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో సిమెంట్ రోడ్లు వేసిన టీడీపీదేనన్నారు. రాష్ట్రాన్ని బాగు చేసేందుకు చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రైతు కుటుంబాలను, వ్యవసాయాన్ని నీరు గార్చిన జగన్‌రెడ్డిని ఇంటికి పంపడానికి నాలుగు రోజుల మాత్రమే గడువుందన్నారు. అనంతరం గ్రామంలో ని ముస్లిం కుటుంబాలు, మైనారిటీలు ఏలూరిని కలిశారు. కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామని మాటిచ్చారు. అంతకు ముందు ద్రోణాదుల శివారులో ఆటోలో వస్తున్న మహిళా కూలీలతో ఏలూరి మాట్లాడారు.



ద్రోణాదులలో ప్రచారం చేస్తున్న ఏలూరి, పక్కన మాజీ మంత్రి జవహర్

నేడు మహిళామణులతో ఆత్మీయ సమావేశం

ఏలూరి క్యాంపు కార్యాలయంలో టీడీపీ మహిళా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గ స్థాయిలో నారీ భేరి సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏలూరి క్యాంపు కార్యాలయం గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఏలూరి హాజరుకానున్నారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి మహిళలు భారీగా హాజరుకావాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

ల్యాండ్ టైటిల్ భూ భక్షక చట్టం

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి

సంతమాగులూరు, మే 9 : ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను జగన్‌రెడ్డి తీసుకొచ్చారని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. మండల కేంద్రమైన సంతమాగులూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గొట్టిపాటి రవికుమర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి మేనిఫెస్టోపై ప్రచారం నిర్వహించారు. 13 జరిగే ఎన్నికల రోజుతో జగన్ దుష్టపాలన అంతం కానుందన్నారు. కూటమి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని గొట్టిపాటి కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్‌లను జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని కొత్త పథకాలను తెచ్చి ప్రజల ఆస్తులను కొల్లగొట్టేందుకు జగన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారన్నారు. ఐదేళ్ల దోచింది చాలదన్నట్లు మళ్లీ అధికారంలోకి వచ్చి మొత్తం ప్రజల ఆస్తులను కొట్టేసేందుకు చట్టాలను తెస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి మాటలను, మోసాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. ఓటుతో బుద్ధి చెప్పి గద్దె దింపాలని గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ 2023 అక్టోబరు 31 నుంచే అమలులోకి వచ్చినట్టు వైసీపీ జీవో-512ని తెచ్చిందన్నారు. భూ భక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఎన్నికల్లో ప్రజల్ని మోసం చేయడానికి ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటూ ఇప్పుడు వైసీపీ నేతలు కొత్త నాటకాలు ఆడుతున్నారన్నారు. జగన్ రెడ్డి బినామీ కంపెనీ ఇండో సోల్ కంపెనీకి ఒక్క రామాయపట్నం పరిసరాల్లోనే 8,500 ఎకరాల రైతుల భూముల్ని కారు చౌకగా కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా జగన్ భూ మాఫియా కోసం ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను సిద్ధం చేశారన్నారు. అనంతరం సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు 50 కుటుంబాల వారు ఆ పార్టీని వీడి గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు.



గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

పలువురు టీడీపీలో చేరిక

అద్దంకి, మే 9 : మండలంలోని కుంకుపాడుకు చెందిన పలువురు వైసీపీ ఎస్సీ నేతలు గురువారం టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. అనపర్తి మార్క్, దావీదు, లూథర్, నూనె సైమన్ తదితరులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. మాజీ సర్పంచ్ చంద్ర బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన బల్లికురవ, చెన్నుపల్లి వాసులు

బల్లికురవ : బల్లికురవ గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు. చేరిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కందుకూరి పేతురు. బొంతా అరోను, బొంతా చినబాబు, కందుకూరి సుబ్బారావు, తంగిరాల ఆశోక్, తిరుపాలు, యేసు, సురేష్, చెన్నుపల్లి గ్రామానికి చెందిన దివ్వె రామాంజనేయులు, ఏల్చూరి అంజనేయులు, వెంకటేశ్వర్లు, వీరాస్వామి, ప్రసాద్ తదితరులు ఉన్నారు. వారందరికీ గొట్టిపాటి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పందిరి అంజిబాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



వైసీపీని వీడి టీడీపీలో చేరిన బల్లికురవ ఎస్సీ కాలనీ వాసులు

వైసీపీకి కల్లంవారిపాలెంవాసులు గుడ్‌బై

పంగులూరు : మండలంలోని కల్లంవారిపాలెం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు గురువారం టీడీపీలో చేరారు. గ్రామానికి చెందిన పత్తిపాటి దైవసాలు, గర్నెపూడి అంజయ్య, బొప్పూడి రమేష్‌తో పాటు మరి కొందరు గురువారం వైసీపీకి గుడ్‌బై చెప్పారు. వీరికి ఎమ్మెల్యే గొట్టిపాటి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎర్రం శ్రీనివాసరెడ్డి, గుడిబండ్ల ఆదిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మహిళలు ఉన్నతంగా ఎదిగేందుకే మహాశక్తి

గొట్టిపాటి ఝాన్సీ

పంగులూరు, మే 9 : మహాశక్తి పథకంలో మహిళలు సమాజంలో ఉన్నతంగా ఎదిగేందుకు దోహదపడుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి సతీమణి ఝాన్సీ అన్నారు. పంగులూరులో టీడీపీ కూటమి ఎమ్మెల్యేగా గొట్టిపాటిని, ఎంపీగా కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరుతూ ఝాన్సీ గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బాబు సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఆడపిల్లల చదువుకు ఏడాదికి రూ.15వేలు, మహిళలకు నెలకు రూ.1500, ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఉపయోగకరమన్నారు. నిరుద్యోగులకు రూ.3వేల భృతి, నెలకు రూ.4వేల పింఛన్, డ్వాక్రా గ్రూపులకు వడ్డీలేని రూ.10లక్షల రుణం, రైతుకు రూ.20వేల పెట్టుబడి సాయం, దివ్యాంగుకు రూ.6వేల పింఛన్ వంటి పథకాలు పేదలను ఆర్థికంగా మేలు చేస్తాయన్నారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో కరెంట్, బస్సు చార్జీలు, పన్నుల భారం, నిత్యావసరాల ధరలతో సామాన్యులు అల్లాడిపోయారన్నారు. కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకొని ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడాలని కోరారు. చంద్రబాబును సీఎంను చేసేందుకు 13న జరిగే పోలింగ్‌లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీలను గెలిపించాలని ఝాన్సీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బాచిన చెంచుప్రసాద్, టీడీపీ మండలాధ్యక్షుడు రావూరి రమేష్, మాజీ సర్పంచ్ బాచిన నీరజ శ్రీనివాస్, మేడ సుబ్బారావు, గుర్రం ఆదిశేఖర్, చిలుకూరి కోటయ్య, నాగేశ్వరరావు, జాగర్లమూడి సుబ్బారావు, రంగారావు, చౌదరిబాబు, నాగార్జున, రామారావు, మహిళలు పాల్గొన్నారు.



పంగులూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఝాన్సీ



ఎమ్మెల్యే రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన కొనిదెన ఎస్సీ కాలనీ వాసులు

బల్లికురవ మండలంలో చేరికల జోరు

- సైకిలెక్కుతున్న వైసీపీ నాయకులు
- అన్ని గ్రామాల్లో గడపతట్టిన గొట్టిపాటి కుటుంబం
- భారీ మెజార్టీకి అవకాశముందంటున్న టీడీపీ నేతలు

బల్లికురవ, మే 9 : వైసీపీని వీడి టీడీపీలో చేరుతుఉన్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇప్పటికే అత్యధిక గ్రామాలలో గత పది రోజుల వ్యవధిలో పలువురు ముఖ్య నేతలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రధానంగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన గొట్టిపాటి రవికుమార్‌తో వైసీపీలో ఉన్న నేతలతో కూడా గతంలో సన్నిహిత సంబంధాలు ఉండడంతో కొందరు ఎన్నికల గడువు దగ్గర పడేకొద్దీ ఎమ్మెల్యే రవికుమార్‌కు మద్దతు ప్రకటిస్తున్నారు. టీడీపీ నేతలు కూడా గతంలో వైసీపీకి మెజార్టీ వచ్చిన గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి కొంత సఫలీకృతులయ్యారు. ఈసారి మండల స్థాయిలో గతంలో కంటే అత్యధిక మెజారిటీ రావడం తథ్యమని టీడీపీ నేతలు బెట్టింగ్‌లకు కూడా దిగుతున్నారు. 15రోజుల వ్యవధిలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన నాయకుల్లో కొణిదెనకు చెందిన జడ్పీటీసీ మాజీ సభ్యులు తన్నీరు ఏడుకొండలు, అంబడిపూడి, నక్కబొక్కలపాడు, కేరాజుపాలెం సర్పంచ్‌లు మైలా కుసుమకుమారి, దూళిపాళ్ల బుల్లిరామయ్య, అమరనేని రమేష్‌బాబు, వల్లాపల్లికి చెందిన ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ చింతల పేరయ్య, మాజీ సర్పంచ్ షేక్ అల్లా ఉద్దీన్, ఉప్పుమాగులూరు చెందిన జిల్లా పీడీసీసీ బ్యాంకు మాజీ వైస్ ఛైర్మన్ చిట్టిపోతు మస్తానయ్య అమరనేని భాస్కరరావు, చెన్నుపల్లికి చెందిన దివ్వె రామాంజనేయులు, కొనిదెన గ్రామానికి చెందిన పలువురు ఎస్సీ కాలనీ వాసులు మరియు మాజీ సర్పంచ్ కుంచపు అంజనేయులు, మల్లాయపాలెంకు చెందిన మాజీ సర్పంచ్ అబ్బారెడ్డి బాలకృష్ణ, నక్కబొక్కలపాడుకు చెందిన వైసీపీ ముఖ్యనేత కట్టాసుధాకర్, గొర్రెపాడుకు చెందిన మక్కెన స్వాములు, ముక్తేశ్వరం, వల్లాపల్లి, వైదన, కొప్పెరపాడు, వేమవరం, మల్లాయపాలెం, వెలమవారిపాలెం, గ్రామాలకు చెందిన పలువురు ఎస్సీ, బీసీ కాలనీ వాసులు ముస్లిం మైనారిటీలు సైకిలెక్కారు. దీంతో గ్రామాలలో టీడీపీ కేడర్‌లో నూతనోత్సాహం నెలకొంది. ఏ గ్రామంలో చూసినా టీడీపీకి మెజార్టీ వస్తుందని నేతలు అంటున్నారు. 2019 ఎన్నికల కంటే ఈ ఎన్నికలలో అత్యధిక మెజారిటీ వస్తుందని వారు అంటున్నారు. ఇప్పటికే పలు గ్రామాలలో ఎమ్మెల్యే గొట్టిపాటికి మద్దతుగా ఇంటింట ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల గడువు దగ్గర పడుతుండడంతో ప్రచారం కూడా ఊపందుకుంది. రవికుమార్ కుటుంబ సభ్యులు మండలంలోని 33 గ్రామాలలో ఉన్న ప్రతి ఇంటిని తట్టి ప్రచారం జోరుగా కొనసాగించారు.

రోటరీ ఆధ్వర్యంలో చలివేంద్రం

పర్చూరు, మే 9: ప్రజాసేవే లక్ష్యంగా రోటరీ క్లబ్ పనిచేస్తుందని క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనవాసరావు అన్నారు. పర్చూరులోని బొమ్మల సెంటర్ కూడలిలో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచిత చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మంచినీటితోపాటు మజ్జిగను కూడా ఏర్పాటు చేశారు.

ఆదరించండి.. ఆజన్మాంతం రుణపడి ఉంటా



స్వతంత్ర అభ్యర్థి పోలిశెట్టిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొండయ్య.. కొండయ్యకు మద్దతుగా రంగా, హీరో నిఖిల్ ప్రచారం

- చైతన్యంతో ఆలోచించి.. ఆశీర్వదించండి
- కొండయ్య రాక ముందు.. వచ్చిన తరువాత
- పెరుగుతున్న మద్దతుదారులు
- ప్రచారంలో కూటమి దూకుడు
- మేము సైతం అంటూ

కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు

చీరాల, మే 9 : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆయనకు మద్దతుగా కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు రామదండు మాదిరిగా అడుగులు వేస్తున్నారు. రోజురోజుకు కొండయ్యతో జతకడుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. విపక్షాల నుంచి పార్టీలో చేరుతున్న పలువురు ప్రజాప్రతినిధులు, పోటీలో ఎన్నికల గుర్తు కూడా పొందిన తరువాత కొండయ్య మంచితనానికి ప్రభావితం అవుతూ టీడీపీలో చేరడం అందుకు నిదర్శనం. ఆదరించండి.. ఆ జన్మాంతం రుణపడి ఉంటాను అనే నినాదంతో కొండయ్య అడుగులు వేస్తున్నారు. నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రుణం తీర్చుకుంటానని చెప్తున్నారు.

అదే బలం.. అదే బలహీనత

నిజం చెప్తాను. చెప్పింది చేస్తాను. అదే నా బలం. బహీనత అంటూ కొండయ్య ముందుకు సాగుతున్నారు. తనను వ్యతిరేకించిన వారిని కూడా తనతో కలుపుకుని ముందుకు సాగడం అందుకు దర్పణం పడుతోంది. ఎవరి మనస్సును నొప్పించకుండా తన లక్ష్యసాధన దిశగా ఆచితూచి అడుగులు వేస్తున్నారు. చీరాల నియోజకవర్గంలోని కొన్ని సామాజికవర్గాల్లో కొందరు కొందరు నాయకులపై ప్రత్యేక ముద్ర ఉంది. అలాంటివారిని, వారిని వ్యతిరేకించే వారిలో ఎవరికిచ్చే ప్రాధాన్యత వారిస్తూ ముందుకు సాగడం అదనపు బలంగా మారింది కూటమి పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఇటీవల చంద్ర బాబు ప్రజాగళం సభ తరువాత కూటమికి మరింత ఊపొచ్చింది.

సూపర్‌సిక్స్, బీసీ డిక్లరేషన్‌తో అదనపు బలం

సూపర్‌సిక్స్ పథకాలతో అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు. బీసీలు అత్యధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో బీసీ డిక్లరేషన్‌తో ఆయా సామాజికవర్గాల మద్దతు కూడగట్టడంలో సత్ఫలితాలు సాధిస్తున్నారు. ప్రచారంలో ఆ విషయాలనే ఎక్కువగా ప్రస్తావిస్తున్నారు. ఇక ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో జరిగే నష్టాన్ని రైతులకు వివరించడంలో సానుకూల పవనాలు వీస్తున్నాయి.

మేము సైతం.. అంటూ కుటుంబ సభ్యులు

కొండయ్యకు మద్దతుగా కూటమి నాయకులు, శ్రేణులతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు మేము సైతం అంటూ కదం తొక్కుతున్నారు. ఆయన మేనల్లుడు సినీ హీరో సిద్ధార్థ నిఖిల్ ఎన్నికల ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. యువతను ఆకర్షిస్తున్నారు. కొండయ్య కుమారులు గౌరీఅమర్‌నాథ్, మహేంద్రనాథ్‌తో పాటు కొండయ్య సతీమణి బాలకొండమ్మ, కుమార్తె శివనారాయణదేవి సైతం ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్నారు.

వంగవీటి రాధా ప్రచారంతో

చీరాల నియోజకవర్గంలో కాపుల సంఖ్య కూడా గణనీయంగానే ఉంది. ఈ నేపథ్యంలో ఇటీవల వంగవీటి రాధా నియోజపకవర్గంలో పలు ప్రాంతాల్లో కొండయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో కాపులు కూటమికి కాపుకాయాలని రాధా ఇచ్చిన పిలుపుకు మంచి స్పందన లభిస్తోంది.

టీడీపీలోకి జోరుగా చేరికలు

టీడీపీలోకి విపక్షాల నుంచి చేరికలు జోరుగా సాగుతున్నాయి. వైసీపీ కౌన్సిలర్లు ఉల్లిపాయల సుబ్బయ్య(పొత్తూరి సుబ్బయ్య), సూరగాని లక్ష్మి టీడీపీలో చేరారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి (గ్లాసు గుర్తు పొందిన)న ప్రజాబంధు ప్రగడ కోటయ్య మనుమడు కొండయ్యకు మద్దతు తెలిపి టీడీపీలో చేరారు. ఇక నియోజవకర్గంలో పలు గ్రామాలు, పట్టణంలోని పలు వార్డులకు సంబంధించి కొండయ్య సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న వారు గణనీయంగా పెరుగుతున్నారు. దీంతో గెలుపు తమదేనని టీడీపీ, జనసేన, బీపేపీ శ్రేణులు పూర్తి స్థాయిలో విశ్వసిస్తున్నారు.

టీడీపీ కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయండి



మాట్లాడుతున్న శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్

మార్టూరు, మే 9 : పర్చూరు నియోజకవర్గంలో శాసనసభ్యునిగా పోటీ చేస్తున్న టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు, ఎంపీ కృష్ణప్రసాద్ గెలుపునకు ముస్లిం మైనారిటీలు కృషి చేయాలని టీడీపీ శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఏ షరీఫ్ పిలుపు నిచ్చారు. మార్టూరులో గురువారం రాత్రి ముస్లిం మైనారిటీల టీడీపీ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా నాయకులు షేక్ రజాక్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచక పరిపాలనను అంత మొందించాలనే ఉద్దేశంతోనే టీడీపీ బీజేపీ పార్టీతో పొత్తు పెట్టుకుందన్నారు. అంతేగాని బీజేపీ పార్టీ విధానాలు, సిద్ధాంతాలతో టీడీపీకి సంబంధం లేదన్నారు. ఈ విషయమై వైసీపీ చేస్తున్న తప్పుడు ఆరోపణలు, ప్రచారాన్ని మైనారిటీలు నమ్మొద్దన్నారు. మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబుకు హిందువులు, ముస్లిం మైనారిటీలు రెండు కళ్లు వంటివారని అన్నారు. ముస్లింల పక్షాన చంద్రబాబు ఎల్లప్పుడూ ఉంటారన్నారు. టీడీపీ హయాంలో మైనారిటీలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని, రంజాన్ తోఫా, దుల్హన్, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రుణాలు తదితరవి అమలు అందజేశారన్నారు. జగన్‌రెడ్డి వచ్చాక అన్నింటినీ రద్దు చేసి ముస్లింలకు అన్యాయం చేశారన్నారు. మూడు రాజధానులు బిల్లుపై శాసన మండలిలో సంతకం చేయాలని తనను వైసీపీ అనేక రకాలుగా ప్రలోభ పెట్టినా అల్లాకు భయపడి, ముస్లిం మైనారిటీల గౌరవానికీ, విలువకు భంగం కలగకుండా తాను సంతకం చేయలేదని షరీఫ్ గుర్తు చేశారు. జగన్‌రెడ్డి మాయమాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. పర్చూరు నియోజకవర్గంలో, బాపట్ల పార్ల మెంట్‌లో టీడీపీ కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించడంలో ముస్లిం మైనారిటీలు ప్రముఖ పాత్ర పోషించాలని షరీఫ్ కోరారు. సమావేశంలో పఠాన్ ఖాదర్ వలి, షేక్ ఫరూక్, పసుమర్తి కరిముల్లా, గాలిబ్ బుడే, రహమాన్, కరిముల్లా, షాద్ భై, సుభాని, గన్నవరం బుడే తదితరులు పాల్గొనగా, పలువురు ముస్లిం మైనారిటీ యువకులు, మహిళలు, మత పెద్దలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధే లక్ష్యం

ఆ దిశగా ఎన్ఆర్ఐ టీడీపీ వింగ్ చర్యలు

మార్టూరు, మే 9 : వైసీపీ పాలనలో రాష్ట్రంలో నిరుద్యోగ యువత పెరిగిపోయారని వారికి ఉపాధి లక్ష్యంగా ఎన్ఆర్ఐ టీడీపీ వింగ్ పని చేస్తుందని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివవరావు అన్నారు. గురువారం మండలంలోని ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎన్ఆర్ఐ టీడీపీ వింగ్ జిల్లా ప్రచార కార్యదర్శి దాసరి రమేష్‌బాబు టీడీపీ నాయకులతో కలిసి ఏలూరిని కలిశారు. ఈ సందర్భంగా వారితో ఏలూరి మాట్లాడుతూ యువతకు అంతర్జాతీయ ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ఎన్ఆర్ఐ వింగ్ పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఎన్ఆర్ఐ టీడీపీ వింగ్ భరోసాగా ఉంటుందన్నారు. నిరుద్యోగ యువత కోసం టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఎన్ఆర్ఐ టీడీపీ వింగ్ పని చేస్తుందన్నారు. ఈ వింగ్ ద్వారా రాబోయే రోజులలో చదువుకున్న నిరుద్యోగ యువతకు లక్ష ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. వారి కోసం ప్రతి నియోజకవర్గంలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అంతేగాకుండా హెల్ప్‌లైన్ నంబరు ఏర్పాటు చేశామన్నారు. పర్చూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అ వకాశాన్ని వినియోగించు కోవాలన్నారు.

ఓటింగ్‌పై టీడీపీ నేతల అవగాహన

అద్దంకి, మే 9 : ఓటింగ్ విధానంపై ప్రజలకు టీడీపీ నేతలు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. అద్దంకి పట్టణంలోని 11వ వార్డులో కౌన్సిలర్‌లు రంగిశెట్టి సుభాషిణి ఆధ్వర్యంలో గురువారం టీడీపీ నేతలు ఇంటింటికీ తిరిగి ఎన్నికల గుర్తు, బ్యాలెట్ నమూనాలపై అవగాహన కల్పించారు. టీడీపీ నేతలు లహరి తదితరులు పాల్గొన్నారు. 13వ వార్డులో కౌన్సిలర్ గుంటూరు విజయలక్ష్మి, టీడీపీ ఆర్యవైశ్య నేతలు భోజనపల్లి సత్యనారాయణ, పొట్టి వెంకట శివ, మామిడి రాంబాబు తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి బ్యాలెట్ నమూనా చూపిస్తూ సైకిల్ గుర్తు కు ఓటు వేయాలని కోరారు.

ఎస్ఐగా రవిశంకర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



బల్లికురవ. మే 9 : బల్లికురవ ఎస్ఐగా రవిశంకర్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. పలు ఫిర్యాదుల నేపథ్యంలో ఎస్ఐ నాగశివారెడ్డిని సస్పెండ్ చేశారు. బాపట్ల రూరల్ ఎస్ఐగా పనిచేస్తున్న రవిశంకర్‌రెడ్డిని బల్లికురవకు నియమించారు. ఎలాంటి ఘర్షణలు జరగకుండా ఎన్నికలకు ప్రజలందరూ సహకరించాలని ఎస్ఐ కోరారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

అద్దంకిటౌన్, మే 9 : అద్దంకిలోని ఎస్‌బీఐ కాలనీ రోడ్డులో ఉన్న ఏపీ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.పురుషోత్తం గురువారం ప్రకటన ద్వారా తెలిపారు. మూడవ తరగతిలో 40 సీట్లకు గాను 32 ఎస్టీ, 5ఎస్సీ, బీసీ 2, ఓసీ 1 చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. అలాగే 4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు బ్యాక్‌లాగ్ ఖాళీలను ఎస్టీ విద్యార్థులతో భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9440883284, 8106567470 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా .. నిలిచిన ట్రాఫిక్

ఇంకొల్లు, మే 9 : ఇంకొల్లు నుంచి పర్చూరు వెళ్లే పాతమద్రాసు రోడ్డులో పూసపాడు అడ్డరోడ్డు వంకాయలపాడు మధ్య ఉన్న డైవర్షన్ రోడ్డులో గురువారం గడ్డి ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది. నాలుగు సంవత్సరాలుగా ఇక్కడ వంతెన శిథిలావస్థకు చేరడంతో దానిపై రాకపోకలు నిలిపివేశారు. పక్కన డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేసారు. కానీ దీనిపై కూడా పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డంతో వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గురువారం గడ్డి ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో ఇంకొల్లు పర్చూరు మధ్య రాకపోకలకు అంతరాయం జరిగింది.

కూలిన భవనం.. తప్పిన పెను ప్రమాదం

పర్చూరు లక్ష్మీపురంలో ఘటన



భవన శిథిలాలు

పర్చూరు, మే 9 : భవనం కూలిపోయిన ఘటన పర్చూరులోని లక్ష్మీపురంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పర్చూరుకు చెందిన సారగం అభిలాష్ ఇంటి స్లాబ్‌తో సహా కూలిపోయింది. ఆసయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. భవనం ఒక్కసారిగా కూలి పెద్ద శబ్దం రావడంతో చుట్టుపక్కల నివాసాల వారు ఆందోళనకు గురయ్యారు. ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.


దేశాయిపేటలో నాయకులు, కార్యకర్తలతో కొండయ్య

ఆదరించండి.. అండగా ఉండి.. అభివృద్ధి చేస్తా

టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య

వేటపాలెం(చీరాల), మే 9 : ఆదరించండి.. అండగా ఉండి అభివృద్ధి చేస్తానని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. నాయకులు, కార్యకర్తలు ఎండను సైతం లెక్కచేయకుండా ప్రచారపర్వంలో పాల్గొన్నారు. వెళ్లిన ప్రతిచోటా ఆ ప్రాంత ప్రజానీకం కొండయ్యకు బ్రహ్మరథం పట్టారు. దేశాయిపేటలో ఓ చోట పార్టీ శ్రేణులు, అభిమానులు మద్దులూరి మాలకొండయ్య, ఎమ్మెల్యే అని రాసిన ప్లకార్డును అందించారు. మీరే మాకు కాబోయే ఎమ్మెల్యే అంటూ నినాదాలు చేశారు. అనంతరం పందిళ్లపల్లిలో రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోలో కూటమి శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆయా సందర్భాల్లో కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. ప్రతి ఒక్కరూ జగన్‌రెడ్డిని గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కొండయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు గొడుగుల గంగరాజు, డాక్టర్ సజ్జా హేమలత, సిద్ధి బుచ్చేశ్వరరావు, సూరగాని లక్ష్మి, ముప్పల వెంకటరమణారావు, దుర్గాప్రసాద్, గొల్లపోలు కృష్ణ, పల్లపోను శీను, బాలచంద్ర, ఎంఆర్ఎఫ్ రమేష్, టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు, బూత్ కన్వీనర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


గోపాలకృష్ణను సన్మానిస్తున్న కళాకారులు, కళాపరిషత్ సభ్యులు

చంద్రబాబుతోనే కళారంగం అభివృద్ధి

అద్దంకిటౌన్, మే 9 :చంద్రబాబు పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, దాంతోపాటే కళారంగం అభివృద్ధి చెందుతుందని తెలుగు నాటక అ కాడమీ మాజీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ అన్నారు. గురువారం అద్దంకి వచ్చిన ఆయన అద్దంకిలోని నందమూరి కళాపరిషత్ కార్యాలయంలో కళాకారులతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కళాకారులు కళ రంగాన్ని కాపాడుకోవాలంటే కళాకారులు తీసుకునే నిర్ణయాలే వారి సమస్యలను పరిష్కరిస్తాయన్నారు. ఈ ఎన్నికల్లో కళాకారులకు దారి చూపే చంద్రబాబుకు అన్ని విధాలా సపోర్టు చేసి రాష్ట్రంలో చంద్రన్న పాలన వచ్చేందుకు భాగస్వాములు కావాలని గోపాలకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా నందమూరి కళాపరిషత్ టీం సభ్యులు గోపాలకృష్ణను శాలువ, జ్ఞాపికతో సత్కరించారు. కార్యక్రమంలో నందమూరి కళాపరిషత్ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు, కళాకారుల సంఘ నాయకులు గోవాడ శ్రీకాంత్, చేబ్రోలు వెంకటసుబ్బయ్య, విప్పర్ల ప్రసాద్, షేక్ మేరావలి, షేక్ బడే సాహెబ్, విస్తర్ల వెంకటేశ్వర్లు, కే. గురు విష్ణు తదితర కళాకారులు పాల్గొన్నారు.


గడియార స్తంభం సెంటర్‌లో ఎదురెదురు పడిన రెండు పార్టీల వాహనాలు

ఎన్నికల వేళ ఆందోళన

- ఎదురుపడుతున్న పార్టీల వాహనాలు
- ఏం జరుగుతుందోనన్న భయం
- మరింత నిఘా అవసరమంటున్న ప్రజలు

చీరాలటౌన్, మే 9 : అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ పట్టణంలో రోజురోజుకూ రాజకీయ వేడి కాక రేపుతోంది. గురువారం ఉదయం వేటపాలెం మండల పరిధిలోని కఠారిపాలెంలో ఓ వ్యక్తి వద్ద నుంచి రూ.23 లక్షలు నగదు పోలీసులకు పట్టుబడగా దానిపై ఆరోపణలు ఎదుర్కొన్న అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ జిల్లా ఎన్నికల పరిశీలకులు పరిమళసింగ్, పోలీస్ పరిశీలకులు అయ్యప్పన్‌ను కలిసి రాతపూర్వకంగా చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ అధికార పార్టీ తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పెద్ద ఎత్తున చర్చ నడిచింది. ఇదివుంటే రాత్రి సుమారు ఏడు గంటల సమయంలో టీడీపీ నాయకులు గరటయ్య, పాలేటి రామారావు గడియార స్తంభం కూడలిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. దీంతో సాయంత్రం నుంచే పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు కార్యకర్తలు కూడలికి చేరుకున్నారు. అయితే అదే సమయంలో గతకొంత కాలంగా నడుస్తున్న వైసీపీ చైతన్య యాత్ర గడియార స్తంభానికి చేరుకుంది. ఈక్రమంలో కొద్దిసేపు రెండు పార్టీలకు చెందిన వాహనాలు, మైక్‌లతో ఎదురెదురు పడ్డాయి. దీంతో కాస్తంత కవ్వింపు వాతావరణం కనిపించింది. అయితే అప్పటికే అలర్ట్ అయిన పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అయితే చిన్నగా అక్కడి నుంచి వైసీపీ వాహనం వెళ్లిపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పోలింగ్ సమయం సమీపిస్తుండడంతో ఇలాంటి ఆందోళనకర ఘటనలు జరుగకుండా యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.


మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మీపద్మావతితో మరో మాజీ మంత్రి శమంతకమణి

మాజీ మంత్రిని కలిసిన కూటమి ఎంపీ అభ్యర్థి బంధువులు

చీరాల, మే 9 : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ సమీప బంధువు మాజీ మంత్రి శమంతకమణి తదితరులు గురువారం మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మీపద్మావతిని కలిశారు. మహిళా మండలి కార్యాలయంలో కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఎన్నికలలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్ బావమరిది అశోక్, మేనకోడళ్లు ప్రియాంక, స్నేహ, కూరపాటి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

కూటమి దూకుడు

ఒంగోలు, కొండపి, ఎస్ఎన్‌పాడుల్లో ప్రతిష్ఠాత్మక పోటీలు

ఒంగోలులో దామచర్లకు కలిసొస్తున్న గత అభివృద్ధి

మాజీమంత్రి బాలినేనికి సన్ స్ట్రోక్

జనసేన కలయిక అదనపు బలం

కొండపిలో బెడిసికొట్టిన సురేష్ కుల రాజకీయం

స్థానికేతరుడు కావటం మరో సమస్య

ఎస్ఎన్‌పాడు టీడీపీలో ఐక్యత-వైసీపీలో విభేదాలు

మాగుంట రాకతో ఒంగోలు, కొండపిలో జోష్

జిల్లాలోని తూర్పుప్రాంతంలో టీడీపీ కూటమి అనుకూల పవనాలు వీస్తున్నాయి. గత ఎన్నికల్లో కూడా ఈ ప్రాంతంలో జగన్ ప్రభంజనాన్ని తట్టుకొని టీడీపీ నాలుగు అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంది. ఈ పర్యాయం జనసేన, బీజేపీల కలవటం కలిసొచ్చింది. ఒంగోలు, కొండపి, ఎస్ఎన్‌పాడుల్లో టీడీపీ, వైసీపీ అభ్యర్థుల మధ్య ప్రతిష్ఠాత్మక పోటీ జరుగుతోంది. మూడు స్థానాల్లోను కూటమికి సానుకూలత కనిపిస్తోంది. ఒంగోలులో టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్‌కు గతంలో ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి పనులు శ్రీరామరక్షగా నిలుస్తున్నాయి. గత ఐదేళ్లలో జరిగిన అరాచకం, భూదందాలు వైసీపీకి ప్రతికూలంగా మారాయి. కొండపిలో స్థానికేతరుడైన వైసీపీ అభ్యర్థి ఆరంభంలోనే ప్రారంభించిన కుల రాజకీయం బెడిసికొట్టింది. ఎమ్మెల్యే స్వామికి ఉన్న ప్రజాసంబంధాలు, దామచర్ల కుటుంబానికి ఉన్న ఆదరణ కలిసొస్తున్నాయి. ఎస్ఎన్‌పాడులో టీడీపీ అభ్యర్థి విజయ్‌కుమార్ కూటమి శ్రేణులను సమన్వయంగా ముందుకు పోతున్నారు. వైసీపీకి స్థానికేతరుడైన మేరుగ నాగార్జున పోకడను శ్రేణులు జీర్ణించుకోలేకపోవటంతోపాటు నాయకుల్లో ఉన్న విభేదాలు శాపంగా మారాయి. ఒంగోలు, కొండపిల్లో టీడీపీ ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డి రంగంలోకి రావటం అనేక రకాలుగా కలిసివచ్చింది.


బొద్దులూరివారిపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న టీడీపీ ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్దన్

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

జిల్లాలోని తూర్పుప్రాంతంలోని ఒంగోలు, కొండపి, ఎస్ఎన్‌పాడు నియోజకవర్గాల్లో గత ఐదేళ్ల కాలంలో అభివృద్ధి పనుల విషయంలో అధికార వైసీపీ నిర్లక్ష్యంగా వ్యవహరించింది. గత టీడీపీ హయాంలో చేపట్టిన పనులను కూడా పూర్తిచేయలేదు. ఒంగోలులో వైసీపీ ఏక నాయకత్వంలో ముందుకు సాగినప్పటికీ అభివృద్ధి పనుల విషయంలో వెనుకబడ్డారు. చివర్లో హడావుడిగా పంపిణీ చేపట్టిన నివేశన స్థల పట్టాలు చెల్లుబాటు కావని ప్రచారం జరగటంతో అంతా తుస్సుమంది. కొండపిలో నాలుగేళ్లపాటు వైసీపీ నాయకులు విభేదాలతో కాలం వెళ్లబుచ్చారు. ఒకరికి ముగ్గురు ఇన్‌చార్జిలు మారి పార్టీలోని అంతర్గత కలహాలతో అభివృద్ధిని గాలికొదిలేశారు. ఎస్ఎన్‌పాడులో ఎమ్మెల్యే సుధాకర్‌బాబు హయాంలో మూడు ముక్కలాటగా ముందుకు సాగింది. అవినీతి తారస్థాయికి చేరడం ప్రతికూల అంశగా మారింది. మూడుచోట్ల టీడీపీ స్థానికంగా ప్రజలతో మమేకమై పనిచేస్తున్న అభ్యర్థులనే బరిలో దింపగా వైసీపీ ఒంగోలు మినహా మిగిలిన రెండు స్థానాల్లో స్థానికేతరులను రంగంలోకి తేవటంతో వారికి పార్టీలోని ప్రతికూలతలను చక్కబెట్టుకోవటమే సవాల్‌గా మారింది.

ఒంగోలులో మారిన సమీకరణలు

ఒంగోలులో టీడీపీ కూటమికి అనుకూలంగా పలు సమీకరణాలు మారాయి. ప్రభుత్వంపై ఉద్యోగుల్లో వచ్చిన వ్యతిరేకత బాగా కలిసొస్తుంది. జనసేన జతకట్టడం కూడా మేలైంది. బలమైన కాపు ఓటర్లు టీడీపీ వైపు మారారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన జనసేనకు 10వేల వరకు ఓట్లు రాగా గెలుపొందిన వైసీపీకి వచ్చిన ఆధిక్యత 23వేలే. గత ఎన్నికల్లో వైసీపీకి బాగా అండగా ఉన్న ఉద్యోగ, కాపు, ఇతర సామాజికవర్గాలు జారిపోయాయి. వ్యాపార, మధ్యతరగతి ప్రజల్లో ప్రభుత్వంపై పెరిగిన వ్యతిరేకత టీడీపీకి బలమైంది. 20వేలకుపైగా ఉన్న ఆర్యవైశ్యులు, ఇతర వ్యాపారుల్లోను టీడీపీ అనుకూల పరిస్థితులు నెలకొన్నాయి. బలమైన ఓటింగ్ ఉన్న కమ్మ సామాజికవర్గంలో గత ఎన్నికల్లో కనిపించిన చీలిక ఈ పర్యాయం నివారించుకోగలిగారు. గతంలో ఎప్పుడూ కనిపించని ఆదరణ బ్రాహ్మణ సామాజికవర్గం నుంచి ఈ పర్యాయం టీడీపీ వైపు కనిపిస్తోంది. దళితులు, మైనార్టీల్లో వైసీపీకి ఆధిక్యత ఉన్నప్పటికీ ఆ వర్గాల్లోని ఉద్యోగ, వ్యాపారరంగాల్లో ఉన్నవారిలో మార్పు కనిపిస్తోంది. ఇతర బీసీ వర్గాల్లో గతం కన్నా టీడీపీ పట్ల ఆదరణ రెట్టింపైంది. అలాగే 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో దామచర్ల నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో చేయకపోవడాన్ని ప్రజలు బేరీజు వేసుకుంటున్నారు. ఇక గత ఐదేళ్లల్లో ఎమ్మెల్యే బాలినేని కుమారుడు, అతని అనుచరగణం జరిపిన దాడులు, భూదందాలు తలనొప్పిగా మారాయి. ఆర్యవైశ్య సామాజికవర్గానికి చెందిన సుబ్బారావుగుప్తాను బహిరంగంగా హింసించిన తీరు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. కారకులు ఎవరైనా భారీగా భూదందాలు చేయటంతో ప్రభుత్వమే సిట్ ఏర్పాటు చేయాల్సి వచ్చింది. పోలీసుల వ్యవహారశైలి, అల్లరిమూకల ఆగడాలు, కార్పొరేటర్ల పనితీరు కూడా బాలినేని ప్రతిష్ఠను దిగజార్చాయి. కుమారుడు ప్రణీత్‌రెడ్డి వ్యవహారశైలీ, భూకబ్జాలు, ఆర్థికపరమైన అంశాల్లో వచ్చిన ఆరోపణలు బాలినేనికి ఇబ్బందికరంగా మారాయి. మంచినీటి పథకం, పోతురాజు కాలువ పనులు చేయకపోవటం ప్రతికూలతగా మారింది. ఒంగోలు రూరల్ మండలంలో టీడీపీ ఆధిక్యత పెరుగుతుండగా, కొత్తపట్నం మండలంలో వైసీపీ ఆధిక్యతకు భారీగా గండిపడే అవకాశం కనిపిస్తోంది.

కొత్తపట్నంలో మారిన సమీకరణలు

కొత్తపట్నం మండలంలో మత్స్యకారుల్లో టీడీపీకి పూర్వపు ఆదరణ కనిపిస్తోంది, గత ఐదేళ్లల్లో ఆ మండలంలో వైసీపీ నాయకుల వ్యవహారశైలి కూడా ఆ పార్టీకి నష్టంగా పరిగణమిస్తోంది. కీలకమైన ఒంగోలు పట్టణంలో ఉద్యోగులు, తటస్థ ఓటర్లల్లో పెరిగిన ఆదరణ, కమ్మ వర్గంతోపాటు కాపు, ఆర్య వైశ్య, బ్రాహ్మణ, కొన్ని బీసీ వర్గాల్లో పెరిగిన ఆదరణ టీడీపీకి కలిసొస్తుంది. నగరంలోని ముఠికివాడల్లో వైసీపీకి గతం నుంచి ఉన్న ఆదరణను కాపాడుకునేందుకు ఇతరులకు మించిన ప్రలోభాలకు వైసీపీ తెరలేపింది. నియోజకవర్గంలో మొత్తం 2,40,242 మంది ఓటర్లు ఉన్నారు. ఎస్సీలు సుమారు 38వేల మంది ఉండగా, బీసీల్లో యాదవులు సుమారు 28వేల మంది ఉన్నారు. ముస్లింలు 18వేల మంది ఉన్నారు. ఈ మూడు వర్గాల ఓటర్ల ఆధిక్యతపై వైసీపీ నమ్మకంగా ఉంది. సామాజికవర్గాల వారీగా చూసినా టీడీపీ కూటమికి మద్దతు కనిపిస్తోంది. ఉద్యోగులు, తటస్థ ఓటర్లు అన్నీ వర్గాల్లో ఉండటం వారు టీడీపీవైపే ఉండటం విశేషం.


తాళ్లూరు రోడ్‌షోలో మాట్లాడుతున్న మాగుంట, పక్కన టీడీపీ దర్శి అభ్యర్థి లక్ష్మి

కొండపిలో స్వామి

కొండపి నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తిరిగి కూటమి అభ్యర్థిగా రంగంలో ఉండగా వైసీపీ స్థానికేతరుడైన మంత్రి సురేష్‌ను రంగంలో దింపింది. ఇప్పటికీ వైసీపీలో అంతర్గత విభేదాలు సమసిపోలేదు. మంత్రి సురేష్ వచ్చి రాగానే మాదిగ ఓటర్లను ఐక్యం చేసే రాజకీయాలకు తెరతీశారు. ఆ సామాజికవర్గం ఓటర్లు అధికంగా ఉన్న మర్రిపూడిలో ఆయన ప్రయత్నం విఫలమైంది. ఆరంభం నుంచి టీడీపీతో ఉన్న ఆ సామాజికవర్గం ఓటర్లు వైసీపీ వైపు మార్పు రాకపోగా ఆ దళితవాడలో మిగిలిన మరో 20 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. ఇదేసమయంలో రెండో సామాజికవర్గంలో మార్పు ఆరంభమైంది. స్థానికుడైన ఆ సామాజికవర్గంకు చెందిన స్వామివైపు వారు మారుతుండటం విశేషం. సింగరాయకొండ మండలం పాకలలోని దళితవాడలో పూర్తిగా వైసీపీలో ఉన్న మాలలు తాజా పరిణామాల మధ్య టీడీపీకి మద్దతుగా బయటకు వచ్చి స్వామిని కలిశారు. అలాగే రెడ్లు కొందరు టీడీపీలో చేరారు. వైసీపీకి బలమైన మండలంగా భావిస్తున్న సింగరాయకొండలో ముస్లింలు, యాదవులు పోలోమని టీడీపీలో చేరారు. రెడ్డి ఓటర్లల్లో వైసీపీ పట్ల ఆదరణ తగ్గగా, బలమైన కమ్మ ఓటర్లల్లో టీడీపీ పట్ల ఆదరణ పెరిగింది. అనేకమంది వైసీపీ నాయకత్వం వహిస్తున్న వారు సైలెంట్ అయిపోయారు. నియోజకవర్గంలో గత నాలుగేళ్లల్లో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పని జరగలేదు. ఇక ఇసుక అక్రమ విక్రయాలు, అవినీతి దందాలు, బలహీనవర్గాలపై దాడులు నిత్యకృత్యంగా సాగాయి. దీంతో ప్రజలు స్వామి ఎమ్మెల్యే ఉన్ననాటి పరిస్థితులను ఈ ఐదేళ్లల్లో నెలకొన్న పరిస్థితులను బేరీజు వేసుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు తన మద్దతు టీడీపీకే అని ప్రకటించారు. మంత్రి సురేష్ ఇప్పటికి రెండు నియోజకవర్గాలు మారి కొండపి వచ్చారు. ముందుందు అయినా ఆయన ఇక్కడే ఉంటాడనే గ్యారెంటీ లేదనే ప్రశ్నలు ఆ పార్టీశ్రేణుల్లో ఉత్పన్నమవుతుంది. కొండపి, జరుగుమల్లి, టంగుటూరు మండలాల్లో టీడీపీకి మంచి ఆధిక్యత కనిపిస్తుండగా మర్రిపూడి, పొన్నలూరుల్లో స్వల్ప ఆధిక్యత లభించవచ్చు. సింగరాయకొండ మండలంలో వైసీపీ ఆధిక్యతకు గండిపడటం తేలిపోవటంతో టీడీపీకే విజయావకాశాలు మెరుగుపడ్డాయి.

మాగుంట రాకతో పెరిగిన బలం

ఒంగోలు, కొండపి నియోజకవర్గాల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి టీడీపీలో చేరటంతో టీడీపీ కూటమి బలం పెరిగింది. మాగుంట కుటుంబానికి ఈ రెండుచోట్ల మంచి సంబంధాలు ఉన్నాయి. ఒంగోలులో ఉద్యోగవర్గాలతోపాటు కాపు, ఆర్యవైశ్య సామాజికవర్గాల్లో అనుచరగణం ఉంది. రెడ్డి, తటస్థవాదుల్లో ప్రముఖులంతా మాగుంట కుటుంబాన్ని అనుసరిస్తున్నారు. గతంలో ఒంగోలులో బైపాస్ నిర్మాణంలో ఆయన చేసిన కృషికి రైతుల వర్గాల్లో ఆదరణ ఉంది. కొండపి నియోజకవర్గంలోని ఆయన ఫ్యాక్టరీలో ఉపాధి పొందే వారు వేలసంఖ్యలో ఉన్నారు. జరుగుమల్లి మండలంలో బలమైన గ్రూపు నాయకులు ఆయనతోపాటు టీడీపీలోకి వచ్చారు. టంగుటూరు మండలంలోని వైసీపీలో ఉన్న పలువురు ప్రముఖులు టీడీపీకి మద్దతు ఇస్తున్నారు.

సంతనూతలపాడు నియోజకవర్గంలో..

టీడీపీ కూటమి పార్టీలు అంతకుమించి టీడీపీ నాయకత్వం మొత్తం సమష్టిగా దూకుడుగా పనిచేస్తోంది. వైసీపీలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే సుధాకర్‌బాబును మార్చి వేమూరి ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి నాగార్జునను వైసీపీ రంగంలోకి దించింది. ఎమ్మెల్యేసుధాకర్‌బాబు నియోజకవర్గానికి దూరంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. నియోజకవర్గంలోని ఆయన అనుచరగణం కొందరు నాగార్జునను అనుసరిస్తుండగా మరి కొందరు దూరంగా ఉన్నారు. సుధాకర్‌బాబును వ్యతిరేకిస్తున్న వారిని కలుపుకోవడంలో నాగార్జున విఫలం చెందారు. కొందరు నేతలు టీడీపీలో చేరిపోగా, మరికొందరు పరోక్షంగా టీడీపీ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నారు. వైసీపీకి మంచి ఆధిక్యం లభించే చీమకుర్తి మండలంలో ఆ పార్టీకి గండిపడింది. ఆ పార్టీలో అన్ని తానై చక్రం తిప్పుతున్న బూచేపల్లి దర్శిలో పోటీలో ఉండడంతో ఆయన ముఖ్యులంతా దర్శి వెళ్లారు. మరోవైపు బూచేపల్లి వ్యతిరేకం వర్గం సైలెంట్ అయ్యింది. అందులో కొందరు పరోక్షంగా టీడీపీ కూటమి అభ్యర్థి విజయ్‌కుమార్‌కు మద్దతు ఇస్తున్నారు. వైసీపీకి బలమైన గ్రామాలలో టీడీపీలో చేరికలు పెరుగుతున్నాయి. చీమకుర్తిలో జనసేన మద్దతు ద్వారా కాపు సామాజిక వర్గంఓట్లకు గండిపడింది. అక్కడ ప్రధానంగా ఉన్న బీసీలు, ముఖ్యంగా చేనేతల్లోని పద్మశాలిల్లో టీడీపీ పట్ల ఆదరణ రె ట్టింపైంది. మొత్తంగా చీమకుర్తి మండలంలో వైసీపీకి భారీగా గండిపడే పరిస్థితి నెలకొంది. జనసేన కలయిక ద్వారా సంతనూతలపాడు మండలం, నాగులుప్పలపాడు మండలం చదలవాడ, మద్దిపాడు మండలం ఇనమనమెళ్లూరు వంటి గ్రామాల్లో జనసేన వర్గీయులందరూ పూర్తిగా టీడీపీ కూటమికి మద్దతు ఇస్తున్నారు. . టీడీపీ కూటమికి లోక్‌సభ అభ్యర్థి మాదిగ సామాజికవర్గం కావడంతో ఆ సామాజిక వర్గంలో గతం కన్నా బలం పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇటు నియోజకవర్గంలో ఒకసారి ఎమ్మెల్యేగా, మరోసారి అధికార టీడీపీ ఇన్‌చార్జిగా విజయ్‌కుమార్ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు మెండుగా కనిపిస్తున్నాయి. అదే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు పూర్తిగా మందగించాయి. పోటీలో ఉన్న అభ్యర్థుల మధ్య, టీడీపీ కూటమి, వైసీపీ విధానాల మధ్య పరిస్థితిని బేరీజు వేసుకున్న ప్రజానీకం టీడీపీ కూటమివైపే మొగ్గుచూపుతున్నారు. గ్రామాల్లో ఉన్న గ్రూపులు, వైసీపీకి పార్టీ పరంగా ఉన్న ఓట్లపై ఆధారపడి ముందుకుసాగుతున్న వైసీపీ అభ్యర్థి ఎదురీత ఈదుతున్నారు.

ఎండ మండుతున్నా మందు కోసం క్యూ


తిమ్మనపాలెంలో మద్యం షాపు వద్ద మధ్యాహ్నం బారులు తీరిన మందుబాబులు

మేదరమెట్ల, మే 9 : ఎండల తీవ్రత అధికంగా ఉంది.. పని ఉంటే తప్ప బయటకు రావద్దు.. బయటకు వచ్చేటప్పుడు తలకు వస్త్రం కట్టుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ నిత్యం మొత్తుకుంటోంది. ఆ వేమీ మందుబాబులకు పట్టడం లేదు. మిట్టమధ్యాహ్నం 42 డిగ్రీల ఎండలో మద్యం కోసం బారులు తీరారు. గురువారం తిమ్మనపాలెంలోని ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద మద్యం ప్రియులు ఎంతో క్రమశిక్షణతో క్యూలో నిల్చున్నారు. ఎన్నికల కమిషన్ కొత్తగా పెట్టిన నిబంధనతో మధ్యాహ్నానికే షాపులు మూత పడుతుండడంతో మందుదొరకదనే ఆత్రుతతో ఎండ మండుతున్నా మందు కోసం నిల్చున్నారు. గత సంవత్సరం ఈ తేదీన ఎంత మద్యం అమ్మారో అంతే మందు అమ్మాలని ఎన్నికల కమిషన్ చెప్పడంతో మందు బాబులకు కష్టాలు మొదలయ్యాయి. ఎన్నికల సీజన్ అయినా రాజకీయ పార్టీలు తగినంత మద్యంను సరఫరా చేయకపోవడంతో మందు బాబుల ఆశలు గల్లంతయ్యాయి. షాపులలో ఒకరికి ఒక్కో బాటిల్‌నే ఇస్తున్నారు. దీంతో పనులు మానుకొని క్యూలో ఉంటున్నామని మద్యం ప్రియులు వాపోతున్నారు. రాజకీయ పార్టీల నాయకులు కూడా మద్యం అడిగిన వారికి డబ్బులు ఇచ్చి వెళ్లి తెచ్చుకోండి అని చెబుతున్నారే కాని చాలా చోట్ల సరఫర చేయలేకపోతున్నారు. పెద్ద నాయకులు సభలకు మాత్రం సరఫరా చేస్తున్నారు.

టీడీపీకే మాలల మద్దతు

జగన్ పాలనలో తీరని నష్టం


మాట్లాడుతున్న మాలమహానాడు నేతలు

అద్దంకి, మే 9 : మాలల సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతికి తోడ్పడే తెలుగుదేశం పార్టీకే మాలల మద్దతు ఉంటుందని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మతోటి పౌల్ అన్నారు. గురువారం పోతురాజుగండిలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నేతలు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో మాలలకు ఎన్నడూ జరగని నష్టం జగన్ పాలనలో జరిగిందన్నారు. ప్రజా సమస్యలపై, అవినీతి, అక్రమాలపై ప్రశ్నించిన మాలలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు పాల్పడ్డారన్నారు. వైసీపీ అంతమే మాలల పంతంగా ఈ ఎన్నికలో పనిచేసి జగన్‌కు బుద్ధి చెప్తామన్నారు. మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మతోటి పౌల్‌తో పాటు నేతలు జంగా కృష్ణ, కాంపూడి మైనర్‌బాబు, బొందలపాటి రాజేష్, పిడతల అంకారావు పాల్గొన్నారు.

దళితులు స్వేచ్ఛగా జీవించే హక్కును కోల్పోయారు

చినగంజాం, మే 9 : వైసీపీ ప్రభుత్వ పాలనలో దళితులుస్వేచ్ఛగా జీవించే హక్కును కోల్పోయారని దళిత మహాసభ జిల్లా అధ్యక్షుడు పలతోటి ఆంజనేయప్రసాద్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ కాలనీలలో రాష్ట్ర దళిత మహాసభ నాయకులు గురువారం పర్యటించారు. టీడీపీ కూటమి అసెంబ్లీ అభ్యర్థి ఏలూరి సాంబశివరావు, పార్లమెంట్ అభ్యర్థి టి.కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. దళితుల సంక్షేమ పథకాలతో అభివృద్ధి చెందాలంటే మరలా టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోనికి తెచ్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో దళిత మహాసభ చినగంజాం, కారంచేడు మండలాల అధ్యక్షుడు మెలతోటి జయప్రకాష్, జొన్నలగడ్డ బుజ్జి పాల్గొన్నారు.

దళిత ద్రోహి జగన్‌రెడ్డి

పర్చూరు, మే 9 : దళిత ద్రోహి జగన్‌రెడ్డి అని, దళితుల ఓట్లతో గద్దెనెక్కి వారిపైనే దాడులు చేస్తూ, కపట ప్రేమ చూపిస్తున్నారని అంటరానితనం నిర్మూలన పోరాట సమితి (ఏఎన్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చార్వాక అన్నారు. గురువారం అంబేడ్కర్ భవన్‌లో మాలమహాసభ, దళిత అంబేడ్కర్ యువజన సంఘాల అధ్వర్యంలో టీడీపీకి మద్దతుగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చార్వాక మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగాయన్నారు. దళిత సంఘాలన్నీ ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజనేయ ప్రసాద్, దళిత పాస్టర్ల ఫెలోషిప్ అధ్యక్షుడు జోగి ప్రసంగి, అంబేడ్కర్ సేవాసంఘం నాయకులు నలిగిల కిషోర్ బాబు పాల్గొన్నారు.

క్రషర్‌లో చోరీకి యత్నం

ఆరుగురు దొంగలను గుర్తించి పోలీసులకు అప్పగింత

అద్దంకి, మే 9 : మెటల్ క్రషర్‌లో చోరీకి పాల్పడుతున్న 6 గురు దొంగలను గుర్తించి పోలీసులకు అప్పగించారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని ధర్మవరం సమీపంలో మెటల్ క్రషర్‌లో మోటార్‌లు, బ్యాటరీలు చోరీ చేసుకునేందుకు గురువారం 6 గురు వ్యక్తులు వచ్చారు. ఇది గమనించి క్రషర్ యజమాని బండారుపల్లి శ్రీనివాసరావు స్థానికులతో కలిసి ఆరుగురు దొంగలను అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించారు. చోరీకి పాల్పడుతున్న పాల్పడుతున్న వ్యక్తులు పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. బండారుపల్లి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

చినగంజాం, మే 9 : పల్లెపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా మెడల్ పోలింగ్ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని పర్చూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గంధం రవీందర్ అధికారులను ఆదేశించారు. మండలంలోని పల్లెపాలెం జడ్పీ పాఠశాలలోని 282 పోలింగ్ కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. మోడల్ పోలింగ్ కేంద్రంతో పాటు పోలింగ్ కేంద్రం వద్ద పూలకుండీలు, తోరణాలు, బారికేడ్లను ఏర్పాటు చేయాలని రిటర్నింగ్ అధికారి సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించి, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్‌వి బండారు దానియేలు, బూత్ లెవల్ అధికారి హిమబిందు పాల్గొన్నారు.



పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు

నెల్లూరు (సాంస్కృతికం) : ఎన్నికల పోలింగ్ జరిగే ఈ నెల 13వ తేదీన జిల్లాలోని కార్మికులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు యాజమాన్యాలు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలు అర్హులైన కార్మికులందరికీ సెలవు ఇవ్వాలని కోరారు. కార్మికులు సాధారణ, షిఫ్టుల వారీగా పనిచేస్తున్నా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలన్నారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారు జరిమానాతోపాటు శిక్షకు బాధ్యులవుతారని హెచ్చరించారు.

'రాజన్న రాజ్యం తీసుకొస్తాం. ఇంటింటా సంతోషాలు నింపుతాం.' ఈ మాటలు చెప్పే వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టారు. రాజన్న రాజ్యం ఏమోగాని కబ్జారాయుళ్లు, అక్రమార్కులు, మోసగాళ్లు ఇలా అధికారం అండతో పేట్రేగిపోయారు. భూములు, మట్టి, ధాన్యం, గ్రావెల్, క్వార్జ్, ముంపు పరిహారాలు.. ఎక్కడ చూసినా కుంభకోణాలు వెలుగుచూశాయి. అధికారుల విచారణలో బట్టబయలైన కొన్ని కుంభకోణాల్లో వైసీపీ నేతల పాత్ర స్పష్టంగా తేలిపోయింది. అయినా ఏ ఒక్కరిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మునుపెన్నడూ లేనివిధంగా అధికార వ్యవస్థ కూడా వైసీపీ నేతల చేతుల్లో ఇరుక్కుపోయింది. బాబోయ్.. ఇక్కడ దోచుకుంటున్నారు పట్టించుకోండి..! అని సామాన్య జనం గగ్గోలు పెట్టినా తమకేమీ వినపడట్లేదు అన్న విధంగా వ్యవస్థ తయారైంది. కాదు కాదు... తయారు చేశారు.

- నెల్లూరు, ఆంధ్రజ్యోతి

రాజన్న రాజ్యం రాబందుల రాజ్యం

వైసీపీ ప్రభుత్వంలో ఎన్నెన్నో కుంభ కోణాలు

- ప్రజా సంపదను కొల్లగొట్టిన అక్రమార్కులు
- భూములు, ధాన్యం, మట్టి, క్వార్ట్జ, పరిహారంలో చేతివాటం
- అక్రమాలు నిగ్గు తేలినా.. చర్యలేవీ!?
- అధికార పార్టీ నేతల ఒత్తిళ్లే కారణం





● ధాన్యంలోనూ దోచేశారు!

దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాదంటే ధాన్యానికి మంచి ధర లభించింది కానీ వైసీపీ ప్రభుత్వంలో మొదటి మూడేళ్లు రైతులు నిలువు దోపిడీకి గురయ్యారు. కనీస మద్దతు ధర పుట్టికి రూ.16 వేలకుపైగా ఉండగా మార్కెట్లో రూ.12 వేలకు కూడా కొనేవారు కరువయ్యారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రకరకాల కొర్రీలు వేస్తూ రైతులను వెనక్కు పంపడంతో ఇక తప్పనిసరి పరిస్థితుల్లో బహిరంగ మార్కెట్లో అమ్ముకునే పరిస్థితులు తీసుకొచ్చారు. వైసీపీ నేతలే దళారుల అవతారమెత్తి రైతుకు దక్కాల్సిన మద్దతు ధరను దోచుకున్నారు. 2020, 2021, 2022 సంవత్సరాల్లో ధాన్యం కొనుగోళ్లలో భారీ కుంభకోణమే జరిగింది. రోడ్లు, చెరువులు, రైల్వేలైన్లను కూడా ఈ-క్రాప్‌లో బుకింగ్ చేయించారు. ఆ తర్వాత రైతుల నుంచి తక్కువ ధరకు ధాన్యాన్ని కొని అదే ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు విక్రయించారు. తద్వారా ఒక్కో పుట్టికి రూ.4 వేల నుంచి 5 వేలు అక్రమంగా సంపాదించారు. 2022లో ధాన్యం కొనుగోళ్లపై విచారణ జరపగా దాదాపు 500 మంది అమ్మిన విక్రయాలు అక్రమమని తేల్చారు. వీరికి ఇవ్వాల్సిన రూ.36 కోట్లను నిలుపుదల చేశారు. ఈ అక్రమార్కులకు సహకరించిన 25 మంది గ్రామ వ్యవసాయ సహాయకులను సస్పెండ్ చేశారు. కానీ ఆ తర్వాత ఆ రూ.36 కోట్ల కోసం ఒక్కరు కూడా ముందుకు రాలేదు. అయితే అధికారులు కూడా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు. అందుకు ప్రధాన కారణం వారంతా వైసీపీ నాయకులు కావడమేనన్న వాదన ఉంది. ఒక్క 2022లోనే ఇలా ఉంటే అంతకుముందు ఇంకెంత స్థాయిలో రైతులను దోపిడీ చేసి ఉంటారో అర్థం చేసుకోవచ్చు.

వైసీపీ ప్రభుత్వంలో కాసింత ప్రభుత్వ జాగా కనిపిస్తే చాలు దానిపై కబ్జాదారులు వాలిపోతారు. రెవెన్యూ అధికారులను మేనేజ్ చేసుకోవడం, రికార్డులు మార్చుకొని తమపేర్లు ఎక్కించుకోవడం.. వంటి సంఘటనలు అనేకం జరిగాయి. ప్రభుత్వ భూముల నుంచి మొదలైన ఈ కబ్జాల పర్వం పట్టాభూముల వరకు చేరుకుంది. కొందరి భూములను వారికి తెలియకుండానే రికార్డుల్లో నుంచి వారి పేర్లు తొలగించారు. గడిచిన ఐదేళ్లలో ఇటువంటి ఫిర్యాదులు ఉన్నతాధికారులకు కోకొల్లలుగా అందాయి. మర్రిపాడు మండలంలో ఏకంగా ఒక కుటుంబం ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన చోటుచేసుకుంది. పొదలకూరు మండలంలో ఓ తహసీల్దార్ ఇష్టానుసారంగా వైసీపీ నేతలకు అనుకూలంగా రికార్డులు మార్చేశారు. వీటిపై ఫిర్యాదులు అందడంతో ఏసీబీ అధికారులు విచారించి అక్రమాలు నిజమేనని నిగ్గు తేల్చారు. ఆ తహసీల్దార్‌ను సస్పెండ్ చేయడంతోపాటు ఒక్కో గ్రామానికి ఒక్కో తహసీల్దార్‌ను విచారణాధికారిగా నియమించారు. ఈ విచారణలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. అయినా చాలా రికార్డుల్లో వైసీపీ నేతల పేర్లు తొలగించలేదు. వెంకటాచలం మండలం కాకుటూరు రెవెన్యూ పరిధిలోని రూ.50 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి రికార్డులను మార్చేసి కొట్టేసేందుకు స్కెచ్ వేశారు. ఈ కుంభకోణంలో వైసీపీ నేతల హస్తం ఉండడంతో వారిని జైలుకు పంపారు. కృష్ణపట్నం పోర్టు భూములు 200 ఎకరాల రికార్డులు మార్చేసి వేరొకరికి అమ్మేశారు. కొన్నాళ్ల తర్వాత దీనిని పోర్టు యాజమాన్యం కనుగొనడంతో అక్రమార్కులు జైలుకెళ్లారు.



● పరిహారంలోనూ స్వాహా

కండలేరు ముంపు ప్రాంతం కింద పెరంకొండ గ్రామానికి పరిహారం మాటున దాదాపు రూ.33 కోట్లకు పైగా స్వాహా చేశారు. టీడీపీ ప్రభుత్వంలో ఈ అక్రమాలకు బ్రేకులు వేయగా, వైసీపీ ప్రభుత్వంలో దర్జాగా బిల్లులు పెట్టుకొని దోచుకున్నారు. దీనిపై జాయింట్ కలెక్టర్ విచారణ జరిపి అక్రమాలు నిజమని తేల్చినా ఇంత వరకు ఒక్కరిపై కూడా చర్యలు తీసు కోలేదు. అలానే కలువాయి మండలం చవటపల్లి రిజర్వాయర్ ముంపు పరిహారం చెల్లింపులో అక్రమాలు జరిగాయని స్వయంగా ఆర్డీవో విచారణలో తేల్చి క్రిమినల్ కేసులు పెట్టినా పోలీసులు ఒక్కరిని కూడా అరెస్టు చేయక పోవడం గమనార్హం. ఇప్పటికీ పరిహారాల మాటున దోపిడీ జరుగుతుండడం కొసమెరుపు.



● మట్టి, గ్రావెల్ మాఫియాలు

గడిచిన ఐదేళ్లలో మట్టి, గ్రావెల్ అన్నవి వైసీపీ నేతలకు అందిన ద్రాక్షగా చెప్పుకోవచ్చు. ఓ వైపు రైల్వే మూడో లైను, మరోవైపు పెద్ద సంఖ్యలో లేఅవుట్లు వేయడంతో మట్టి, గ్రావెల్‌కు డిమాండ్ ఏర్పడింది. దీనిని రెండు చేతులా సొమ్ము చేసుకున్నారు. ఈ కుంభకోణంలోనే రూ.వందల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. కావలి, సర్వేపల్లి నియోజకవర్గాల్లో ఎటు చూసినా భారీ గుంతలే దర్శనమిస్తాయి. రుద్రకోట చెరువు, సర్వేపల్లి రిజర్వాయర్ మట్టి, గ్రావెల్ కుంభకోణాలకు నిలువుటద్దంలా కనిపిస్తాయి. ఈ రెండు చోట్లా రూ.వంద కోట్లకుపైగా ఖనిజం తరలివెళ్లినట్లు అధికారుల విచారణలో తేలింది. కానీ ఏ ఒక్కరిపై కూడా చర్యలు తీసుకోలేదు. సర్వేపల్లి రిజర్వాయర్‌లో అక్రమ తవ్వకాలపై టీడీపీ నేతలు లోకాయుక్తను ఆశ్రయించారు. ఆధారాలన్నీ లోకాయుక్తకు చేరడంతో అక్రమార్కుల మెడకు ఉచ్చు బిగుసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.



● క్వార్ట్జ రూపంలో భారీ దోపిడీ

క్వార్ట్జ ఖనిజానికి అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పెరగడంతో జిల్లాలోని వైసీపీ పెద్దలంతా దానిపై పడ్డారు. అప్పటివరకూ వ్యాపారాలు చేసుకుంటున్న వారిని బెదిరించి ఆ వ్యాపారాలు చేజిక్కించుకున్నారు. ఎక్కడపడితే అక్కడ ప్రభుత్వ భూముల్లో ఇష్టానుసారంగా క్వార్ట్జను తవ్వి ఇతర దేశాలకు ఎగుమతి చేశారు. ఒక్క ఈ క్వార్ట్జ రూపంలోనే గడిచిన ఏడాది కాలంలో సుమారు రూ.1000 కోట్లకు పైగా కొల్లగొట్టి ఉంటారని అంచనా. ఎన్నికల కోడ్ ముందు వరకూ ఒక్క అధికారిని కూడా ఈ అక్రమ మైనింగ్ వైపు రానీయలేదు. ఎన్నికల కోడ్ వచ్చాక అధికారులు తనిఖీలు చేసి పెనాల్టీలు విధించారు. ఇప్పటి వరకూ విధించిన పెనాల్టీల ప్రకారమే దాదాపు రూ.400 కోట్ల క్వార్ట్జ ఖనిజాన్ని తరలించి సొమ్ము చేసుకున్నారని స్పష్టమవుతోంది.



వెంకటేశ్వరపురంలోని ప్రధాన పోలింగ్ స్టేషన్‌లో జరుగుతున్న ఏర్పాట్లు

పోలింగ్ ఏర్పాట్లు షురూ!

సార్వత్రిక ఎన్నికల్లో తుది ఘట్టం పోలింగ్ నిర్వహణకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఎంపిక చేసిన ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద చలువ పందిళ్లు, బారికేడ్లు, మంచినీటి సౌకర్యం, విద్యుద్దీపాలు, కుర్చీలు తదితర ఏర్పాట్లు చేస్తున్నారు. 13న జరిగే పోలింగ్‌కు నెల్లూరు నగరంలో జరుగుతున్న ముమ్మర ఏర్పాట్లను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బందికి సూచనలు చేస్తున్నారు.

- నెల్లూరు (వెంకటేశ్వరపురం)

ఎన్టీఆర్ వచ్చాడ్రోయ్.. పదండ్రా!

'ఎన్టీఆర్ వచ్చాడ్రోయ్... చూద్దాం పదండ్రా' అంటూ జనం పరిగెత్తుకొచ్చారు. కలిగిరి మండలంలో గురువారం జరిగిన ఉదయగిరి టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రచారంలో ఎన్టీఆర్ వేషధారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. కలిగిరి పంచాయతీలోని జిర్రావారిపాలెంకు చెందిన దారా పురుషోత్తం ఎన్టీఆర్ వీరాభిమాని. ఎన్నికల సమయంలో ఎన్టీఆర్ వేషధారణతో సినిమా పాటలకు హావభావాలు పలికిస్తూ సైకిల్ గుర్తుపై ఓటేసి టీడీపీని గెలిపించాలని కోరడం ఓటర్లను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ క్రమంలోనే గురువారం కూడా ఆయన ఎన్టీఆర్ వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నాడు.

- కలిగిరి



నెల్లూరులో వైసీపీ ప్రైవేటు దండు

● కడప, విశాఖ, ఢిల్లీల నుంచి భారీగా రాక ● లాడ్జీలు, హోటళ్లు, కల్యాణ మండపాల్లో బస
● హడలిపోతున్న నగర వాసులు ● పోలీసులూ... పారా హుషార్!

నెల్లూరు, మే 9 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు నగరం లో వైసీపీ ప్రైవేటు దండు మోహరించింది. అధికార పార్టీ నాయకుల కోసం ఢిల్లీ, విశాఖ, కడప తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన వారు నగరంలో బస చేశా రు. హోటళ్లు, కల్యాణమండపాలు, చివరికి కాపురాలు ఉన్న అపార్టుమెంట్లలోనూ తిష్టవేసి పోలింగ్ రోజు కోసం ఎదు రుచూస్తున్నారు. ఎన్నడూ లేనివిధంగా బయటి ప్రాంతాలకు చెందిన వ్యక్తులు తమ పరిసరాల్లో ఉండ టం పట్ల నగరవాసులు హడలిపోతున్నారు. పోలీ సులు స్పందించి బయటి వ్యక్తులను జిల్లా సరిహద్దులు దాటిం చని పక్షంలో పోలింగ్ రోజున శాంతిభద్రతల సమస్య నెలకొనే ప్రమా దం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల సంద ర్భంగా అక్రమాలు, అరాచకాలు చేయడానికే బయటి ప్రాం తాల నుంచి వ్యక్తులను రప్పించుకున్నట్లు తెలిసింది. ఢిల్లీ, విశాఖ కేంద్రాలుగా చక్రం తిప్పిన వైసీపీ నాయకుడి కోసం వీరిని రప్పించుకున్నట్లు చెబుతున్నారు.

● పోలీసులూ పారాహుషార్

ఎన్నికల ప్రచారాలు, పంపకాలకు పెద్ద ఎత్తున బయ టి ప్రాంతాలకు చెందిన వ్యక్తులు జిల్లాలో తిష్ఠ వేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం 11వ తేదీ సాయంత్రం 6 గంటల తరువాత బయటి ప్రాంతాలకు చెందిన వారం దరినీ జిల్లా సరిహద్దులు దాటించాలి. ఈ క్రమంలో ఇప్పటినుంచే పోలీసులు నిఘా ఉంచని పక్షంలో 11వ తేదీ వీరిని జిల్లా సరిహద్దులు దాటించడం కష్టం అవు తుంది. పోలింగ్ రోజున అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం ఏర్పడుతుంది.

నేడు అక్షయ తృతీయ

● బంగారం కొనుగోలుకు ఎన్నికల కోడ్ గండం

నెల్లూరు (సాంస్కృతికం): అక్షయ తృతీయ శుభప్రదానికి సూచిక. ఈ రోజున లక్ష్మీదేవిని పూజిస్తారు. నేడు ఏదైనా శుభకార్యం చేస్తే శాశ్వతంగా మంచి జరుగుతుందని ప్రజల విశ్వాసం. సాధారణంగా అక్షయ తృతియ అంటే బంగారు దుకాణాల్లో 15రోజుల ముందు నుంచే రద్దీ ఉంటుంది. ఈ రోజు కాసు బంగారం కొంటే ఏడాది పొడవునా బంగారు కొనుగోలు చేస్తారని స్వర్ణ వ్యాపారులు చెబుతుంటారు. ఇందుకు అనుగుణం అనేకమైన ఆఫర్లు కూడా ప్రకటిస్తారు. దీంతో పలువురు అప్పు చేసి మరీ అక్షయ తృతియ రోజు బంగారం కొంటుంటారు. అయితే, దేశవ్యా ప్తంగా జరుపుకునే ఈ పండుగకు ఈ ఏడాది ఎన్నికల గండం వచ్చింది. దీంతో బంగారు దుకాణాల వద్ద ఒకప్పటి సందడి కనిపించడం లేదు. ఎన్నికల కోడ్ కారణంగా ఎక్కువ మొత్తంలో బంగారం కొనుగో లుకు డబ్బు తీసుకురావాలంటే జనం భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో కాసులు, గుండ్లు వంటి చిన్న చిన్న వస్తువుల కొనుగోళ్లకే పరిమితమవుతున్నాయి. ఈ పరిస్థితి వ్యాపారులకు నిరాశ కలిగిస్తోంది.

96 శాతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

నెల్లూరు (ఆంధ్రజ్యోతి) : పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ గురువారంతో ముగిసింది. ఐదు రోజుల పాటు జరిగిన ఈ ఓటింగ్‌లో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా సరాసరి 96 శాతం వరకు పోలింగ్ నమోదైంది. ఆత్మకూరులో 95.18 శాతం, సర్వేపల్లిలో 97.62 శాతం, నెల్లూరు సిటీలో 98.28 శాతం పోలింగ్ జరిగింది. నెల్లూరు సిటీలో 2,698 మంది, ఆత్మకూరులో 2,611 మంది, సర్వేపల్లిలో 1,397 మంది, ఉదయగిరిలో 2,493 మంది, కావలిలో 3,235 మంది, నెల్లూరు రూరల్‌లో 4,741 మంది, కోవూరులో 2,838 మంది, కందుకూరులో 1,908 మంది, ఇతర జిల్లాల వారు 2150 మంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు.

ఎన్నికల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు : కలెక్టర్

నెల్లూరు(క్రైం), మే 9: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు 72 గంటల ముందు చేపట్టాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు, విస్తరణ ప్రణాళిక అమలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఐజీలు. సీపీలు, ఎస్పీలతో గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుంచి డీజీపీ హరీశ్‌కుమార్‌గుప్తాతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ క్లుప్తంగా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో వసతులు కల్పించామని, జిల్లాలోని 75 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న చేజర్ల మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ఠ బందోబస్తు చేపట్టామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపడుతున్నామని, నాలుగు బీఎస్ఎఫ్, నాలుగు తమిళనాడు ఆర్మ్‌డ్ పోలీసు బృందాలు జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వైవల్ బృందాలు, పోలీసు చెక్‌పోస్టుల ద్వారా ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నామని వివరించారు. జిల్లాలో ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీలు

టీడీపీ హయాంలోనే మత్స్యకారుల అభివృద్ధి

బీద రవిచంద్ర



ఇస్కపల్లిపాలెంలో మాట్లాడుతున్న బీద రవిచంద్ర, వేదికపై అభ్యర్థులు వీపీఆర్, కావ్య

అల్లూరు, మే 9 : గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే మత్స్యకారుల అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. మత్స్యకారుల కోసం తెలుగుదేశం ఎన్నో సంక్షేమ పథకాలు, నిధులు తెచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటును అందించిందని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి ఇస్కపల్లిలో నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డితో కలసి ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇస్కపల్లి ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. రవిచంద్ర స్వగ్రామం ఇస్కపల్లిలో అనూహ్య స్పందన లభించింది. అనంతరం ఇస్కపల్లిపాలెం సభలో బీద మాట్లాడుతూ తీరప్రాంతం ఇంకా బాగా అభివృద్ధి చెందాలంటే ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డిలను గెలిపించాలని కోరారు. మత్స్యకారుల ఉత్సాహాన్ని చూసి వీపీఆర్, కావ్య స్పందిస్తూ ఇస్కపల్లిలో నిర్వహించిన రోడ్‌షో తమలో మరింత జోష్ నింపిందన్నారు. కాగా ఐదేళ్లుగా తమను పట్టించుకున్న నాథుడు కరువయ్యాడని కొందరు మత్స్యకారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు అళహరి సుధాకర్, బీద గిరిధర్, పోలిశెట్టి, పాపనబోయిన రత్తయ్య, గ్రామ కాపులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటూరి సౌజన్య విస్తృత ప్రచారం

కందుకూరు, మే 9: మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చంద్రబాబు పాలన తిరిగి రావాలని కందుకూరు నియోజక వర్గ టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమ ణి ఇంటూరి సౌజన్య పేర్కొన్నారు. నాగేశ్వరరావు విజయం కోసం ఆమె గురువారం మండలంలోని కంచరగుంట, అనంతసాగరం, కోవూరు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహిం చారు. సైకిల్ గుర్తుకు ఓటేస్తేనే సైకో ప్రభుత్వం పోయి మంచి ప్రభుత్వం వస్తుందని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలం టే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

చలివేంద్రం ప్రారంభం

కావలి, మే 9: కావలి పట్టణం ఉదయగిరి రోడ్డులో రహీం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవహక్కుల అవగాహన సంఘం దక్షిణాంధ్ర రీజనల్ చైర్మన్ మహ్మద్ అబ్దుల్ అలీం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం కావలి మున్సిపల్ కమిషనర్ జీ.శ్రావణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రహీం చారిటబుల్ ట్రస్ట్ సభ్యురాలు షబీనా బేగం, స్వచ్ఛందసంస్థల అధ్యక్షుడు ఖాదర్‌బాషా, వివిధస్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ఎంవీఎస్ ప్రసాద్‌రావు, సోము శీనయ్య, సోమిశెట్టి బ్రహ్మయ్య, షేక్ ఖాదర్‌బీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి ఆశీర్వదించండి

● మాచవరంలో ఇంటూరి ఇంటింటి ప్రచారం ● టీడీపీ గూటికి ఏఎంసీ మాజీ చైర్మన్ తల్లపనేని



కందుకూరు : ఆనందపురంలో ఇంటూరి, దివి శివరాంల ప్రచారం

కందుకూరు, మే 9: ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీగా వేమరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఒక్కసారి ఆశీర్వ దించాలని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. గురువారం మండలంలోని మాచవరంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా మానుగుంట ఆదినారాయణరెడ్డి ఎస్టీ కాలనీ, అయ్యలరెడ్డి కొండ, కొండకింద ఎస్టీ కాలనీ, ఎస్సీ కాలనీలలో ప్రచారం పూర్తి చేసిన నాగేశ్వరరావు అనంతరం గ్రామంలో వీధివీధిన స్థానికులతో కలిసి నడుస్తూ ప్రచారం చేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా మాచవరం ఓటర్లు ఈ విడత తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా గెలుపుకు సహకరిస్తే సొంత ఊరిలాగా భావించి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు సాదినేని మాల్యాద్రి, సూరం చిరంజీవిరెడ్డి, యడ్ల అశోక్‌రెడ్డి, యడ్ల బ్రహ్మరెడ్డి, బత్తిన జయచంద్రారెడ్డి, కాకుటూరి శ్రీనివాసులురెడ్డి, సూరం శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గూటికి ఏఎంసీ మాజీ చైర్మన్ తల్లపనేని

కందుకూరు మాజీ ఏఎంసీ చైర్మన్ తల్లపనేని వెంకటేశ్వర్లు తిరిగి టీడీపీ గూటికి చేరారు. పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీ కార్యకర్తగా ఎదిగిన వెంకటేశ్వర్లు గత ఎన్నికలకు ముందు వైసీపీకి మద్దతు పలికారు. అయితే ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం సమక్షంలో తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించారు. తల్లపనేనికి మద్దతుగా గ్రామానికి చెందిన దామచర్ల బ్రహ్మయ్య, తల్లపనేని అయ్యపనాయుడు, నారాయణరావు, మనోజ్‌కుమార్, మండలపు మల్లికార్జున, ఇంటూరి బాలకృష్ణ, వెంకటరావులతో పాటు ఎస్సీ, ఎస్టీ కాలనీలకు చెందిన 100 కుటుంబాల వారు పార్టీలో చేరారు. అనంతరం ఆనందపురం, అనంతరం వార్డు పరిధిలోని శామీరపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎస్సీ కాలనీకి చెందిన కసుకుర్తి శ్రీహరి, మణికే శ్రీనివాసులు తదితరులు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, తల్లపనేని రవీంద్ర, సుబ్బారావు, గోపి, నరసింహారావు, రాము, కొచ్చర్ల మాధవరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని గనిగుంట గ్రామంలో టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పార్టీ సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాబోయే ఎన్నికల్లో గ్రామస్తులంతా ఐక్యంగా టీడీపీ విజయానికి పాటుపడటం ద్వారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటమే లక్ష్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుల్లా వెంకట కృష్ణారావు, దామచర్ల శ్రీనివాసులు, కొండమూరి సురేష్, బత్తిన కోటేశ్వరరావు, వడ్డిపల్లి నరసింహారావు, కొండమూరి చెంచయ్య, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు అన్నా క్యాంటీన్ వద్ద సందీప్ సెల్ఫీ ఛాలెంజ్

మా నాన్న లోకల్.. గెలిపించండి

మా నాన్న లోకల్.. రెండేళ్ల నుంచి ఆయన కందుకూరులో అందిస్తున్న సేవా కార్యక్రమాలను మీరంతా చూస్తున్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి మానాన్నను గెలిపిస్తే మీకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తాడంటూ ఇంటూరి నాగేశ్వరరావు కుమారుడు సందీప్ కందుకూరులో ప్రచారం నిర్వహిస్తున్నారు. పట్టణంలోని పెద్దబజారులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూరగాయల మార్కెట్ సెంటర్‌లో ఉన్న అన్నా క్యాంటీన్ వద్ద సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. సాయంత్రం గుడ్లూరు మండలంలోని మోచర్ల, తెట్టు, ఏలూరుపాడులోనూ ప్రచారం నిర్వహించారు.



లింగసముద్రం : బడేవారిపాలెంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు



కందుకూరు : టీడీపీలో చేరిన తల్లపనేని వెంకటేశ్వర్లు, తదితరులు

రాళ్లపాడు వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరిక

లింగసముద్రం : మండలంలోని పెంట్రాల పంచాయతీ రాళ్లపాడుకు చెందిన పలువురు వైసీపీని వీడి గురువారం ఉదయం వలేటివారిపాలెం మండలంలోని బడేవారిపాలెం గ్రామంలో కందుకూరు కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు స్వగృహంలో టీడీపీలో చేరారు. మండల తెలుగు రైతు అధ్యక్షుడు మద్దెల రామారావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన చాగం చినహజరత్‌రెడ్డి, పొడపాటి వెంకటేశ్వర్లు, ప్రతాప్, గొల్లపల్లి కిషణ్, మక్కెన మస్తాన్, మద్దెల వెంకట రమణయ్య, మద్దెల రామకృష్ణయ్య, నూకతోటి మాలకొండయ్య, షేక్ నాగూర్‌బాషా, షేక్ బామల్ల, బాసం నరసింహం కుటుంబాలు టీడీపీలో చేరగా నాగేశ్వరరావు వారికి పసుపు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థినైన తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నం వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

'కావలి' ఓటర్లు.. ఎన్నికల సైన్యం

కావలి, మే 9 : కావలి అసెంబ్లీ నియోజకవర్గంలో 2,38,553 ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 1,17,063, మహిళలు 1,21,462 ఉన్నారు. వీరికి 314 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 91 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్ కేంద్రాలుగా గుర్తించి ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రానికి ఒక మైక్రో అబ్జర్వర్‌ను నియమించారు. 314 పోలింగ్ కేంద్రాలకు 314 మంది ప్రొసైడింగ్ ఆఫీసర్స్‌ను, 1,570 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. నియోజవర్గాన్ని 39 రూట్లుగా విభజించి 39 సెక్టోరల్ ఆఫీసర్లును నియమించారు.

ఓటర్ల వివరాలు

మండలం	పురుషులు	మహిళలు	థర్డ్‌జండర్స్	మొత్తం
కావలిపట్టణం	40,415	42,809	15	83,239
కావలి రూరల్	21,578	21,444	6	43,028
బోగోలు	19,256	19,978	3	39,237
దగదర్తి	14,976	15,434	1	30,411
అల్లూరుపట్టణం	10,691	11,462	1	22,154
అల్లూరు రూరల్	10,147	10335	2	20,484
మొత్తం	1,17,063	1,21,462	28	2,38,553

క్రిష్టియన్‌పేట రోడ్డులో రాకపోకలకు నరకమే!

● నడి రోడ్డుపై వాహనాల నిలుపుదల

● మామూళ్ల మత్తులో పట్టించుకోని పోలీసులు

కావలి రూరల్, మే 9: కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుంచి క్రిష్టియన్‌పేటకు వెళ్లే రోడ్డులో రాకపోకలకు నిత్యం నరకమేనని వాహన చోదకులు, ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా బ్రిడ్జిని ఆనుకుని ఉన్న ఆ మార్గంలో వైద్యశాలలు ఉండడంతో నిత్యం ఆ మార్గం వాహనాలతో, వైద్యశాలలకు వెళ్లే రోగులతో రద్దీగా ఉంటుంది. కానీ అక్కడ ఉన్న చికెన్ దుకాణాలకు వచ్చే వారు రోడ్డు పైనే వాహనాలు నిలపడంతో పాటు కోళ్ల వాహనాలు, వ్యర్థాలను తరలించే వాహనాలు రోడ్డుపైనే ఉంచడంతో వాహనదారులు తరచూ ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. ఈ విషయం నిత్యం పోలీసుల కంటికి కనిపిస్తున్నా మామూళ్ల మత్తులో పట్టించుకోవడం లేదని స్థానికులు, వాహనదారులు ఆరోపిస్తున్నారు.



రోడ్డుకు అడ్డుగా నిలిపిన వాహనాలు

టీడీపీకి మద్దతుగా ప్రొఫెషనల్ వింగ్ సభ్యుల ప్రచారం



పోలినేనిపాలెంలో ప్రచారం చేస్తున్న ప్రొఫెషనల్ వింగ్ సభ్యులు

వలేటివారిపాలెం, మే 9: మండలంలోని మాలకొండ, అయ్యవారిపల్లె, పోలినేనిపాలెం అత్తింటివారిపాలెం గ్రామాలలో ప్రొఫెషనల్ వింగ్ సభ్యులు టీడీపీ అభ్యర్థులు ఇంటూరి నాగేశ్వరరావు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల తరఫున గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో చిన్నారులు మేము సైతం అంటూ అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ వింగ్ సభ్యులు పువ్వాడి మౌనిక, ఘట్టమనేని అఖిల, మండలపు బ్రహ్మనాయుడు, చల్లా మల్లేష్, చెన్నారెడ్డి, మహేంద్ర, మహేష్, కంచర్ల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

నాగులవెల్లటూరులో ఉద్రిక్తత

చేజర్ల, మే 9 : మండలంలోని నాగులవెల్లటూరులో గురువారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామంలోని వైసీపీకి చెందిన ఓ వర్గం మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు సమక్షంలో టీడీపీలో చేరేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో ఆత్మకూరు టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి కొమ్మి లక్ష్మయ్యనాయుడుతో కలిసి గురువారం టీడీపీలో చేరుతున్న వారి వద్దకు వెళ్లారు. అయితే, మరో వర్గం వారు తొలుత తమ వద్దకు రాలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఘర్షణకు దిగారు. దీంతో ఇరువర్గాలు బాహాబాహీకి దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ ప్రభాకర్ అక్కడకు చేరుకోగా గ్రామం లోపలకు రానీయకుండా మహిళలు అడ్డుకున్నారు. అనంతరం డీఎస్పీ కోటారెడ్డి, సీఐ రవినాయక్ గ్రామానికి చేరుకుని పరిస్థితి అదుపులోకి తెచ్చారు. గ్రామంలో ప్రత్యేక బలగాలతో గస్తీ ఏర్పాటు చేశారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి : వంటేరు



జలదంకి, మే 9: విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలోపెట్టి అభివృద్ధిని పరుగులు తీయించాలంటే ఒక్క చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమవుతుందని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అన్నవరం, బీకే అగ్రహారం గ్రామాల్లో గురువారం ఆయన ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్‌లకు సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు, వాటివల్ల కలిగే లబ్ధిని వివరించారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సతీమణి ప్రవీణ, టీడీపీ నాయకులు పూనూరు భాస్కరరెడ్డి, కే.మాధవరెడ్డి, వల్లెపు ఏడుకొండలు, స్వర్ణా కొండపనాయుడు, బీజేపీ నాయకులు వడ్డె శ్రీనాథ్ రెడ్డి, కంచర్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం అయితేనే యువతకు భవిత

● అల్లూరులో బీద, వేమిరెడ్డి, కావ్యల రోడ్‌షో ● జనసంద్రమైన పట్టణ వీధులు

అల్లూరు, మే 9 : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని టీడీపీ నేతలు స్పష్టం చేశారు. గురువారం అల్లూరు పట్టణంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిలు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో ఎన్నడూ చూడని విధంగా అల్లూరు పట్టణ వీధులు జనసంద్రమయ్యాయి. ఎటు చూసినా పసుపు జెండాలు, యువత కేరింతలతో రోడ్‌షో దద్దరిల్లింది. దాదాపు 3 వేల మంది పాల్గొనగా అభిమానులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ప్రధాన రహదారిలోని మౌలాలి దర్గాలో ప్రత్యేక ఫాతెహా నిర్వహించిన అనంతరం కావలి రోడ్డులో పేటప్రతంలోకి ప్రవేశించిన రోడ్‌షో అక్కడి నుంచి పోలేరమ్మ ఆలయానికి చేరుకొకు అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాను మండలంలోని ఇందుపూరుకు చెందిన వ్యక్తినైనప్పటికీ అల్లూరులోనే ఎక్కువ కాలం గడిపానన్నారు. గడిచిన ఐదేళ్లు కావలి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగ



అల్లూరులో జనసందోహం నడుమ రోడ్‌షో నిర్వహిస్తున్న బీద రవిచంద్ర, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి



అల్లూరులో గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

లేదని, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మన్నెమాల సుకుమార్‌రెడ్డిలు దోచుకోవడమే లక్ష్యంగా కంకణం కట్టుకున్నారన్నారు. వైసీపీ పాలనలో రాజుపాలెం-ఇస్కపల్లి రోడ్డు పూర్తిగా ధ్వంసమైందన్నారు.

అల్లూరు చెరువులో చేపలన్నీ తినేశారు : బీద

గిరిజనులకు చెందాల్సిన అల్లూరు చెరువులోని మత్స్య సంపదను గిరిజనుల నోర్లు కొట్టి వైసీపీ నాయకులు తినేశారని బీద రవిచంద్ర ఆరోపించారు. చెరువులోని మత్స్య సంపదపై వైసీపీ డేగ కన్నేసి వారి నోర్లు కొట్టి జేబులు నింపుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే అల్లూరు చెరువుపై రూ.కోటి నిధులు వెచ్చించి మత్స్య సంపదను ఉత్పత్తి చేసి గిరిజనులకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క కాలువ, చెరువు కానీ తవ్వింది లేదన్నారు. రైతుల కోసం ఒక్క పని చేయలేదన్నారు. కావలి అభివృద్ధి నిరోధకుడైన రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఓడించాలని కోరారు.

మన భూముల పత్రాలపై ఆయన ఫొటో ఏంటి : కావ్య

భూముల రీ సర్వే పేరుతో రాళ్లపై, పాస్‌పుస్తకాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అతని ఫొటో వేసుకున్నాడని విమర్శించారు. మన భూ హక్కు ప్రతాలపై ఆయన ఫొటోలు ఎందుకని ప్రశ్నించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను, నూతన రిజిస్ట్రేషన్ చట్టాన్ని తీసుకొచ్చి రైతులను ముంచేందుకు చూస్తున్నాడన్నారు. అల్లూరు నగర పంచాయతీని రద్దు చేయించి మళ్లీ అల్లూరు, నార్తుమోపూరు, సింగపేట గ్రామ పంచాయతీలుగా మార్పు చేస్తానన్నారు. ప్రతీ ఒక్కరూ ఆలోచనతో కూటమి అభ్యర్థులమైన ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్, వేమిరెడ్డి కోటారెడ్డి, జనసేన కావలి ఇన్‌చార్జి అళహరి సుధాకర్, వాకాటి బినీత్‌రెడ్డి, కార్తీక్ శర్మ, రఫీమాలిక్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, బండి శ్రీనివాసులు రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, మేడా శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లెలకన్నా దారుణంగా పట్టణాలు

కావలి : ఎమ్మెల్యే ఐదేళ్ల పాలనలో అరాచకాలు తప్ప అభివృద్ధి లేదని, పల్లెలకన్నా పట్టణ ప్రాంతాలు దారుణంగా ఉన్నాయని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి దగుమాటి వెంకట(కావ్య)క్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణం 16వ వార్డులో కూటమి అభ్యర్థులతో కలిసి గురువారం ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ వార్డులోని వినాయకనగర్, బాలక్రిష్ణారెడ్డినగర్‌లలో కనీస వసతులు లేకుండా ఘోరంగా ఉన్నాయన్నారు. ఎమ్మెల్యేకి సంపాదనపై మోజు తప్ప అభివృద్ధిపై ధ్యాస లేదన్నారు. ఆయన కమిషన్లకు కక్కుర్తి పడి అభివృద్ధిని అడ్డుకున్నారన్నారు. ప్రతాప్ రెడ్డిని మరొకసారి గెలిపిస్తే కావలిలో ఇంకేమీ మిగలదన్నారు.



కావలి 16వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కావ్య క్రిష్ణారెడ్డి



టీడీపీ అభ్యర్థుల ర్యాలీలో ఉత్సాహంగా మహిళలు

ఆంధ్రజ్యోతి జన కేతనం

ఆంధ్రజ్యోతి సిత్రాలు

అక్కా.. ఈ తమ్ముడికే ఓటెయ్!



కలిగిరిలో మహిళలతో కరచాలనం చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న ఉదయగిరి అభ్యర్థి కాకర్ల సురేష్

కుర్రకారు జోష్



అల్లూరులో టీడీపీ ప్రచారంలో యువకుల ఉత్సాహం

దిష్టి పోవాలా.. మా నేతలు గెలవాలా!



అల్లూరులో టీడీపీ అభ్యర్థులు వేమిరెడ్డి, కావ్యలతోపాటు బీద రవిచంద్ర ఉన్న వాహనానికి దిష్టి తీస్తున్న ఓ కార్యకర్త

జగమంత కుటుంబం నాది !



టీడీపీలో చేరిన వారితో నెల్లూరు రూరల్ టీడీపీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ఏం తాతా..చేయికి ఏమైంది ?



మర్రిపాడులో వృద్ధుడిని పలకరిస్తున్న ఆత్మకూరు టీడీపీ అభ్యర్థి ఆనం కుమార్తె కైవల్యారెడ్డి, పక్కన నాయకురాలు శాంతకుమారి

ఇదిగో..ఇక్కడే సైకిల్ గుర్తు.. ఈ బటన్ నొక్కాలి!



నెల్లూరు నగరంలో నమూనా ఈవీఎం యంత్రాన్ని చూపిస్తూ ఓటు వేయాలని కోరుతున్న టీడీపీ నేత వినోద్ కుమార్

ఘోషిస్తున్నా... చెవికెక్కదే..!

ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో సామాన్యులకు ఉరే!



నెల్లూరులో ఆందోళన చేస్తున్న న్యాయవాదులు (ఫైల్)

ప్రభుత్వం దయాదాక్షిణ్యాలపై భూ యాజమాన్య హక్కు

నల్లచట్టంపై పెల్లుబికుతున్న ఆగ్రహం

అయినా అమలుకే జగన్ అడుగులు

ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ప్రజలను తమ చేతిలో కీలుబొమ్మలుగా మార్చేందుకు వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అతిపెద్ద కుట్రకు తెర తీసింది. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా, ప్రజల హక్కులను హరించేలా ఎలాంటి చర్చ లేకుండా తీసుకొచ్చిన ఈ చీకటి చట్టంపై అన్నివర్గాల్లో తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతనెల 9న రాష్ట్రంలోని 16 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో తక్షణం ల్యాండ్ టైటిలింగ్ యాక్టు నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించింది. అంటే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు అమలులోకి వచ్చేసినట్లే. ఈ చట్టాన్ని నిలిపివేయాలని భూ యజమానులు ఘోషిస్తున్నా.. న్యాయవాదులు నిరసనలు వ్యక్తం చేస్తున్నా... ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా... జగన్ మాత్రం వెనుకడుగు వేయడం లేదు. ఈ చట్టాన్ని ఎక్కడా అమలు చేయటం లేదని హైకోర్టుకు సైతం ప్రభుత్వం తప్పుడు సమాచారం ఇచ్చింది.

- కందుకూరు/నెల్లూరు (లీగల్)

ఆశాభావంతో ఉన్నాం..



ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ అంటున్నారే... కానీ అతని క్వాలిఫికేషన్ ఏమిటి, ఎంత పరిధికి ఒక టైటిలింగ్ అధికారి ఉంటాడన్నది ప్రభుత్వం చెప్పటంలేదు. అంటే టైటిలింగ్ అధికారులుగా తమ చెప్పుచేతుల్లో ఉండేవారిని నియమించుకునే ప్రమాదం లేకపోలేదు. కేంద్రం తెచ్చిన చట్టమైతే అనుమ తించేందుకు కేంద్రం ఇప్పటికి మూడుసార్లు ఎందుకు తిరస్కరించింది. టీడీపీ అధికారంలోకి వస్తే ఈ చట్టాన్ని రద్దుచేస్తామని చంద్రబాబు ప్రకటించినందున ఆశాభావంతో ఉన్నాం.

- కేవీ లక్ష్మీనారాయణ, సీనియర్ న్యాయవాది, కందుకూరు

విస్తృత చర్చ జరగాలి..



ఏదైనా చట్టాన్ని ప్రవేశపెట్టేముందు విస్తృత చర్చ జరగాలి. ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి. వచ్చే అభ్యంతరాలపై మరింత లోతుగా అధ్యయనం చేసి మార్పులు చేర్పులు చేశాకే చట్టరూపం ఇవ్వాలి. ఇదేమీ జరగకుండా ఈ నల్లచట్టం తెచ్చారు. ఈ చట్టాన్ని రద్దుచేయాలి.

- సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, కందుకూరు బార్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు

తక్షణం రద్దు చేయాలి



ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను తీసుకువచ్చి, భూవివాదాలను సివిల్ కోర్టుల పరిధి నుంచి రెవెన్యూ యంత్రాంగానికి అప్పగించడమంటే ప్రజలకు అన్యాయం చేయడమే అవుతుంది. ఈ చట్టం అమలైతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి.

- పెళ్ళకూరు చంద్రికాదేవి, న్యాయవాది, నెల్లూరు

గ్రామాల్లో కక్షలు పెరుగుతాయి



ఈ చట్టం అమలైతే గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాలు పెరిగిపోతాయి. ప్రశాంత వాతావరణంలోని గ్రామసీమలు నిత్యం రావణ కాష్టంలా మారుతాయి. ఈ చట్టం వల్ల పాలకులకు ఉపయోగమే తప్ప ప్రజలకు ఉపయోగం లేదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అ పార్టీ కనుసన్నల్లో ప్రజలు ఉండాల్సి వస్తుంది. తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయాలి.

- యస్‌కె. యజ్దాని, న్యాయవాది, నెల్లూరు

గ్రామాల్లో చిచ్చురేపుతుంది..



ఈ చట్టం గ్రామాల్లోని చిన్న, సన్నకారు రైతుల్లో చిచ్చు రేపుతుంది. ఏళ్ల తరబడి ప్రశాంతంగా జీవిస్తున్న రైతుల మధ్య ఈ చట్టం అగాథం ఏర్పడుతుంది. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే వారికి అనుకూలంగా మారుతుంది. ఎవరికి పలుకుబడి ఉంటే వారే భూములపై అధిపత్యం కొనసాగిస్తారు. ఈ చట్టాన్ని తక్షణం రద్దు చేయాలి.

- మద్దిబోయిన సుందరయ్య యాదవ్, నెల్లూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

దుర్మార్గమైన చట్టం



ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ దుర్మార్గమైన చట్టం. ఇది అమల్లోకి వస్తే సామాన్యులు తమ భూసమస్యలను నివృత్తి చేసుకునేలోపే వారి జీవిత కాలం ముగుస్తుంది. ప్రజలకు ఇది ఏ మాత్రం క్షేమదాయకమైన చట్టం కాదు. దీని రద్దు కోసం న్యాయవాదులు మూడు నెలలపాటు ఉద్యమం చేశారు. అనాడు ప్రజలకు ఇది అర్థం కాలేదు. ఇప్పటికైనా ప్రజలు ఈ చట్టాన్ని అర్థం చేసుకోవాలి. ధరణి పోర్టల్ కేసీఆర్ కొంప ముంచింది. ల్యాండ్ టైటిల్ యాక్టు జగన్ నడ్డివిరిచేస్తోంది.

- వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, న్యాయవాది, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్, నెల్లూరు

రైతుకు ఉరే..



ల్యాండ్ టైటిలింగ్ యాక్టు వస్తే రైతుకు ఉరే. అనాదిగా భూమినే నమ్ముకుని జీవిస్తున్న మాలాంటి కుటుంబాలకు ఈ చట్టం గురించి వింటుంటేనే ఆందోళనగా ఉంది. పెట్టుబడికి, కుటుంబ అవసరాలకు అప్పు కావాలన్నా, బిడ్డల పెళ్లిళ్ల చేయాలన్నా మాకు భరోసా ఇచ్చేది భూమి మాత్రమే. ఆ భూమిపైనే హక్కులు ప్రశ్నార్థకమైతే ఇక మా పరిస్థితి ఏమిటి ?

- అమ్మనబ్రోలు ప్రసాదరావు, రైతు, కొల్లూరుపాడు బీసీ కాలనీ, ఉలవపాడు మండలం

ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలి



ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై న్యాయవాదులు ఆరు నెలలపాటు సమ్మె చేశారు. ఈ సమస్యపై రైతులకు, ప్రజలకు అవగాహన లేదు. ఎన్నికల సమయంలో ఈ యాక్ట్‌పై విస్తృత చర్చ జరుగు తుంది. దీనివల్ల కలిగే నష్టాల ను ప్రజలు గుర్తిస్తున్నారు. ఈ యాక్ట్‌లోని వాస్తవాలను ప్రజలు తెలుసుకోవాలి.

- నావూరు శ్రీధర్, మాజీ బార్ అసోసియేషన్ కార్యదర్శి

ఎన్నికల వేళ.. ఆర్టీసీ ఫుల్

నెల్లూ... నెల్లూ



ఈ నెల 13న జరగనున్న పోలింగ్‌లో ఓట్లు వేసేందుకు వచ్చేవారితో ఇప్పటికే బస్సులన్నీ ఫుల్ అయ్యాయి. వలసవాసులు ముందుగానే రిజర్వేషన్లు చేయించుకున్నారు. ఉదయగిరి డిపో నుంచి బెంగళూరు, హైదరాబాదు, చెన్నై, విజయవాడ, ఆర్మూర్, కోరుట్ల తదితర ప్రాంతాలకు బస్సులు నడుపుతున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ అధికారులు ఈ ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులను కూడా నడుపుతున్నారు. అయితే ఆయా మార్గాల్లో తిరిగే బస్సులకు రిజర్వేషన్లు ఫుల్ అవడంతో ప్రయాణికులు అయోమయంలో పడ్డారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇప్పటికే వారితో సంప్ర దింపులు జరిపి, వారు వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. రిజర్వేషన్లు చేసుకొన్న వారి సంగతి అటుంచితే రిజర్వేషన్లు చేయించుకోని వారికి ఆయా పార్టీల నాయకులు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయడంతోపాటు రానుపోను ఖర్చులు, భోజనాలు సమకూర్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.


● ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ

ఎన్నికల నేపథ్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు భారీస్థాయిలో దోచుకునేందుకు రెడీ అయ్యారు. సాధారణ టికెట్ కంటే ప్రయాణికుల నుంచి మూడింతలు వసూలు చేసేందుకు వారు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం.

- ఉదయగిరి రూరల్

టెండర్ ఓటు అంటే ?

ఒక్కోసారి ఓటు వేయడానికి వచ్చేసరికి మీ ఓటు వేసేశారు అని ఎన్నికల సిబ్బంది చెబుతారు. అంటే ఆ ఓటు ఇంకెవరో వేసి వెళ్ళిపోయారన్నమాట. ఇటువంటి సమయంలో ఓటరు తన హక్కును వినియోగించుకోవడానికి తన ఓటు తనే వేస్తానని పట్టుబట్టవచ్చు. ప్రిసైడింగ్ అధికారికి ఫిర్యాదు చేయచ్చు. వాస్తవంగా ఓటు వేయలేదని నిర్ధారణకు వస్తే ఈవీఎం ద్వారా కాకుండా బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం ఇస్తారు. ఈ ప్రక్రియనే టెండర్డ్ ఓటు అంటారు. ఇందుకోసం ప్రతి పోలింగ్ బూత్‌లో 20 చొప్పున బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉంచుతారు. ఇవి బ్యాలెట్ యూనిట్ పైన అమర్చిన వాటిలాగే ఉంటాయి. ఈ బ్యాలెట్‌ను తీసుకుని ఓటరు కంపార్టుమెంట్‌లోకి వెళ్ళి ఓటు వేసి ఆ పత్రాలు కవర్‌లో పెట్టి ప్రిసైడింగ్ అధికారికి అందజేస్తారు. ఆ బ్యాలెట్ పత్రం వెనుక ఇంక్(సిరా)తో టెండర్డ్ బ్యాలెట్ అని రాస్తారు. దీనిని లెక్కింపులో పరిగణనకు తీసుకుంటారు.



- నెల్లూరు

ఓటు వేయడం బాధ్యత

యువగళం



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం నాకు కల్పించిన ఓటు హక్కును నేను మొదటిసారిగా ఈ ఎన్నికల్లో సద్వినియోగం చేసుకోబోతున్నా. ఓటు వినియోగించుకోవడం పౌరుడిగా నా బాధ్యత. ఎవరికి ఓటు వేయాలనేది నేను ముందుగానే నిర్ణయించుకున్నా. యువతతో నిండిన నా రాష్ట్రాన్ని ముందుకు నడిపించగలిగే సత్తా ఉన్న నాయకుడికే ఓటు వేస్తా. ఎన్ని పనులున్నా ఆ రోజు ఓటు వేస్తా.

- అడపాల మణికంఠ, కోలగట్ల, సంగం మండలం

బూత్‌లోనే ఓటేస్తా..!



నా వయసు 95 ఏళ్లు. అయినా సరే తగ్గేదేలే.... అంటుంది ఈ బామ్మ. ఈ సారి ఎన్నికల్లో కూడా తాను పోలింగ్ బూత్‌కు వెళ్లే ఓటేస్తానంటుంది ఈమే. ఇంటి వద్దే ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తామని అధికారులు తెలియచేసినా, తాను మాత్రం పోలింగ్‌బూత్‌కి వెళ్లి ఓటు వేస్తేనే తృప్తి కలుగుతుందని ఆమె తెలిపింది. అంతేకాక ఈ సారి ఎన్నికల్లో చంద్రబాబుకి ఓటేసి ఒకేసారి రూ.4వేలు పింఛన్ తీసుకుంటానని ఆమె చెప్పడం కొసమెరుపు.

- వంగపాటి సుబ్బమ్మ, పాతనాపురం, కలిగిరి మండలం

సెందరబాబొస్తే... బస్సుల్లో చాజ్జీలు రేవంటే !

ఎట్లెట్ల



ఏందిమే... శివమ్మా.. మన ఆడోళ్లకి బస్సులో చార్జీ లేదంటగదమే... నిజమేనా..?

అవునే కుమారి... మొన్నామధ్య మన ఊళ్లో తెలుగుదేశంపార్టీ ఆయన సెప్తే ఇదెంతవరకు నిజమోలే.. అనుకున్నామే... సెందరబాబు నిన్న టీవీలో సెప్తుంటే సూశా... ఆర్టీసీ బసులో ఆడోళ్లకి చార్జీ ఉండదంట... అంతే కాదుమే... ఇంకా సేలా మన ఆడోళ్లకి మంచి మంచి పథకాలు పెట్టాడుమే...

ఏంటేంటియిమే.. అయ్యా... 19ఏళ్లు వచ్చి 59ఏళ్లు దాటని ఆడోళ్లకు నెలకి పదేనొందల రూపాయలు డబ్బులిస్తాడంట... అంతేకాకుండా ఏమి డబ్బులు కట్టకుండా ఫ్రీగా సంవచ్చరానికి వంటొండుకునేదానికి మూడు సిలిండర్లు ఇస్తాదంటమే...

ఏంది ఏడాదికి మూడు సిలిండర్లా..! అబ్బో ... మూడు సిలిండర్లే... ఐతే నాకు సంవత్సరమంతా సరిపోతాయిమే... ఒక సిలిండరు నాకు నాలుగు నెలలు వస్తదిమే... అయితే మన వయసోళ్లకి నెలకి పదేనొందలు, మూడు సిలిండర్లు...

అంతేకాదుమే కుమారి... జగను అమ్మఒడి ఇయ్యిలా అది ఇంటికి ఒక్క పిల్లోడికే కదా ఇచ్చిందా... సెందర బాబు వస్తే ఇంట్లో ఇద్దరు పిల్లలు సదువుకుంటుంటే ఇద్దరికీ పదిహేనువేల చొప్పున ముప్పైవేలు ఇస్తాదంటమే...

ఓ అట్నా శివమ్మా...

నీకు తెల్దంటమే కుమారి...

తెలీదే శివమ్మా.. మంచిమంచియే సెప్పినాడే సెందరబాబు మన పేదోళ్లకి... అంతే కాదుమే పింఛను కూడా ముసలోళ్లకి నెలకి నాలుగేలు... కన్ను, కాలు లేని ఇకలాంగులకి నెలకి ఆరేలు అంటమే...

పాపం పోనీలేమే ముసలోళ్లకి... కన్ను,కాలు లేనోళ్లకి పెంచాల్లేమే... అన్ని రేట్లు పెరిగి ముసలిపాయాన కొడుకులు సూడక కూలికి పోలేక పింఛినుతోనే బతికుతా ఉండారు... వాళ్లకి సెందరబాబు పింఛను పెంచి మంచి పనిసేసాడుమే... ఐతే మనం తప్పకుండా సెందరబాబుకే ఓటేద్దామ్మే...

- జలదంకి

ఆటోవాలాల సంబరం

ఉపాధి దొరికింది !

ఎన్నికల సమయంలో ప్రధాన పార్టీలన్నీ ప్రచారం కోసం రకరకాల వాహనాలను సిద్ధం చేసుకుంటాయి. మండల పరిధిలో ఒక్కొక్క పార్టీకి కనీసం నాలుగు ఆటోలు, పోటీచేసే అభ్యర్థుల ఫొటోలు, పార్టీ గుర్తులతో ప్రచారవాహనాలుగా మారి, గ్రామగ్రామాన ఉదయం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు తిరుగుతున్నాయి. దీంతో ఆటోవాలాలు తాము అభిమానిస్తున్న పార్టీకి తమ వాహనం ద్వారా ప్రచారం చేసిన సంతృప్తితోపాటు రోజుకు రూ.2వేలు అద్దెరూపంలో వస్తున్నదని సంబరపడిపోతున్నారు.

- కలిగిరి

